REGD. NO. H 18

ఏడిప్రతి 0-30 పై.

20-12-68 శుక్రవారం

'ఎవరెస్టు' సిమెంటు
రేకులు, పైపులు, గ్రోమోర్
అమోనియం ఫాస్ఫేటు, 28-28
యూరియా, ప్యారీకంపెని సూపరు
ఫాస్ఫేటు, పురుగుల మందులు
దొరకుచోటు:
పెద్దిశెట్టి సత్యనారాయణ
(కాల్‌టెక్సు పెట్రోలుబంకు ఎదురుగ)
గూడూరు – నెల్లూరుజిల్లా.

జనాభిప్రాయము

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

నంవుటి 40 ★ నంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ నంచిక 50

21-12-68 శనివారంనుండి
ఉదయంఆటతో ప్రారంభం
నెల్లూరు శ్రీ లీలామహల్‌లో
DJANGO
గజపిడుగు
కలర్‌చిత్రం.

'దాతల దివ్య ధరణి నెల్లూరు!'

నెల్లూరు పౌరసన్మానసభలో ఆశ్చర్యాన్ని ప్రకటించిన మైసూరు ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్

ఒక వరాయిరాష్ట్ర వ్యామోహాన్ని నెల్లూరునుగూర్చి అమాత్యం మందిమాట అన్నాడంటే నెల్లూరీయులకు, వ్యక్తేకింది, నెల్లూరుదాతలకు కాస్త గర్వకారణంగా కనపడే విషయమే. సాక్షాత్తు నెల్లూరు మూలపేట మున్సిపల్ హైస్కూలనభలో మాట్లాడుతూ మైసూరు ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్‌గా రన్నమాట అది— I have come to the land of philanthrophy–అనీఅయన అంగ్లంలో అన్న వాక్యానికి అంధ్రంలో నందర్భోచిత భావానువాదమే పైన మేము శీర్షికలో నూదించినది.

ఆరోజు గాలివానావచ్చి మామూలుగానే వరమ ముదనష్టంగా అమోరిస్తుండే నెల్లూరురోడ్డు మరింత చీద్రంగా తయారై అడుగుతొడుగునా, తారుఉరదా, రాచు రాంపిగా కనవడ్డంగాంట్టి ఎంత వాకచేత చుట్టవుచూవుగావచ్చినా–మీ రో డ్డే మి టి యింత అధ్వాన్నంగావున్నాయి–అని ఒక తిట్టు తిట్టిపోకుండాపోకాడా అని అనుకుంటుండినవారికి అకాశంగం కల్పింది యీవొక్క వ్యాఖ్యసావాక్యాన్ని గుప్పింది పోయారు, బాగానేవుంది. ఈవాక్యాన్ని బట్టి నెల్లూరులో వున్నంతమంది దాతల్ని వారు మరే మైసూరునగరంలో చూడలేదేమోనని అనుకోవల్సివుంటుంది.

అనలు నభాదివిశేషాలకువస్తాం: నెల్లూరు మూలపేట మున్సిపల్ హైస్కూలకు న్వర్గీయ వీనుగ నుందరరామరెడ్డి న్మృతి దివ్నాంగా వారిసోదరులు శ్రీ వీనుగ వట్టాభిరామరెడ్డిగారు 20 వేల రూపాయలు

మా విలేఖరి

వచ్చు, బ్యాహ్మానందరెడ్డిగారు యాడొన్సల్ హాయంలోనే రెండుమూడు దఫాలుగా నెల్లూరుకు వచ్చివుండినారుకదా, అప్పుడు తలపెట్టని నన్మానం యివ్వడు చేయాలనుకోవడం యేలనో, పిమ్మైతేనేం యిద్దరికీ కల్సి పౌరనన్మానం చేశారు.


హైస్కూలఆయట అట్టహాసంగా కాలేలు విరాళమిస్తే నుందరరామరెడ్డి గారిపేరును అహైస్కూలుకు పెట్టేనభఅది. అనభలోనే వీరేంద్రపాటిల్, బ్యాహ్మానంద రెడ్డిగార్లకు పౌరనన్మానంకూడానన్నారు. వీరేంద్రపాటిల్‌నరే కొత్తాయన అనుకో షామియానావంటి పందిరి వేశారుకాని, వర్షంకురుస్తుండబట్టి హైస్కూలగదిలోనే జరిపారు. రోజావూలమాలలు, గుండుమల్లె వూల మాలలు, బామంతిమాలలు–యిట్టా పెద్దవి, దిన్నవిరల్చి మొత్తం 70 మాలలదాకా మంత్రుల మెళ్ళకువేశారు చేర్మెన్, కాన్సిలర్లువగైరాలుకల్చి. ఒక్కొక్కమాల నగటున 15 రూపాయలు వేనుకున్నా వీటికే వెయ్యిరూపాయలుదాకా తగలేసి వుండాలి.

ఈ ఆడంబరంలో అనలు నభకు వొక విధంగా 'నాయకుడు' అనతగిన వీనుగ వట్టయ్య విషయం వట్టించుకున్ననాధుడే కనపల్లేదు. ఆయన్ను కనీనం ఖుర్చీలో కూర్చోనమన్నవారేలేరు. పావంఆయనేమో 'రామభక్తహనుమవ్'లాగా వొకమూల నక్కి నిలబడివుండడంచూచిన ఆర్.ఎల్. రెడ్డి వో డ్యు కో శేక వాక కాన్సిలరుకు చెవిలోవూది చెప్పినంపినా వని జరగనందున వుగ్గుడై లేది– 'అయ్యా చేర్మెన్‌గారూ వట్టాభిరామరెడ్డిగార్ని వేదికమీద కూర్చోబెట్టండి–అనలు యీనభకు వొక విధంగా స్పాన్సర్' అయనేకదా–అన్నారు. దాంతో వట్టయ్య వేదికమీదకుపిలవబడడం చేర్మెన్‌వేయకపోయినాముఖ్యమంత్రిగారే న్యాయంగా తన మాలను వొకటి వట్టయ్య మెడలో వేయడం జరిగిందనుకోండి.

అనంతరం చేర్మెన్ శ్రీ అనం వెంకట రెడ్డిగారు ఇంగ్లీషులో చదివిన స్వాగత వక్తాన్ని వీరేంద్రపాటిల్‌గారికీ; తెలుగులో చదివినవక్తాన్ని బ్యాహ్మానందరెడ్డి

—కొరవ 18 వ పేజీలో

మినర్వా లాడ్జి
(అంగూర్ బాగ్)
లిబర్టీ టాకీస్ రోడ్,
హిమయత్‌నగర్,
హైదరాబాదు.



ఆధునిక సౌకర్యాలతో అందరికీ అందుబాటులోవుండే అందాలగదులు మీకోసమే యెదురుచూస్తున్నవి. రాజధానినగరానికి వచ్చినపుడు ఒకసారి విచ్చేయండి.

Tel : 38528

ప్రొప్రయిటరు : కె. రాజగోపాలరెడ్డి.

కోర్టుప్రకటన-సవరణ:

6-12-68 తేది 'జమీన్‌రైతు' పత్రిక 9-వపేజి 5-వకాలం డోము ముఃమేఃకోర్టు E. P. 54 of 68. O. S. 141 of 66. వ్యకటనలోఃఃలో (1) 7-వ వంక్తిలోని 'డిస్ట్రి క్ట్ జోల్డరు' అను మాటకు బదులు 'కె. డి.' అ్ాయు (2) కడవటిపేరాలో 4, 7 వంక్తులలో రూ. 1/- అను అంకెకుబదులు 50 పైనలు అ్ాయు కావింపవలసినది.

—కె. ప్రహ్లాదరావు-అడ్వకేటు.

టపుఁలో కొత్తబస్సు

A P N 1222.

★ ★ ★

నెల్లూరు జిల్లాడిస్ట్రిక్టుల్ ఎస్టేటునుండి, దర్గామిట్టసోస్పిటలు, టపుఁహాలు, ట్యాంకు కోడ్డు మీదుగా, నవాబుపేట గేటువరకు కొత్తగా బస్సు యేర్పాటుచేయబడి నడుస్తున్నది. ప్రజలు ఈ సౌకర్యమును వినియోగించుకొనగలరని కావిస్తున్నాము.

కె. సూర్యనారాయణ.

పొగతోట —నెల్లూరు.

బండెలదొడ్డిలోని బట్టె యేలం

సూళ్ళూరుపేట గ్రామపంచాయతీ బండెల దొడ్డిలో ఒక బట్టె 29-11-68 తేదినుండి వున్నది. నవరు బట్టెను యింతవరకు ఎవ్వరునూ వచ్చి బండె చెల్లింది తోలుకొని పోలేదు. కాబట్టి నవరు బట్టెను 28-12-68 తేదిలోగా నవరు బట్టెయజమాని వచ్చి బండె చెల్లింది తీసుకొనిపోవచ్చును. అట్లు కాదొ నవరు బట్టెను 28-12-68 తేదిన సాయంత్రం 3 గంటలకు గ్రామ పంచాయతీ ఆఫీసుయందు వేలం చేయబడును.

ఎన్. మస్తాన్,

స్పెషల్ ఆఫీసరు - సూళ్ళూరుపేట.

దొరువులోని చేపలు మళ్ళీ యేలం

కోవూరు కాలూకా, పెనుబల్లి గ్రామం దొరువులోని చేపలు 1971 జూన్ 30 తేది వరకు వట్టుకునే హక్కును 25-12-68 తేదిన వగలు 3 గంటలకు మరల వేలము చేయబడును. వేలంలో పాట పెట్టదలచిన వారు ముందుగా రు. 300/- లు ధరావతు కట్టియుండవలెను. పాట రు. 1500/- ల నుండి ప్రారంభమగును. మిగతా వివరాలు నావల్ల తెలిసికోవచ్చును.

చింతలపల్లి వెంకటకృష్ణారెడ్డి,

సర్వంట్.

In the Court of the District Judge of KARIMNAGAR.

O. P. No. 99 of 1968.

BETWEEN:—

Muske Madunamma ... —Petitioner.

AND

Muske Soudali —Respondent.

Sub:- Petition U/SS 7 and 25 of the Guardians and Wards Act. 1890.

Take notice that the above petitioner has filed the above O. P. to appoint her as guardian for the person of her minor son Muske Vodelu S/oChoudali U/SS 7 and 25 of the Guardians and Wards Act. 1890. The matter is posted to 3—1—1969 for objections. Persons interested may file their objections and oppose.

—E. JAGGA REDDI,
Advocate for the Petitioner.

జమీన్‌రైతు

శ్రీ కిలక పుష్య కుద్ద పాడ్యమి శుక్రవారం 20-12-1968

భవనమేమో వచ్చింది...

నెల్లూరుజిల్లా అన్నత్తికి న్యర్లీయ దొడ్డ నుబ్బారెడ్డిగారి ఔదార్యకారణాన దివ్య మైన భవనమే వచ్చింది. రెండుమూడు దశాబ్దాలపాటు కొరతలేని వనతిని చేకూర్చుతుంది. నుబ్బారెడ్డిగారి సంకల్ప బలం ఫలితాన్నిస్తే, నెల్లూరు జాతకఫలం కాగుంటే వైద్యశాస్త్రాల రావచ్చు, ఈహాస్పిటల్ ఇంకనూ ఎంతగానో విస్తరించవచ్చు. భవిష్యత్తు మనకు కనవడేదికాదుకాబట్టి, వున్నదే ఎక్కువను కొని సంతృప్తినొంది అది రోగార్తులకు పూర్తి వ్యయోజనాన్ని చేకూర్చే మార్గాన్ని ఆలోచించడం వుచితం.

సుందరమైన సుఃశాలమైన భవనం అవతరించడమే సంతోషంకాదు. ఆభవనంలో నెలకొన్న అనుపత్తిలో సామాన్యుఃకి సైతం ఆదరణ లభించి, ఆరోగ్యం ప్రసాదింపగలిగినప్పుడే నిజమైన సంతోషం. భవనదాత ఔదార్యం సార్థకత చెందాలన్నా, ప్రభుత్వం వెచ్చించిన లక్షలాది వ్యాధనం సద్వినియోగం కావాలన్నా హాస్పిటల్ జనాదరణ పొందగలిగినప్పుడే సాధ్యం.

హాస్పిటలైనా జనాదరణ పొందడమనేది ప్రభుత్వంచేతిలోపనికాదు; మందిపేరు వచ్చినా, చెడ్డపేరువచ్చినా అందులో పనిచేసే డాక్టర్లు, నర్సులు, తదితర సిబ్బందివల్ల రావలసిందే. ఇప్పటి అనుభవాన్నిబట్టి వీరివల్ల ప్రభుత్వ అనుపత్తులంటేనే ప్రజలలో విశ్వాసం లేకుండా పోయింది. అప్పుడప్పుడైనా వ్యయాపేటు డాక్టర్లవద్ద చికిత్సపొందుటకు సిద్ధపడుకారుకాని, మెడబట్టితోసినా ప్రభుత్వ అనుపత్తులకు పోవటకు వెనకాడుతున్నారు. ఇది శోచనీయమైన స్థితి. డాక్టర్లలో సేవాభావంలేదు; దయాదాక్షిణ్యాలులేవు; మానవ కారుణ్యభావం లేదు; ధర్మ నిర్వహణానక్తిలేదు. ఇక నర్సులలో, ఇతరసిబ్బందిలో కర్తవ్యము కసాయితనము ప్రజలకుపాయ్యాయి. ఈవిధంగా అందరు డాక్టర్లు, అందరు నర్సులూ వుంటారని అరోపించడం అన్యాయమే కాగలదుకాని; కాంచరు మందివారున్నా. దయార్ద్రహృదయులున్నా, సేవాభిలాషులున్నా ఎక్కువ మంది ధనార్జనాదృష్టిగలవారు కావడం వల్ల, ఒకవర్గంగా వీరందరూ చెడ్డపేరుకు గురికావలసివస్తున్నది. సిపారసు లేనిదే ముఖంచూడరనే అభిప్రాయం ప్రజల్లో గాఢంగా నాటుకున్నది; దబ్బిస్తేనిదే శ్రద్ధగాచూడరనే అపోహ ప్రజలలో వ్యాపించివున్నది; పేదసాదకు స్థానమే లేదనే అనుమానం వీర్పడివున్నది. ప్రభుత్వఅనుపత్తికి పోవడమంటే, కసాయిశాలకు పోడమనే భయమూ వీర్పడింది. స్వాతంత్ర్యానంతరం జరిగిన పంచవర్షప్రణాళికలు ఈ అపోహలు, అపవాదులు, భయసందేహాలు ఇంకాఎక్కువ చేయ్యాయా అనిపిస్తుంది. ఇది పాయ్యే దెవ్వాడో, ప్రభుత్వ వైద్యసంస్థలు ప్రజల విశ్వాసాన్ని చూరగొనేదెప్పుడో, రోగార్తులకు ఆశాజనకమయ్యేదెప్పుడో అనిపిస్తుంటుంది.

ఈ సాధారణ పరిస్థితి పోసింది. నెల్లూరు జిల్లా అనుపత్తి పాతచరిత్రను కూడా త్రోసిపుచ్చేయండి. నూతనభవనంతోపాటు, అనుపత్తి జీవితంలో నూతనశకం ప్రారంభంకావాలని మా అభిలాష. నెల్లూరు అనుపత్తి ఔవుషధాల దూరమై పోయింది. ఏ సామాన్యనిరైశే అనుపత్తి అవసరమో, ఆ సామాన్యుఃకి అందుబాటుకాకుండాపోయింది. ఏ నాయుడుపేటనుండో, రంగనాయకులపేటనుండో ఒక పేదరోగి పెద్దానువత్రికి పోయిరావాలంటే, ఒక అర్ధరోజాకాలం, కనీసం రెండురూపాయల ఖర్చు అవుతుంది. అది ఎంతమంది భరించగలరు, ఎంతమంది పోయిరాగలరో నందేహమే. ఆ రెండు రూపాయలూ ఏ వ్యయివేటు డాక్టరుకిచ్చి మందుతీసుకున్నా, వ్రయోనన్నా మిగులుతుందనే భావం పీర్పడినా ఆశ్చర్యంలేదు. అందువల్ల ఈ కొత్త అనుపత్తి సామాన్య జనాన్ని ఆకర్షించే విధంగావుండాలు; వ్యయవ్యయానలు మనసుకుదానివిధంగా వుండాల. అశక్తి, హాస్పిటల్‌లో పనిచేసేడాక్టర్లు సిబ్బందిలో వుందని మా అభిప్రాయం. హాస్పిటల్‌కు పోతే ఆదరణ లభిస్తుందని, శ్రద్ధతో కూడిన చికిత్స లభిస్తుందని, రోగవిముక్తి లభిస్తుందనే అభిప్రాయం ప్రజల్లో పీర్పడాల. అతిసామాన్యుఃకికూడా అక్కడ నమానావకాశముంటుందనే నమ్మకమూ పీర్పడాల. అదాఢ్యుడు, అవిద్యావంతుడు, అనాథకూడా నేరుగా హాస్పిటల్‌కు పోగలిగివుండాలు; అశ్రయం పొందగలిగివుండాల. ఇటువంటి నూతన వాతావరణాన్ని ప్రస్తుతం, డాక్టరు సావిత్రమ్మగారి అధ్వర్యాన వనిజేసే వైద్యులబృందము, తదితర సిబ్బంది కలిగించగలగాలె; ఆదర్శవంతుఃు, చరిత్రార్థులు కాగలగాలె. పాతను ఆపాత అనుత్రిలోనే వదలి, కొత్తను ఈ కొత్త అనుపత్తిలో ప్రారంభించి నుందరమైన అనుత్రిభవనంనుండి సేవానువానలు వెదజల్లగలగాలని మా అకాంక్ష.

సేవద్వారానేకాక, రవాణా సౌకర్యం ద్వారాకూడా ఈ హాస్పిటల్ అందరికీ అందుబాటుగావించవలసివుంది. బవుఁలోని నాలుగుమూలలు కలియునట్లు బస్సౌకర్యం కల్పించవలసివుంది. రోడ్డురవాణాశాఖ ఈ విషయంలో తక్షణం చర్యలు తీసుకోగలదని ఆశిస్తాము. అనుత్రిబవుఁకు దూరమైనందున, డాక్టర్లు తదితర సిబ్బందికి హాస్పిటల్ సమీపంలోనే గృహవనతి కల్పించాలని సూచరించెండెంటు వ్యక్తిగానికి విజ్ఞప్తి చేసింది. రోగులకువలెనే, సిబ్బందికి కూడా హాస్పిటల్ అందుబాటులో వుండడంఅవసరం. వ్యస్తుతం హాస్పిటల్ పక్కన వ్యక్తిత్వం కట్టించిన రెంటల్ కాలనీవున్నది. అందులో వ్యక్తిత్వోద్యోగులుకాలోలు వున్నారు. వారికి బవుఁలోని తమ కార్యాలయాలు అందుబాటుకావు. అందువల్ల వారిని బవుఁలో వేరే వనతియాచుకోమని, అనుత్రి సిబ్బందికి ఆఱుండ్లు కేటాయించడం జాగుంటుంది. అనుత్రి దగ్గరలో వున్నవ్యక్తి తమతమ కార్యతలు నకాలంలో నక్రమంగా నిర్వహించుటకు వీలు కల్పించుంది.

హాస్పిటల్‌లో చేరే రోగులమ కనిపెట్టుకొని వుండేవారికి ఆ ప్రాంతంలో సిడిలేదు. పూటపూట తిండితిప్పలకు బవునునుండి వచ్చిపోవడమనేది అసాధ్యమైనవని. అద్దెకొంపలు, గదులు దొరికేదీటుకూడా కాదు. అనలు ఇల్లనేదేలేని నిర్జనప్రదేశం. అటువంటిచోట అనుత్రికి అనుబంధంగా ఒకనత్రం అవసరమంది. ఈ విషయంలో హాస్పిటలుదాత శ్రీ నుబ్బారెడ్డి

హైదరాబాదు లేఖ

శాసనసభ సమావేశం ముగిసినా సమసిపోని విస్తరణ వదంతులు

సాధారణంగా శాసనసభా సమావేశ మారంభం కావడంతోనే, మంత్రివర్గ విస్తరణగూర్చి చర్చలు వుకార్డు బయల్దేరుతూవుంటాయి. సమావేశాలు ముగిసే నాటికి వదంతులుకూడా నమసిపోతూ వుంటాయి. ఈసారిమాత్రం శాసనసభ సమావేశం ముగిసినాకూడా ఈవదంతులు నమసిపోలేదు.

ముఖ్యమంత్రి కొందరు నన్నిహితులతో అన్న మాటలను బట్టి ఈ వుకార్డుకు ఇంకా బలం చేకూరుతుంది. సాధారణంగా నమ్మదగిన అధికవర్గాల ద్వారా తెలుస్తున్నదాన్నిబట్టి, ముఖ్యమంత్రి ఒకవేళ మంత్రివర్గాన్ని విస్తరించడమే జరిగితే, నూకల రామచంద్రారెడ్డిగారిని మాత్రమే మంత్రివర్గంలోకి తీసుకుంటారని తెలుస్తున్నది.

రామచంద్రారెడ్డిగారుకాక మరో ఐదారుగురిని, యువకుల్లాంటివారిని ఉపమంత్రులుగా వేసుకుంటారనీ, ఇందువల్ల కొత్తతరం నాయకత్వం, పరిపాలనలో అనుభవం ఉన్నవారు తయారవుతారనీ యీవిధంగా రాష్ట్రానికి, కాంగ్రెస్ నంస్థకు నిరాటంకంగా అనుభవజ్ఞులైనవారు లభ్యమవుతూవుంటారని ముఖ్యమంత్రి అనున్నారని తెలుస్తున్నది.

వదవోడుగురు మంత్రులు వున్నప్పటికి పిద్దరో ముగ్గురోతప్ప దిగకావారంతా అనుభవం పరిపాలనా దక్షతలేనివారు కావడంవలన వరిపాలన నక్రమంగా అనుకున్నంత నమర్థనీయంగా జరగడం లేదనీ, ఇలాంటిశోచనీయమైన స్థితి తప్పాలంటే వివిధ రంగాలలో కొందరిని ముఖ్యంగా విద్యానంపన్నత, వ్యక్తాసేవాతత్పరత వున్నవారిని ప్రోత్సహించి తను అనుభవం పొందేటందుకు అవకాశం కల్పించాలనీ ముఖ్యమంత్రి ఆలోచిస్తున్నారట.

ఒక మంత్రిని ఉపమంత్రులను చేసుకున్నప్పటికి మహిళలుమాత్రం యీపారి ఉండకపోవచ్చుననికూడా తెలుస్తున్నది.

★ ★ ★

డాక్టరు చెన్నారెడ్డిగారు రాజీనామా పెట్టడంవలన కాళీపడిన కాండూరు అసెంబ్లీనియోజకవర్గానికి వ్యస్తుతం కావన మండలి నభ్యులైన మాణిక్యరావుగారిని

—కొరవ 16 వ పేజీలో

చేసినవాగ్దానాన్ని తుదకవ్వకుండా నెరవేర్చే నంకల్పంలో వారి వారసులున్నారు. ఇది నంతోషదాయకమైన విషయం. ఈ నంకల్పాన్ని ఆశ్యం లేకుండా కార్యరూపంలో పెట్టమని వారిని కోరుతున్నాము. హాస్పిటల్‌లో ఒక హోటలు, ఒక మందులషావుకూడా అవసరం. హాస్పిటల్ అధికారులు వీటి పర్మిట్లకు చర్యలు తీసుకోగలరని ఆశిస్తాము.

నెల్లూరులో క్యాన్సర్ చికిత్సకు అవకాశం లేదు. అట్లనే మానసికచికిత్సకు వ్యశ్యేక వనతులులేవు. ఉదారులైనవారు ముందుకువచ్చి తగినవరికరాలనుచేకూర్చగలిగితే, ఈ కొత్తభవనంలోనే క్యాన్సర్ చికిత్సకు తగిన వనతులున్నాయని డాక్టరు సావిత్రమ్మగారు నూచిస్తున్నారు. ప్రసూతివైద్యానికి అవసర వనతులతో కూడిన ప్రభుత్వ అనుపత్తిలేదని, మిషన్ హాస్పిటల్సే ప్రజలకు ఆధారంగా వున్నాయని శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారు అభిప్రాయపడుతున్నారు. గ్రుడ్డి, చెవిటి, అవిటివారికికూడా వ్యశ్యేక విభాగాలు వుండాలని వారు సూచిస్తున్నారు. హెడ్‌క్వార్టర్స్ హాస్పిటల్ కొత్త భవనంలోకి మారడంవల్ల, పాతభవనాలు ఖాళీ అయ్యాయి. ఈ పాతభవనాలను ప్రభుత్వం దేనికి వుపయోగించడలందిందో తెలియదు. జిల్లాలో హాస్పిటల్ వ్యసూతి వైద్యాలయం క్రిందలెక్క. డాక్టర్లేమో వున్నారుకాని, అందులోవుండే పడకలు కాని, ఇతర సౌకర్యాలుగాని బహు పరిమితం. అత్యవనరనమయాల్లో జిల్లాఅనుత్రికి వరుగులు దీయవలసి వస్తుందేకాని, ఒకస్వతంత్ర పరిపూర్ణవైద్యాలయంగా ఇది పనిచేయడం లేదేమోనఁనిపిస్తుంది. అనలు శిథిలావస్థలోవున్న ఈహాస్పిటల్ వాతావరణమే ఆరోగ్యకరంకాదు. ఈ హాస్పిటలుకు నంబంధించి శ్రీ ఆర్. ఎల్. రెడ్డిగారి వాగ్దానమొగటి పదివన్నెండేళ్లుగా నిల్వలోవున్నది. అది నెరవేరకపోవడానికి వారు కారకులుకాదు. వ్యక్తుత్వయం కాంగ్రెసులోని నహజస్థితియే కారణం. ఆ శిథిలావస్థలోవున్న అనుత్రిలో క్రొత్త వార్డుకు 50 వేలు వెచ్చించేబదులు లక్ష రూపాయలైనాపెట్టి పిల్లల అనుత్రికి తానిచ్చిన తనఖంగళా ప్రాంగణంలోనే అధునాతనంగా క్రొత్తభవనం కట్టించియివ్వడం సార్థకంగావుంటుందనే క్రొత్త ఆలోచన వారిలో కలిగినట్లుంది. ప్రభుత్వం ఈ వ్యతిపాదనను విదృష్టితో చూస్తుందో తెలియదు. జిల్లాలో హాస్పిటలును ఎటూ నిర్వహిస్తున్నదికాబట్టి, క్రొత్తబోటులో క్రొత్తగాకట్టించే భవనంలోను అదనపుభారం పీడివుండబోదు. పీమైనా ఆర్. ఎల్. రెడ్డిగారి ఈ వ్యతిపాదననుగూర్చి వ్యక్తుత్వం ఆలోచించడం బాగుంటుంది. వ్యసూతి వైద్యాల, పిల్లలఅనుత్రి ఒకేచోట వుండడంకూడా అనుకూలంగా వుంటుంది. వ్రసూతి వైద్యశాల అప్పటినుండి మారిన వ్యక్తుత్వం జిల్లాలో హాస్పిటల్‌భవనాలు, పాతజిల్లాకేంద్ర అనుత్రి భవనాలు క్రొత్త చికిత్సా విభాగాలకు వుపయోగించగలవు. క్రొత్త విభాగాలకు క్రొత్తదాతలు కరవుకారు. ఇవన్నీ ఆలోచనలు, అకాంక్షలు, ఆశలు. ఇవి క్రియారూపం పొందుటకు దొడ్డ నుబ్బారెడ్డిగారివంటి వినుగు విరామంలేకుండా కృషిచేసే కార్యసాధకులు కావాలె. అదే మనకు కరవు. ఇది కార్యరూపం పొందేలోగా, జిల్లా అనుత్రి క్రొత్తభవనంలో క్యాన్సర్ విభాగం ప్రారంభం కావడం అవిలషణీయమే కాదు, అత్యవనరం. ఉదారులైనదాతలు, ప్రభుత్వంకూడా ఈ విషయంలో ముందడుగు వేయాలని కోరుతున్నాము.


హాస్పిటలు, కాలేజి భవనాల రూపంలో న్యర్లీయ దొడ్డ నుబ్బారెడ్డి నెల్లూరు మండలీయుల కండ్లముందు శాశ్వతంగా నిల్చిపోతారు. ధనికుడుగా శ్రీ నుబ్బారెడ్డి దిగతతిని; దాతగామాత్రం వారు దిరంతిని. నుబ్బారెడ్డిగారి దాతృత్వం దినుఁలో వుశ్రేణిని కల్గించగలదని ఆశిస్తాము.

రష్యన్ల సహజీవనం- అమెరికన్ల సహాయోగం-

తూర్పు-పశ్చిమ యూరప్‌లో ధోరణులు!

మధ్యధరా సముద్రంలోకి రష్యా యుద్ధనౌకలు పంపగా నల్ల సముద్రంలోకి అమెరికన్ల నౌకలు పంపడంలోవున్న కీలకం?

ప్రపంచాటికి ప్రపంచ యుద్ధ భీతి లేదని చెప్పవచ్చును. దీనికి సామ్యాట్టులైన వాదిద్దరు ఒకర్నొకరు నరిగా అర్థంజేసు కుంటున్నారు. ఓ. శే. డల్లెస్ తనవాదాన్ని తెలియజేసినప్పుడు వాతావరణం నరిగా లేదు. అందువలన ఆయనకు ఆ వాదం వలన్న అపకీర్తివచ్చింది. కాని ఆయన మర



ణించేముందు రష్యన్లకు అయిన వాదం లోని అంతర్యం అర్థమైనది. ఆయన మర ణించినతర్వాత, ఈ విషయాన్ని నంకేత పూర్వకంగా క్రుశ్చేవ్ బహిరంగంగానే తెలియజేశాడు. తటస్థరాజ్యాలవట్ల తాను వెల్లడించిన దురభిప్రాయాలవలన డల్లెస్ అధికంగా ఆల్లరిపాలైనాడు. కాని ఆయన ముఖ్యసిద్ధాంతాన్ని ఆ పిమ్మట అగ్రరాజ్య శ్రేష్ఠులు అంగీకరించక తప్పలేదు.

రష్యన్లు నహజీవనంపేరిట, అమెరికన్లు నహయోగంపేరిట అమోదించినది డల్లెస్ ప్రక్రియనేగదా! కాముబలవడి, ఎదటి వారి బలాన్ని గుర్తించి కయ్యానికి కాలు దువ్వక జీవనం సాగించడం– ఇదేగదా రష్యన్లు, అమెరికన్లు ఒకరివట్ల ఒకరు అవలంబించిన విధానం?

చూపరులకు ఉభయులు అనేక నమస్య లపై డీ కా వేటట్లు కన్పిస్తూవచ్చారు; అర్ధాటం ఆగినపిదప, చర్చలు, నమా వేశాలు, స్నేహం కావాలనే వ్యాకులనలు మామూలైపోయినవి. ఈ కాలక్షేపంలో తన తత్వా తరిగిందని, తనబలగం ఇక కరలిపోతుందని రష్యాకెందుకనో ఒక భావన కలిగినది. ఇది లోలోపల వుండి నదీ; పైకి పొక్కలేదు. యుగొస్లావియా ఒక్కటీ స్వంతత్రంగా వున్నంతమాత్రాన భయంలేదని రష్యా భావించినది. పైనా ఎదురుతిరిగే నరికీ, అల్బేనియా అదారిని ఎంచే నరికీ, క్యూబా తన విశిష్టమైన మార్గాన తాను పోదలచేనరికీ, రుమేనియా స్వతంత్ర కమ్యూనిస్టు రాజ్యంగా వుండ దలచేనరికీ రష్యాకేమీ తోచలేదు. ఆర్థికంగా కానవంచించిన నంక్కరణమార్గం వలన వచ్చిన నడలింపు మూలానకూడా రష్యాలో కొన్ని అనుమానాలు, నంకో చాలు కలిగినవి. అటువంటి నమయంలో చెక్‌సీమ రాజకీయంగా– ఆర్థికంగా కమ్యూ నిజంలో నంస్కరణ మార్గాన్ని తొక్క దలచే నరికి, తనవట్టు నడలకుండా వుండేట్లు చేయడానికి ఇదే అవకాశమని అనుకుని, రష్యా చెక్‌సీమను ఆక్రమిం చింది.

రాజ్యాంగంతో ఈ ఆక్రమణ జరగ లేదు. చెక్ ఉద్యమం నెగ్గితే, బ్రిటిష్ సామ్రాజ్యానంతరం బ్రిటన్ పరిస్థితికి వచ్చిందో తాను అస్థితికి వస్తుందని రష్యా భయపడింది.

అమెరికాకు అట్టిభయంలేదు, రాదు. ఇతర సీమలపై అధారపడి ఆర్థికంగా, రాజకీయంగా, ఆర్థికంగా అమెరికా శక్తి వర్ధిల్లడంలేదు. స్వయంగా తన శక్తి తనకే వున్నది. ఇతరరాజ్యాలకు తాను అండగా వుంటుంది. 'మార్షల్ ఎయిడ్' పొందిన వ శ్చిమ యూరప్ భాగ్యవంతంకాగా, అమెరికా భయపడలేదు; నంతోషించింది.

తూర్పు యూరప్ రాజ్యాలు రష్యా సాయం పొందినవిదప సౌభాగ్యంతో, నమానత్వంతో తులకూగితే, రష్యా రాజ్య వైభవం పేమైపోతుంది? ఈ భయం ప్రజా స్వామిక మానసానికి అర్థంకాదు. కాత్రికంగా ఒక రాజకీయ మతంవంటి వర్ధతిని అవలంబించే రాజ్యాలన్ని పేదో ఒక నూత్రంపై కలిసివుండకపోతే తమ మను గడకూ, నడవడికి అర్థమేమిటి?– అనే నంశయం కమ్యూనిస్టు పార్టీలకు రావడం నహజం. వ్యతిమ కమ్యూనిస్టుపార్టీ రాజ్యా గానికి ఆ నంశయం వ్యాపించగానే చెక్ సీమపై దూకుడు జరిగింది. ఆ రాజ్య వు దృష్టిలో ఇది ఆత్మరక్షణ ప్రక్రియ! మనం దానిని దురాక్రమణగా ఖండిస్తున్నాము.

కారణం పేమేకాని, దురాక్రమణ జరి గిందిగనక వశ్చిమయూరప్ జాగ్రత్త పడినది. యుగొస్లావియా, రుమేనియాలపై రష్యా ఆత్మరక్షణప్రక్రియ సాగిస్తే, దానికి జవాబు చెప్పడానికై లోలోన అమెరికన్లు నన్నాహాలన్ని చేశారు. అది గుర్తించి ఆ సీమల తెరువుకు పోవడంలేదని, చెక్ సీమమందిహాడా తరలిపోతున్నామని రష్యన్లు బిగ్గరగా వ్యకటించారు.

అదంతా జాన్‌నక్ వ్యాపారం. నిగ్సన్ వచ్చీరాకమునుపే నము ద్యాంతరాలలో వ్యవేశించిన నంఘర్షణ నర్దుకున్నది. మధ్య ధరా నముద్రంలోకి యుద్ధనౌకలను, నల్లయినౌకలతోబాటు రష్యాతెచ్చిపెట్టింది. ఇక్కడ ప్రమాదాన్ని హెచ్చరించడం అమెరికన్లు హెచ్చరించారు. హెచ్చరిక వినిపించిందోలేదోనగాబాంది అమెరికన్లు నల్లనముద్రంలోకి తమ యుద్ధనౌకలను నడిపించారు. ఇది 'కవ్వింపుచర్య', 'యుద్ధచర్య' అన్నాడు రష్యనులు. మౌనం వహించారు అమెరికన్లు. తాత్పర్యం గ్రహించి, తమ యుద్ధనౌకలను మధ్య ధరా నముద్రంనుంది రష్యన్లు తరలించారు. వెంటనే నల్లనముద్రంనుంది అమెరికన్ నౌకలు ఈవలికి వచ్చినవి.

రష్యా నౌకలు మధ్యధరానముద్రంలోకి ఎందుకువెళ్ళినవి? రెండుకారణాలు. అరబ్బీ-ఇజ్రాయిల్ యుద్ధరంగానికి అది నమీపం. యుగొస్లావియా– అల్బేనియా (ఎర్రబిరాజ్యాలకు) సైతం అది నమీపం. అందుకనే అమెరికన్లు అక్కడికెందారు.

ఇక ఇప్పుడేమవుతుంది? వశ్చిమానియా (అరబ్బీ-ఇజ్రాయిల్ రంగం) లోకి అయుధాల నవ్వయి చేయడంలో అమెరికన్లు-పాశ్చాత్యులు, రష్యన్లు- ఎర్రబి రాజ్యాలు ఒక పొప్పందానికి రావలెను. మూయజ్ కాల్వను తిరిగి తరంభించే విషయంలో పొత్తుకుదరవలెను. ఇజ్రాయిల్ ఆటంకాన్ని లక్ష్యపెట్టక కాము ఆ కాల్వలో అడ్డాలన్నీ తీసి దానిని రవాణాయోగ్యం చేస్తామని రష్యన్లు లోగడ వెదిరించినారు. ఇక ఆ వెదరింపును అమలుజరువరు.

• • •

రష్యా పైవిధంగా ఆదరించిన సగ్సన్ రాజ్యవిధానం అంతర్జాతీయంగా ఎట్టావుంటుందోహాడా మనకు తెలియ

వారం వారం

దేశ త్రిమ్మరి

హర్యానా డిపెక్టర్లు--అవీ యివీ

వందేమాతరం– మనదేరాజ్యం అంటు న్నారు అయారాములు– గయారాములు. డిపెక్టర్లను కొల్పేవాడు రాజా. పూర్వం మొండివాడు రాజు కంపె బలవంతు డన్నాడు. ఇవ్వడు 'రాజా' కంపె బల వంతుడు డిపెక్టర్!

హర్యానాలో ఈతాతి వృద్ధికివచ్చింది. కడకు ఈ తాడ్యాన్ని వదిలించుకుని బయటపడినామని కాంగ్రెస్‌పార్టీ నంతో షించింది. కాని మళ్ళీ అక్కడే అవుండు వుట్టింది.

ఉత్తరప్రదేశ్, బీహార్, బెంగాల్, పంజాబ్ ప్రాంతాలలో రానున్న మధ్యం తర ఎన్నికలలో తమవైపు మొగ్గవడు తున్నందుకు కాంగ్రెస్‌పార్టీ అనందించే ఈ నమయంలో ఈ విధంగా జరగడం విచిత్రం.

సూక్ష్మంగా వరిశీలిస్తే ఆ వైచిత్ర్యంలోని మర్మం బోధవడుతుంది.

అధికారంలోవుండి చేయవలసిన కార్య క్రమం పైననే కాంగ్రెస్‌పార్టీ ధ్యానలగ్నం చేస్తున్నదిగాని ప్రజలలోకివెళ్ళి నూత్నో త్సాహాన్ని కలిగించి నిర్మాణ కార్యక్రమా లకు వారి నహకారాన్ని పొందడంవంటి కార్యక్రమాన్ని ఈపార్టీచేబట్టలేదు. మరొక పార్టీ చేబట్టిన కార్యక్రమం అయ్యే ట్లుగాలేదు. అందువలన దేశంలో జరగవల సిన నిర్మాణ కార్యక్రమంలో ప్రతిష్ఠంభన ఏర్పడింది. ప్రజలలో పుత్సాహం నశిం చింది. కావున ప్రతిపక్షం పైవుకు ఎవరూ వెళ్ళరు.

దిగిలిన కార్యక్రమం ఒకటే. కాంగ్రెస్ పార్టీలోవేరి అధికారంకోసం పెనుగు లాడడం లేదా ప్రతిపక్షంలో వుండి కాంగ్రెస్‌పైన దుమ్మెత్తిపొయ్యడం.

హర్యానా డిపెక్టర్లు మొదటి తరగతికి చెందినవారు. ఈ డిపెక్టర్లు సామాన్యులు కారు. సిండికేట్ నభ్యుం తర్వాత ఎన్ను దగినవారు వీరే.

వశ్చిమ బంగాళంలో మిస్సూ–మన్నూ ఏకంజేసి కాంగ్రెస్‌పార్టీ మళ్ళీ అధికారం స్వీకారంచేస్తే, దానిని వడగొట్టగలవారు వీరే, మరెవరు?

• • •

పాకిస్తాన్‌లో రమారమి మన పరి స్థితివంటిదే రాజకీయంగా వీర్పడింది. అయూబ్ ఖాయంపైన ధ్వజమెత్తి యిన్ శక్తులుకలిసి అందోళనచేస్తున్నా, ఈ శక్తు లలో వీటి వటుత్వాన్ని ప్రదర్శిస్తుందనే

—కొరవ 14 వ పేజీలో

—కొరవ 12 వ పేజీలో

Hearty Felicitations
To
DODLA SUBBA REDDY
Govt. Head Quarters Hospital
NELLORE

FROM:
BRITISH PAINTS (India) Ltd.,
23, HADDOWS ROAD,
NUNGAMBAKKAM,
MADRAS-34.
TELEPHONE: 83752.

విజయవంతమైన అభ్యుదయ రైతుసంఘ తొలిప్రయత్నం

నెల్లూరుజిల్లాలో చెఱకుకు ఉజ్జ్వల భవిష్యత్తు

ఇందుకూరుపేట సదస్సులో ద్యోతకమైన రైతుల వుత్సాహం

15 తేది ఇందుకూరుపేటలో జిల్లా అభ్యుదయ రైతుసంఘం అధ్వర్యాన ఏర్పాటైన చెరకు సదస్సుకు వివిధ తాలూకాలనుండి వచ్చిన ప్రతినిధులు, చెరకు పాగునుగూర్చి తెలుసుకొనుటకు వారిలో ద్యోతకమైన వుత్సాహం చూచినప్పుడు నెల్లూరుజిల్లాలో చెరకుసాగుకు వుజ్వల భవిష్యత్తు వున్నదనిపించింది. ఇందుకూరుపేట, మినగల్లు, పెనుబల్లి వగైరాచోట్ల నిర్మాణంలో, ఆలోచనలో వున్న ఖండసారి చక్కెర ఫ్యాక్టరీలు పూర్తి అయినప్పుడు డెల్టాలో అత్యధిక భాగం భూమి చెరకు క్రిందకు పోతుందా అనికూడా అనిపిస్తుంది. ఈనాడు జిల్లాలో చెరకుసాగు క్రిందవున్న విస్తీర్ణం డెల్టా ప్రాంతంకంటే, ఉదయగిరి వంటి మెట్టతాలూకాల్లో ఎక్కువగా వున్నదాన్నిబట్టి, మెట్టప్రాంతాలలోకూడా చెరకు ఎక్కువగా వ్యాపించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

నెలకొక రైతు సదస్సును, ఏదో ఒక వర్గాలో ఏర్పాటుచేసి, అ ప్రాంతానికి సంబంధించిన వ్యవసాయ సమస్యపై నిపుణులనుకునే వారిచే వుపన్యాసాలిప్పించి, రైతాంగంలో వ్యవసాయ విజ్ఞానాన్ని వ్యాపింపజేయాలనే నెల్లూరుజిల్లా అభ్యుదయరైతునంఘ సంకల్పం, ప్రథమ ప్రయత్నంలోనే అత్యంత విజయవంతమైంది. ఈ విషయంలో శ్రమశ్రద్ధలు, వ్యయప్రయాసలు తీసుకున్న అధ్యక్ష కార్యదర్శులు శ్రీ గునుపాటి రామచంద్రారెడ్డి, శ్రీ కాకాని రమణారెడ్డిగారలను మొదటగా అభినందిస్తాము; రైతాంగం కృతజ్ఞతలను వారికి అందిస్తాము.

16 తేది ఇందుకూరుపేటలో ఏర్పాటైంది ఈ తొలిసదస్సు. 'హోస్టు'గా శ్రీ రామచంద్రారెడ్డి విస్తృతమైన ఏర్పాట్లు చేశారు. ఇది ఒక మామూలు రైతు సదస్సుకుగా జరిగిన ఏర్పాట్లుగా వాకు కనుపించలేదు. ఒక పెద్ద వివాహవన్నాహంగా తోచింది. సదస్సు రామచంద్రారెడ్డిగారి క్షేత్రగృహ ప్రాంగణంలో, నపోటా తరుచ్ఛాయలలో, అహ్లాదకరమైన, వుత్సాహజనకమైన వాతావరణంలో జరిగింది. ఈ సదస్సుకోసం రామచంద్రారెడ్డిగారు ఎంత ప్రయాసపడ్డారనుకున్నారు? అవరణాన్నంతా అద్దంలాతీర్చిదిద్దారు; గోడలకు రంగులు గింగులు కొట్టించి మస్తాబుచేశారు; తన క్షేత్రాన్ని తోడి రైతాంగం, వ్యవసాయశాఖాధికార్లు నుఖంగా తిరిగిపోవటకు గనిమలు డొంకలు 'హైవేను'లాగా మార్చారు; నారి శోధకంతో తిరిగిన సేదదీర్చారు; వాల్యతియవతివడ – వలావ్ విందుపెట్టి ముక్తాయానంతో ఆహూతులను సాగనంపారు. రామచంద్రారెడ్డిగారి ఆప్యాయత అటుంది; సమర్థవంతమైన వారి వ్యవసాయకృషి-చూడ ముచ్చటగావున్న పైర్లస్థితి సదస్సుకు విచ్చేసిన రైతాంగానికి నూతనోత్సాహాన్ని పెంపొందించడంలో సందేహంలేదు. రామచంద్రారెడ్డిగారి వ్యవసాయాన్ని సదిశ్లకంగా మరోవారం ఇస్తాము.

ఇందుకూరుపేట సదస్సులో చెరకు సాగుపై నిపుణుల వుపన్యాసాలు ఏర్పాటు చేయబడ్డాయి. అక్కడ చెరకును గూర్చి ఏర్పాటు చేయడానికి కారణముంది. ఈ ప్రాంతంలో రామచంద్రారెడ్డిగారు చెరకు వంటను ప్రవేశపెట్టారు. వది ఎకరాలు సాగుచేశారు. కొట్టేదశకొచ్చింది. దాన్ని విస్తరణంగా వుపయోగించుకొని, వచ్చే సంవత్సరం చెరకుసాగును విస్తృతపరచబోతున్నారు, ఖండసారి చక్కెర ఫ్యాక్టరీని నిర్మిస్తున్నాడు. అందువల్ల ఆ ప్రాంత మంతా రెండు మూడేళ్ళలో చెరకుగా మారిపోతుంది. కాంట్రే కాబట్టి రమణారెడ్డి గారు ఇందుకూరుపేట సదస్సును చెరకుకు వుద్దేశించడం జరిగింది.

సదస్సుకు ఇందుకూరుపేట చుట్టు ప్రక్కలనుండేకాదు; కోవూరు, గూడూరు, అత్మకూరు, ఉదయగిరి తాలూకాలనుండి కూడా ప్రతినిధులు వచ్చారు. కాబ్బంటే రైతులేకాదు, అనక్ట్రితో ఐన్‌లలో వచ్చిన వారూ వున్నారు. ఇంకా చెప్పాలంటే కార్లవాళ్ళు నిర్ణీతసమయంకంటే గంట రెండుగంటలు ఆలస్యంగా వచ్చారుకాని,



ఇతరులు కాస్త ముందుగానే చేరుకున్నారు! ఉదయగిరి నమితి వ్యవసాయ విస్తరణాధికారి అధ్వర్యంలో వచ్చినరైతు ప్రతినిధులను చూచినప్పుడు, అభ్యుదయ రైతు సంఘం కృషి ధన్యమైనదేననిపించింది.


వచ్చిన రైతులేర్పిన్వాలంటే చాలపెద్ద జాబితా అవుతుంది; అందులో వ్యవసాయంలో అనక్ట్రిగల ప్రతిముఖ్య రైతు

—కొరవ 12 వ పేజీలో



హైదరాబాదులో అల్లారు యువకుడు శ్రీ కె. రాజగోపాలరెడ్డి నెలకొల్పిన 'మినర్వా' హోటలుకు ప్రారంభోత్సవం జరుపుకున్న డాక్టరు ఎం. బాలకృష్ణారెడ్డి. (ఎఫ్.ఆర్.సి.ఎస్.) రాజ్యసభ సభ్యుడు శ్రీ వి. శ్రీనివాసులురెడ్డి, న్యాయవాది శ్రీ వర్ధతరెడ్డి బాబులురెడ్డి, శ్రీ తిక్కవరపు రాజగోపాలరెడ్డి, డాక్టరు విశ్వనాథశాస్త్రి వ్యక్తులుకూడా చిత్రంలో వున్నారు.

ఇద్దరు లేక ముగ్గురు పిల్లలు... చాలు !



కుటుంబ నియంత్రణ కేంద్రానికి గుర్తు ఎఱ్ఱ త్రికోణం

davp 68/278

వేట – వినోదం

ప్రమాద ప్రహసనం

కలిగిరి చెరువు, నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా బుచ్చిరెడ్డిపాళానికి రెండు మైళ్ళలో వున్నది. చెరువుగట్టునే, దేశం మొత్తంమీద మొదటి మహిళల పంచాయతీ అయిన వవ్వేరు గ్రామంకూడా వున్నది. ఈ కలిగిరి చెరువు సిబిఆధారంతోనే ఆంధ్రకు అన్నపూర్ణ అయింది; కోవూరు తాలూకా, పెన్నమండి నీరు యీ చెరువుకు వస్తుంది. నీరేకాదు. ఏటా 6 అంగుళాల బురదకూడాను. చెరువు బురదతో పూడిపోయి సిబిమట్టం తగ్గిపోతుంది క్రమేణా. సోమశిల ప్యాకెజ్డు రాకపోతే, కొన్నేళ్ళకు చెరువు పూర్తిగా పూడిపోయి, అన్నపూర్ణ కాదుగదా, అన్నానికే అల్లాడవలసి వస్తుంది. సకాలములో నీరు అందకపోతే, చెరువు ఎండిపోతుంది. దిగబడు తూ బురదగావుంటుంది.

వవ్వేరిదగ్గర చెరువులో చియ్యతవులి వుందన్నవార్త ఎనోటా-ఈనోటా-అందరి నోటపొక్కి గగ్గోలు అయిపోయింది, ఊరు వాడాను. ఎవరంచేవారు, ఒకరికి తెలియకుండా యింకొకరు, వీరికన్నా ముందు వారు, వారికన్నాముందు వీరు, ముందు వెళ్ళి వేటాడి పేరుతెచ్చుకోవాలనే కాంక్షతో అదరాబాదరా అందినయుధాల్ని చేతబట్టుకు బయలుదేరారు. పిల్లా పెద్దా, అతకాయులూ మహాకాయులూ, అదవాళ్ళు నరేనరి బోద్యంచూడ్డానికి.

తిరునాళ్ళ పట అయింది చెరువుగట్టు. డోళ్ళోవుండే తుపాకులమూతు. అతనికి తెలిస్తే ముందువెళ్ళి వేటాడ్తాడని యితడు, ఇతనికి తెలిస్తే ముందువెళ్ళి వేటాడ్తాడేమోనని అతడు, వాళ్ళిద్దరికితెలిస్తే తనను వేటాడనియ్యరని, ముందు బయల్దేరాడు-బాయనబోరెడ్డి(అతనివద్ద మొదటిప్రపంచయుద్ధంలో దెబ్బలతిని వైదవద్ద తుపాకి

డాక్టరు
పి. సీతారామారావు

వుంది. దానికొనన కత్తి పోలీసుల తుపాకుల్లా, దాన్నే 'Buyonet' అంటారు) కదిలే కాల్చేస్తా, దావుకువస్తే పొడిచేస్తా నంటూ. పెద్దెలోని వైఫల్తినుక అదరాబాదరా అయిల్‌పూసి, రొవ్వుతూరోతూ చేరాడుఅతికాయుడు, నందడిలో తోటాలు మరచిపోయి. "అరరే"!? నా తుపాకి డాక్టరుదగ్గరుంది. "తెలిస్తే దాన్ని తీసుకునివచ్చి వేటాడేవాడు. అతనికి విషయం చెప్పకుండానే తెమ్మంటున్నానని తీసుకునిరా" అని పంపాడు, పేద్దగాడ్ని తుపాకిరెడ్డి. మరి తోటాలో! అతనిదగ్గర

—కొరవ 14 వ పేజీలో

నూరేళ్లు నిండిన మన ఆస్పత్రి చరిత్ర

దానశీలురైన పెద్దలు సంకల్పించుకొని, ఆధునిక పరికరాలను అమర్చుకుంటే క్యాన్సర్ చికిత్సకూ ఈభవనంలో వసతివుంటుంది

ఈ చికిత్సాలయంయొక్క చరిత్రలో డిశంబరు 18– సువర్ణాక్షరాలతో లిఖించదగిన సుదినము. మన జిల్లాఅంతటికీ మకుటాయమానమైన యీ చికిత్సాలయమునకు ప్రారంభోత్సవము జరిగినందుకు మనమంతా గర్వపడుచున్నాము. కీర్తిశేషులైన శ్రీ దొడ్ల సుబ్బారెడ్డి త్యాగ చిహ్నముగాను, సామాన్య ప్రజానీకముయెడల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము చూపుచున్న ఆదరణాభిమానములకు సూచనగాను, మన జాతీయ రహదారి సమీపముననే సర్వశోభితమై కనపడుచున్నది.

వ్యాధులకు ముఖ్యావసరమైనవాటిలో సకల సదుపాయములుగల చికిత్సాలయము ఒకటి. ఆనాటి అశోకచక్రవర్తి కూడా ప్రజోపయోగకరమైన వైద్యాలయములకు ప్రాధాన్యత నిచ్చియున్నాడు.

జిల్లాకు కేంద్రమైన ఈ వైద్యాలయము 1844 లో స్థాపించబడి, 1850 లో 20 పడకలతో ప్రారంభమై, 1871 మొదలు 1920వరకు మున్సిపాల్టీ అధీనంలోవుండి, 1-4-1920 న దీనిని ప్రభుత్వము స్వీకరించినది. అప్పటినుండి అప్పుడప్పుడు, యీక్రింది సంకలనములతో, మార్పుచేయబడుతూ, యిప్పుడు 250 పడకలుగల యీ దివ్యభవనముగా రూపొందినది.

1920 సం॥లో	20 నుండి	52	పడకలు
1937 ,,	52 నుండి	60	,,
1942 ,,	60 నుండి	86	,,
1951 ,,	86 నుండి	120	,,
1957 ,,	120 నుండి	180	,,
1960 ,,	180 నుండి	250	,,

“ఎక్స్-రే” యంత్రము 1942 సంవత్సరములో నెలకొల్పబడినది.

1960-61 సంవత్సరములో “విక్టోరియా జూబిలీ ఆస్పత్రి” అనే ప్రసూతి చికిత్సాలయమున్నూ, “అంటు వ్యాధుల ఆస్పత్రి”– యీ రెండున్నూ పురపాలక సంఘ యాజమాన్యమునుండి ఆంధ్ర ప్రభుత్వ ఆధ్వర్యములోనికివచ్చి, జిల్లా ఆస్పత్రికి అనుబంధముగా వున్నవి. ఆ విధముగా 250 పడకలు యేర్పడినవి.

1960 సంవత్సరములో నెల్లూరు రోటరీ క్లబ్ తరవున స్వర్గీయ డాక్టరు వి. యస్. రెడ్డి “బ్లడ్ బ్యాంక్” ను దానము చేసినారు.

తర్వాత 1967 సంవత్సరంలో “పొన్నలూరు కోటమ్మ పిల్లల వార్డు” పేరుతో రోటరీక్లబ్ వారు ప్రభుత్వమునకు దానముచేసినారు.

గౌరవనీయులైన మన ముఖ్యమంత్రి గారికి ముఖ్య వైద్యాధికారికి(Director of Medical & Health Services) ఇచ్చట ఒక వైద్య కళాశాలను నెలకొల్పవలెనను సంకల్పముండుటవలనను, పాత



డాక్టర్ పి. సావిత్రి
ఎం. డి.
సూపరింటెండెంటు.

ఆస్పత్రి ఆవరణను విస్తరింపచేయుటకు అవకాశము లేనందువల్లను, ఈస్థలమును సేకరించి, పట్టణమునకు దూరముగా నున్నను, విస్తరణకు అనువుగా వుండుట వలన– ఈభవనము యిక్కడ కట్టబడినది.

ఆర్థికముగా క్లిష్టమైన ఈసమయములో ఈ పథకము ఫలించుటకు ముఖ్య కారణము స్మరణీయులు శ్రీ దొడ్ల సుబ్బారెడ్డి గారి అత్యంతమైన ఔదార్యములో మూడు లక్షల రూపాయల దానమే.

ఈ భవనమునకు శంకుస్థాపన అప్పటి మన ముఖ్యమంత్రి డాక్టర్ నీలం సంజీవ రెడ్డి 1962 సంవత్సరములో చేసినారు. ధీరులు, ఉదాత్తులు, ప్రియతములు, చిరస్మరణీయులయిన శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ఆసందర్భమున అధ్యక్షత వహించినారు.

ఈ కట్టడమును ప్రారంభించినపుడు దీనిని వైద్య కళాశాలగా రూపొందించవలెనవెడి సంకల్పము స్వర్గీయ దొడ్ల సుబ్బారెడ్డిగారికివుండినది. అందుచేతనేపఠనాలయమునకు, శాస్త్ర చర్చలకు, సమావేశములకు అనుకూలముగా విశాలమైన హాలులను యేర్పాటుచేసియున్నారు. ఇంకను, రోగులకు పరీక్షాస్థలములు, విరామస్థలములు మొదలగు యెన్నియో సౌకర్యములు– యింతవరకు, యే బోధనా కళాశాలలలో కూడా లేనటువంటి ఆధునిక సదుపాయములు అమర్చుటలో వారు బహుశ్రద్ధ తీసుకొనియున్నారు. జిల్లా స్థాయిలో చూచినయెడల ఆంధ్రప్రదేశ్ లో ఎక్కడనూ యిటువంటి రమణీయ భవనము లేదం చెప్పవచ్చును.


ఇంత సర్వశోభితమైన కట్టడము మనకు వున్నప్పటికి, యింకను కొన్ని ముఖ్యావసరమైన సదుపాయములు– చికిత్సాలయపు ఉద్యోగులకు వసతి గృహములు, శవశాల (Mortuary) ప్రహరీ- మొదలైనవి చాలా అవసరమైయున్నవి. లేనియెడల చాలాయిబ్బందిగాను, లోటుగాను వుండగలదు.

వైద్యకళాశాలను యిక్కడకు తీసుకు రావలెననెడి శ్రీ సుబ్బారెడ్డిగారి సత్సంకల్పము యిప్పటిలో నెరవేరే అవకాశములు లేనప్పటికి ఈ చికిత్సాలయమునకు అత్యాధునిక చికిత్సాపద్ధతులు— అమర్చి, దీనిని ప్రథమశ్రేణి చికిత్సాలయముగా చేసికొనుటకు అవకాశములున్నవి.

నేను గత నాలుగు సంవత్సరముల నుండి, కాన్సరు (పుట్టకురుపు) వ్యాధిగ్రస్తులను చెన్నపట్నం కాని, గుంటూరుకుగాని, అడయారుకుగాని వెళ్లమని సలహా యిచ్చుచున్నాను. అచ్చట వుండుటకు సదుపాయములులేక, పడకలు చాలక వారు యెన్నోయిబ్బందులకు గురియగుచున్నారు.

ఇచ్చటగల లోకోపకార పరాయణులు, దానశీలురైన పెద్దలు సంకల్పించుకొన్నయెడల, కాన్సరువ్యాధి చికిత్సకు సంబంధించిన ఆధునిక యంత్రములు– ‘డీప్ ఎక్స్‌రే’ (Deep X-ray) కో-బాల్ట్ బాంబ్ (Cobalt Bomb) వంటివి అమర్చుకొనుటకు యీభవనంలో తగినంత సదుపాయమున్నది. వాటిని నిర్వహించుటకు సమర్థతగల వైద్య, సాంకేతిక నిపుణులుకూడ వున్నారు.

—కొరవ 11 వ పేజీలో



జిల్లా హాస్పిటల్ నూరేళ్లపాటు అరణ్యవాసం చేసిన భవనం ఇది. పాత హెడ్‌క్వార్టర్స్ హాస్పిటల్ భవనం. —ఫోటో: ఎతిరాజ్.



1963 ఫిబ్రవరి 7 తేది హాస్పిటల్ క్రొత్త భవనానికి అప్పటి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు శంకుస్థాపన చేశారు

PHONE: 36063

GOPAL TRADING COMPANY

MANUFACTURERS & MERCHANTS

SUPPLIERS OF ALL KINDS OF ELECTRICAL GOODS,

36, Audiappa Naicken Street,

MADRAS-1

★

EXTENDS THEIR

HEARTY FELICITATION

ON

THE INAUGURATION

OF

DODLA SUBBA REDDY HEAD QUARTERS HOSPITAL

NELLORE.

మన ఆస్పత్రి పాత కొత్త రూపాలు

నరక సమమైన పాతవైద్యశాలకు స్వర్గతుల్యమైన నూతన సౌధం!

పెద్దానువత్తి పాతభవనం ఉత్తరపు దిక్కు ఉత్తరపు దిక్కు, క్రొత్తసౌధం దక్షిణపు దిక్కు వుంది. వైశాల్యంలో, వనతుల్లో, అందంలోకూడా పీటి రెండిమధ్య ఉత్తర దక్షిణ ధృవాలమధ్యవున్న అంతరం వుంది. పాత అస్పత్రి ఒక నరకమైతే, క్రొత్తభవనం ఒక స్వర్గం. పాతది దిక్కు తుచ్చింది శ్యామైన ఒక మానవాకృతి అయితే, కొత్తది నవనవోన్మేషమైనవ్యని. పాతది ఒక దరిద్రనారాయణ వ్యూహమైతే, క్రొత్తది కళకళలాడే నునంపన్న దివ్యాకృతి. పాతకొత్తలమధ్య అమాతం అంత వ్యత్యాసం వుంది. పీమైతేనేమి నూరేళ్లపాటు వరవంచల్లో ప్రాణిన జిల్లా ఆస్పత్రి ఈనాటికి ఒకఇంటిదైంది. వ్యస్తుకంవున్న అస్పత్రిభవనం పూర్వం ఒక గుర్రపు సాలట!

అబ్బ! ఆపాత అస్పత్రిచూస్తే రోత వుట్టేది. దరిద్రం, దీనత్వం, దేవిపీతనం, కంపు, కుట్టు...అదొక నరకమనుకోండి! అయితే ఇంతకాలం ఎట్లా బరిగిందంపే, గతిలేక దాన్నొక అస్పత్రి అనడమేకాని, అర్హతలుండికాదు. ఈనందికలోనే ప్రవకటింపబడుతున్న పాతక్రొత్త భవనాల చిత్రాలుచూడండి, అదెంత నిష్టదరిద్రంగా వుందో, ఇదెంత అహ్లాదంగావుందో! నూరేళ్ళు ఈ అస్పత్రి భవనం అతిగతి శేషుండా వీరగా అవాదగా బావురుమంటూ వడివుండిందంపే, శవగ్నన్తమే ననుకో వలసివన్తుంది. శపించినవాళ్ళు వలా నవ్యాడు, వలానివారివల్ల శావవిముక్తం కావాలని కర్దేశించారేమో! లేకుంపే, జిల్లాలో ఈ నూరేళ్ళలో ఎంతమంది నంపన్నులుకారేదు, లక్షలు కోట్లు అర్జించ లేదు? ఎంతమంది ఎంతెంత దానాలు చేయలేదు? దొడ్డ నుబ్బారెడ్డిగారే భవన దాతకావలసిరావడం, అస్పత్రి భవనం వీరి వల్లనే శావవిముక్తం చెందవలసిరావడం


మా విలేఖరి

ఇదొక దైవనిర్దేశిత నంఘటన అనుకోవలసి వస్తుంది.

పాతభవనం ఒక చేవలమార్కెట్ లాగా, ఒక వండ్లగిడ్డంగివలె వుండింది కాని, అస్పత్రివలె వుండిందా? మందాల క్రింద, మందాలవక్కన, వరండాలో, మురికి కాల్వలగట్లమీద, పాయఖానా దొడ్డలోకూడా రోగులు నివసించవలసి వచ్చేదంపే అతిశయోక్తికాదు. రోగులకే కాదు, డాక్టర్లు రెండుకాళ్ళు ఒకచోటపెట్టి నిలబడడానికిమాత్రం చోటెక్కడుండింది? వడకలు 20 నుండి 250 అయ్యేకాని భవనవనతులు పిండిపెరిగాయి? వైద్య విధానాలు అనంఖ్యాకంగా విస్తరించాయే కాని, వాటికి అవాసాలు ఎక్కడుండినాయి? ఆ పాత పెంకుటిండ్లని త్రిప్పి కవ్యకుంటుండడం, తడికలతో శేకులతో గుడిసెలు కట్టుకొని కాలక్షేపం చేయడం తప్ప, శుభ్రమైన, శుద్ధమైనవార్డు ఒక్క చోటైనా వుండిందా? ఇంతకాలం ఈ అస్పత్రి భవనం ఇంతగా ఎందుకు విస్మరింపబడిందో అలోచించినవ్వాడు, కారణమే దొరకదు.

నెల్లూరు జిల్లావాసుల అస్పత్రి రూపంలో అనుభవించిన అరణ్యావాసాని పరిహారంగానో అన్నట్టు క్రొత్తభవనం, సుందరమైన భవనం, నకలసౌకర్యయుతమైన భవనం, సువిశాలమైన భవనం వెలసింది. పాతది వీడెనిమిది ఎకరాల దోటులో వీదుగుబొదుగు లేకుండా ఇరుక్కొనవస్తే, క్రొత్తది 82 ఎకరాస్థలంలో నిర్మాణమై అభివృద్ధికి అనంతమైన అవకాశాలను వీర్పరచుకుంది. క్రొత్త హాస్పిటల్ వనతులు కొన్నిచూడండి:

భవనం బయటకు చూచేదానికి ఎంత గంభీరంగావుందో, లోపల అంతకంపే సుందరంగా, సౌకర్యవంతంగా వుంది. హాస్పిటల్‌కువచ్చే రోగికి భవన వాతావరణమే బయ్యును కొంత వయించేపేరకంగా వుంది. భవనం ఇవ్వడు రెండు అంతస్తులతో వుంది; మూడోఅంతస్తు నిర్మించడానికి తగిన సౌష్ఠవమూ చేకూర్చబడి వుంది. హాస్పిటల్‌కు వంటకాల వ్యాక్యేకంగా నిర్మించబడివుంది. ఒక కాంటీన్‌కు కూడా అవకాశం కల్పించబడిందికాని, ఇంకా నిర్మాణంకాలేదు. సీటినరవరాకు ఒక వ్యాక్యేకమైన బాంకి నిర్మించబడింది. ఉద్యుచ్ఛక్తి వ్యాక్యేక నదుపాయం కూర్చబడింది. భవనం మొత్తం విస్తీర్ణం 1,16,000 చదరపు అడుగులు. ఇందులో క్రిందిఅంతస్తు 57,200, పై అంతస్తు 55,700, మెట్లు వగైరాలు 3,100 చ.అ.



దరిద్రం అనుభవిస్తున్న మరో ప్రభుత్వ ఆస్పత్రి–జూబిలి హాస్పిటల్.

విక్టోరియారాణి వజ్రాభిషేక స్వర్ణోత్సవ చిహ్నంగా నెలకొల్పబడి, 1960 వరకు మునిసిపాలిటీ అధీనంలోవుండి, వ్యభుత్వస్వాధీనమైంది. నెల్లూరులో వ్యభుత్వ అధ్వర్యంలోవున్న వ్యసూతి వైద్యాలయం ఇదొక్కటే అయినా, అభివృద్ధి అనేది నోచుకోని అభాగ్యురాలా యిదొక్కటేనని చెవ్వవలసివుంటుంది.
దీనికి మందిరోజా చెవ్వడాస్తాయోమరి!

భవనంలో క్రిందాపైనా మొదటివరున బాత్ రూమ్ కన్వీనియన్సులు వున్నాయి. ఒక్కొక్కటి పెద్దపెద్దహాలు. ఈరూములకు నరిపోయే డాక్టర్లు వుంటారో వుండరోకాని, రూములమాత్రం దివ్యంగా వున్నాయి. మెడికల్ కాలేజి హాస్పిటల్ అయినవ్వుడుతవ్ప, వీటన్నిటి వుపయోగమూ వూర్తిగా వుండదేమో! మందాలు, వడకలువుంపే; మందులకు తగినంత ధనవనతివుంపే, కాక్కాలికంగా వీటన్ని టిని రోగులకే వుపయోగించుకోవచ్చు

—కొరవ 11 వ పేజీలో

Heartiest Felicitations

from

RAMU HARDWARE MART

HARDWARE MERCHANTS
38, DEVARAJAMUDALI STREET,
MADRAS-3 (Phone: 38947).

On The Inauguration

OF

DODLA SUBBA REDDY
Govt. Head Quarters Hospital,
NELLORE.

నూరేళ్ళనాటి నెల్లూరు సంగతులు

అప్పటి ఆస్పత్రులు, వ్యాధులు, డాక్టర్లు

మన చరిత్రహీనత దారుణమైనది. పిఱక్కదిన్నవిషయం తీనుకున్నా, 40-50 పిల్ల యివతల స్థాపించబడిన యేనంస్థను తీనుకున్నా దాని చారిత్రక మూల్యాలు యీతరంవారికి నమగ్రంగా అందడమే లేదు. మన చారిత్రక అజ్ఞానం అట్టాంటిది మరి!

దీనికి ఉదాహరణకు నెల్లూరు వ్యభుత్వ హెడ్ క్వార్టర్స్ అనుపత్రి (పెద్దానుపత్రి)చరిత్ర గూర్చి వ్రాస్తూ అనదరు హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టరు వి. సావిత్రిగారు దాని వుట్టు పూర్వోత్తరాలను గూర్చి యిట్టా పేర్కొన్నది: "1844 లో నెల్లూరు మున్సిపాల్టీ 20వడరంతో వొక దిన్నహాస్పిటల్‌ను నిర్మించింది"—అన్నది.

ఈ పెద్దానుపత్రి తొలుత 1844 నంవత్సరంలో స్థాపించబడినమాట నిజం కావచ్చునేమోకాని, 1844 నంవత్సరానికి నెల్లూరు మున్సిపాల్టీ ఎక్కడిది? అప్పటికి నెల్లూరు మున్సిపాల్టీయే యేర్పడలేదేమరి? మరి నెల్లూరు మున్సిపాల్టీనేది ఎవ్వరు వీర్పడినట్లు? మొన్న నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో చర్చకువచ్చిన అడ్మినిస్ట్రేటివ్ రిపోర్టులో మొట్టమొదటివాక్యమేచూడండి: The Nellore Municipality was first constituted on 1st April 1865—అనివుంది.

నన్నడిగితే ఈరెండూతప్పే. 1844లో నెల్లూరు మున్సిపాల్టీ వుందనడమూతప్పే. 1865 కు ముందు నెల్లూరు మున్సిపాల్టీ లేదనడమూ రైటుకాదు. మరి నిజం ఏది? 1850లో అఖిలభారతస్థాయిలో "టౌన్స్

బం. గో. రె.

ఇంప్రూవ్‌మెంట్ అక్టు" వ్యవేశపెట్టబడి, అమార్గంలోనే అవుటి అవిభక్త మద్రాను రాష్ట్రస్థాయిలో 1865లో టౌన్స్ ఇంప్రూవ్‌మెంట్ అక్టు పాసై 1871 లో విస్తృతమై 1884 లో "మెడ్రాస్ డిస్ట్రిక్ట్ మున్సిపాల్టీ అక్ట్" వ్యవేశపెట్టబడి 1897 లో మరింత విస్తృతం చెందింది. అతర్వాతతర్వాత ఎన్నెన్నో మార్పులు, చేర్పులు ఈచట్టానికి చేయబడుతూ యిప్పటి నవీన మున్సిపాల్టీవ్యవస్థకి వచ్చింది. మరి ఆ మొదటి చట్టాల్లో చేర్పబడ్డ నెల్లూరు మున్సిపాల్టీ అనేది వీర్పడినట్లు?

కలెక్టరు కాన్సిల్ హాయాంలో తయారు చేయబడి 1872 వ్యాంతంలో ప్రచురించ

—కొరవ 11 వ పేజీలో

దీక్షాదక్షుడు శ్రీ సుబ్బారెడ్డి

గర్వకారణమైన హాస్పిటలు, కాలేజీ లను మరొకరైతే సాధించి వుండలేరు!



సజీవుడుగా హాస్పిటల్‌కు శంకుస్థాపన చేయించిన శ్రీ దొడ్ల సుబ్బారెడ్డి ప్రారంభోత్సవంనాటికి శిలాప్రతిమైపోయాడు! ధనికుడుగా విగతజీవి అయినా, దాతగా చిరంజీవి అయ్యాడు.

జిల్లా అన్నతి క్రొత్త భవన ప్రారంభోత్సవ సందర్భంలో ఆంధ్రపత్రిక సంపాదకుడు నన్నొకవ్యాసం వ్రాసివంపమన్నారు. నాకు వ్యాసాలురాసే అలవాటు లేకపోయినా, మిత్రుడు– భవనదాత అయిన శ్రీ దొడ్ల సుబ్బారెడ్డి మీదవున్న ప్రేమచేత ఏదో వ్రాయ సంకల్పించాను.

శ్రీ సుబ్బారెడ్డిని నేను సుబ్బన్నా అని ఆప్యాయంగా పిల్చినా, కానుమాత్రం నన్ను 'సార్' అని సంబోధిస్తూ ఎంతో గౌరవం చూపేవాడు. ఇరువురం ఎంతో సన్నిహితంగా, అన్యోన్యంగామెలిగేవారం.

బహుశా 1957 లో నా పార్లమెంటు ఎలక్షన్ సందర్భంలో అనుకుంటాను, అయనతో నా ప్రథమ పరిచయం. అదే దినదినాభి వృద్ధిచెంది గాఢస్నేహమైంది. అయన ఏ కార్యం తలపెట్టినా నాతో సలహాపడ్డదే చేసేవాడుకాదు పాపం! అంతటినమ్మకం, గౌరవంవుండేది నామీద అయనకు.

అయన సగర్వి. ఒక సామాన్య కుటుంబంలో జన్మించి, వ్యాపారరంగంలో జిల్లాలోనే కాదు రాష్ట్రంలోనే ప్రథమశ్రేణి వాడైనప్పటికీ, తన వెనుకటి పరిస్థితులను మరచేవాడుకాదు. "ఇంత సంపాదించినా ఈనాడు మాత్ర మింగనిదే నిద్రపట్టదు. నుందరభవన్‌లో లోంచేసి, ర్యాలి సైకిల్ మీద తిరుగుతూ, బాడుగరూములో పడుకొంటున్నప్పుడే హాయిగా వుండేద" ని శ్రీ సుబ్బారెడ్డి అప్పుడప్పుడూ అనేవాడు.

అయనవేషంలో ఎంతోనిరాడంబరత్వం కనిపించేది. కాని తనంగళా, తన వస్త్రాలు, తానుచేసేవని అద్వితీయమనిపించుకోవాలని కోరుకునేవాడు. అతను ఏమాత్రం shrewd man. ఏ వ్యక్తి ఎందుకు తన వద్దకు వచ్చాడాఅని ముందుగానే గ్రహించగలిగేశక్తి వుండేది అయనలో. దానికను గుణంగానే మాట్లాడేవాడు.

అతిథ్యం ఇవ్వడమంటే అయనకెంతో నచ్చేది. వ్యక్తి దిన్నవిషయాన్ని అతిశ్రద్ధగా గమనించి అతిథిని తృప్తిపరచేవాడు. ఆలక్షణమే అయనను అందరికీ సన్నిహితుణ్ణిచేసి ఇంతపెద్దవాడు అగుటకు కారణభూతమైంది.

"ఒకటో నేలను పవ్వళించు...లెక్కకు రాసియడు కార్యసాధకుడు సుఖంబుండుఃఖంబుఁ" అన్న భర్తృహరి వద్యం గమనానికి వస్తుండేది సుబ్బన్న కార్యసాధనసుచూచి. అయన కార్యదీక్ష, దక్షతలు అపారం. ఏవిధంగానైనా కార్యం చక్కబెట్టుకొవాలనే స్వభావం అయనది. కార్యం సాధించేవాడుకూడా. మొదట హాస్పిటల్ ఎస్టిమేటు 7 లక్షలుండగా అయన 8 లక్షలు దానంచేశాడు. ఇప్పుడు హాస్పిటల్‌మీద వ్యయం 31 లక్షలట. మా సుబ్బన్నకాకుండా మనతిల్లాలో మరెవరూ ఈకార్యం సాధించగలిగివుండేవాడుకాదు. వెల్లారుకు బ్రహ్మాండమైన హాస్పిటలును నిర్మాటుచేయగలిగిన కీర్తి అయనకే దక్కింది. కానల్యమ్మ స్త్రీల ఖాతాల విషయంకూడా అంతే. అంధ్రప్రదేశ్‌కే గర్వకారణమూ, అతిసుందరమూఅయిన భవనాన్ని సుబ్బారెడ్డిగారు గాక మరికరులెవరూ సాధించివుండలేరు.

సుబ్బారెడ్డి అర్జించవలెనని అహోరాత్రులు శ్రమించి తన ఆరోగ్యాన్ని పాడుచేసుకున్నాడు. సంపాదించినదంతా గొప్పగా వ్యయంచేయాలనే అభిలాషకూడా




శ్రీ ఆర్. ఎల్. రెడ్డి

అవదలోవున్న దీనజనానికి చేయి అందివ్వలేదని కొందరి వాదన. కాని అవిరదంగా ధనం వృధాచేయడంకంటే, పేరు శాశ్వతంగా నిలిచేటట్లు పిదోఒక గొప్పకార్యానికి యివ్వడం మంచిదికదా అని అంటుండేవాడు. మామాఆస్తులను ట్రస్టులుగా ఏర్పాటుచేయాలని మేమిద్దరమూఅనుకొంటుండేవార్డం. భగవంతుని దయవలన నేను ఒకట్రస్టును ఏర్పాటుచేయగలిగాను. కాని నామిత్రుడు ఏర్పాటుచేయలేక పోయాడే అనే కొరత నాలోవుంది. అయనకు అకీర్తి దక్కేయోగం లేకుండాపోయింది; జిల్లాకు ఒక పెద్దట్రస్టు వ్యయోజనాలను పొందే అదృష్టం లేకుండాపోయింది. సుబ్బారెడ్డిగారు అనుకొనిచేయలేకుండాపోయింది ఎందరకటి, మెడికల్‌కాలేజి యింకొరటి.

సుబ్బారెడ్డి రాజకీయాలలో తలదూర్చని వ్యక్తి. అన్ని పార్టీలవారితో, అన్ని వర్గాలవారితో మెలకువగా వర్తిస్తూ అందరికీ మిత్రుడుగానే వుంటూ వెళ్ళిపోయాడు. అయన మరణానికి వారుపీరుఅనికాకుండా అందరూ విచారించివుంటారు.

కానల్యమ్మ కాలేజి, హాస్పిటల్ భవనాలకు తాను దానమిచ్చి కంట్రాక్టులు కానీ తీసుకొని తాను దానమిచ్చినంత ఆదాయం పొంది, వూరక పేరు సంపాదించుకొనేందుకు యత్నించాడు సుబ్బారెడ్డి అనే విమర్శలు వచ్చాయి. అది చాల పొరపాటు. ఆ విషయం సుబ్బారెడ్డిగారు నాతో ఎన్నో పర్యాయాలు అంటుండేవాడు. ఈ దినాళ్ళలో ఇతర పీకంట్రాక్టరు అయినా శాశ్వతమైన ఈ భవనాలను అందరగా కట్టారనే భయంచేతనే తానే తీసుకుని గట్టిగా తన అభిరుచులకు తగినట్లుగా నిర్మించదిలదానని, అందులో వచ్చేఆదాయంతో హాస్పిటల్‌వద్ద నత్రం కట్టించాలనే గాఢనంకల్పంకలదని చెప్పేవాడు. ఇలాంటివనులు పీ ఇతర కంట్రాక్టరు చేసినా పిదో కొంతలాభం వుంటుందికదా! ఆలాభాన్ని వారు తీసుకోవడమేకాని, తిల్లాలో వ్రజోపయోగ కార్యాలకు వినియోగమయ్యే అవకాశం లేదుగదా! నీవు సంపాదించేలాభం ఈ కార్యానికే వినియోగిస్తున్నావుగదా! కాబట్టి నీవు కంట్రాక్టును తీసుకొన్నదాన్నిగూర్చి ఇతరులు మరొకలా అనుకొనుటకు వీలులేదు. హాస్పిటల్ ప్రారంభోత్సవ సమయంలో ఈ విషయాన్ని నేను వ్యక్తులకుచెప్పి నీకు తృప్తి కల్గిస్తాను–అని నేను సుబ్బారెడ్డిగారికి చెప్పేవాణ్ణి. కాని ఇచ్చినమాటని నేను నెరవేర్చుకోవడం చూచేఅవకాశం లేకుండా పోయాడే అనే కొరత నాలోవుంది. అయనకు అకీర్తి దక్కేయోగం లేకుండా పోయింది; జిల్లాకు ఒక పెద్దట్రస్టు వ్యయోజనాలను పొందే అదృష్టం లేకుండా ప



దొడ్డ సుబ్బా రెడ్డి – ప్రభుత్వము కల్సి నెల్లూరుకిచ్చిన 'న్యూ ఇయర్ గిఫ్ట్' ఈ ఆస్పత్రి

...ఎంతేనటికి తన వారిని వెర్వించే వ్యవహారం ఎట్టివ్‌మెంట్‌కోసం రమ్మన్నప్పుడు ఆయన దొడ్డ సుబ్బారెడ్డి గారి ఊరు కొదూరు వద్దకోవాలి, దాన్ని పెరువుల్లు కొర్తిరిడ్డిగా కర్తించాలని మాస్తున్నాం'– అన్నారు ఆయన.

మంత్రిగారు యాహళంతి బలేట్ల పూర్తయింది. ఆయన్న మాటలకు పిపాలి వినవద్దాల్ ప్రశ్నించి చెన్నకక్కర్లేదు. అవల మన రాజకీయనాయకుల చెప్పే మాటలకు, చేసేపనులకు మళ్ళనన్న అగాధం పిపాలిది మనకు తెలియనిది కాదు.

ఇందాక విషయం– ఆస్పత్రు దొడ్డ వెర్వించడం– 32 లక్షలు ఖరవాలమిద తోడుతే పిదువన్నంది అందుకనే యాపారు రమ్మన్నప్పట్టుకో వట్టుకోవాలి, దాన్ని పెరువుల్లు కొర్తిరిడ్డిగా కర్తించాలని మాస్తున్నాం'– అన్నారు ఆయన.

మంత్రిగారు యాహళంతి బలేట్ల పూర్తయింది. ఆయన్న మాటలకు పిపాలి వినవద్దాల్ ప్రశ్నించి చెన్నకక్కర్లేదు. అవల మన రాజకీయనాయకుల చెప్పే మాటలకు, చేసేపనులకు మళ్ళనన్న అగాధం పిపాలిది మనకు తెలియనిది కాదు.

ఇందాక విషయం– ఆస్పత్రు దొడ్డ వెర్వించడం– 32 లక్షలు ఖరవాలమిద తోడుతే పిదువన్నంది అందుకనే యాపారు రమ్మన్నప్పట్టుకో వట్టుకోవాలి, దాన్ని పెరువుల్లు కొర్తిరిడ్డిగా కర్తించాలని మాస్తున్నాం'– అన్నారు ఆయన.



హాస్పిటల్ ప్రారంభోత్సవసభ సమావేశ సభలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు, భవననిర్మాత శ్రీ దొడ్డ శేషారెడ్డిని పిలిచి, లోలో తీయించుకున్నారు. ఎడమనుండి కుడికి వరుసగా: గుమ్మనూరి రామచంద్రారెడ్డి, మైసూరు ముఖ్యమంత్రి వీరేంద్రపాటిల్, దొడ్డ శేషారెడ్డి, బ్రహ్మానందరెడ్డి, ఆరోగ్యమంత్రి ఖాజీహుం ఆలిఖాన్, భవనాలమంత్రి కె. వి. నరసింహారావు, మెడికల్ సర్వీసెస్ డైరెక్టరు భానుమూర్తి. గోడమీదున్నవారిలో భవనదాత స్వర్గీయ దొడ్డ సుబ్బారెడ్డిగారిది. తొలి వాలుగో ఆంధ్రుండుకుడు, హాస్పిటల్ ప్రారంభోత్సవ సమయంలోనే బ్రహ్మానందరెడ్డిగారికే అందజేసిన బిడ్డ.

సుబ్బారెడ్డిగారిది 8 లక్షలతో కల్సుకని యీ హాస్పిటల్ అయ్యేమొత్తం 22లక్షల రూపాయలని, భవనాలు పూరాని 18 లక్షలఖర్చుపుతుందని, తక్కినది హాస్పిటల్ పరికరాలకు వచ్చేకంటుకిందని అన్నారు. జాగావేయాలి. ఖర్చు మొత్తంలో 32 లక్షలయింది! ఈ 32 లక్షలా భవన మహత్యమే నని తోచింది, హాస్పిటల్‌కు కావల్సిన పరికరాలు, ఎట్సెటెరాలకు చెప్పే చిగురాకు పంచదార

లిస్టరు మాడల్ 6 H. P.
పెట్టర్ మాడల్ 5 H. P.
(Government approved)
బుష్, బాల్‌బేరింగు, ఇంజన్లు,
పంపుసెట్లు, ఎలక్ట్రిక్ మోటార్లు
పంపు సెట్లు మొదలగువాటికి
భవానీ
ఇండస్ట్రియల్
కార్పొరేషన్
రంగనాయకులపేట,
నెల్లూరు.

కాళహస్తి డి॥ ము॥ కోర్టులో
E. P. No. 72 of 1968.
S. C. No. 135 of 1967.

పి. పెంచలనాయుడు—వాది-డి. హో.
వెయ్యాల బతెమ్మవగైరా—ప్రతివాదులు.

పై నెంబరు డిక్రీకాకికి ప్రతివాదు లా॥ షెడ్యూలు స్థిరాస్తిని 20-1-1969 తేదిన పగలు 11 గంటల నుండి పై కోర్టువారి యెదుట యాలం జరుపబడును. కావలసిన వారు వేలములో పాడవచ్చును.

షెడ్యూలు:—

చిత్తూరు జిల్లా, కాళహస్తి తాలూకా, తిమ్మవరం మజరా, పాతగుంట గ్రామ పొలంలో ప్రతివాదుల స్థిరాస్తి వివరం:—(1) పట్టా నెం. 5/62 రు, సర్వే నెం. 9/18 రు నంబరు యకరం 0-42 టు, 0.170 హెక్టార్లు: [తూ] పంటకాల్వ [ద] తిమ్మవరం గ్రామ నత్తం [ప] పొలంపోయిన చిన్నయ్య నేల [ఉ] బొమ్మల చినఅంకయ్య, పిగూరు వెంకటశేషయ్య నేల.

No Encumberences.

—పాగాల భద్రారెడ్డి-అడ్వొకేటు.

అలూరు డి॥ ము॥ కోర్టులో
E. P. No. 12 of 1966.
O. S. 155 of 61. (B. D. M. C.)

రుణా. రామచంద్రప్ప —డిక్రీహోల్డరు.
పీకమాసి రామన్న— జెడ్జిమెంటు డెట్టరు.

యాలం నోటీసు:—

యిందువల్ల యావన్మందికి తెలియపర చడం ఏమనగా:— ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పైకోర్టువారు తమకోర్టు ఆవరణలో 8-1-69 తేదిన పగలు 11 గం॥ నుండి, సా॥ 5 గంటల వరకు బహిరంగముగా వేలం వేయుదురు. కావలసిన వారువచ్చి కోర్టువారి నిబంధనలకు లోబడి నవాలు చేయవచ్చును.

షెడ్యూలు:—

కర్నూలు డి॥ ఆలూరు సం॥ రి॥ డి॥ కు చెందిన ఆలూరు తా॥ బెల్డో లా గ్రామము పంచాయతీలోవుండే ఉత్తర తలవాకిలిగల ఇంటికి చెక్కుబంది:-[తూ] కుంటి గంగమ్మ యిల్లు [ప] కొన్నారమ్మగారి రంగయ్య యిల్లు [ఉ] రస్తా [ద] నందు మరియు కొనంకి పెద్దలక్ష్మణ యిల్లు.

—జి. నరసింహులు, అడ్వొకేటు.

నెల్లూరు సబ్ కోర్టులో
E. A. 309 of 68. O. S. 20 of 55.

అత్తివల్లి మల్లారెడ్డి వగైరా — పిటిషనర్లు.
(1) మాగుంట కాంతమ్మ వగైరా
... —రెస్పాండెంట్లు.
(2) మాగుంట వసమ్మకు తెలియ చేయడ మేమనగా:—

పై పిటిషను నీకు నోటీసు నిమిత్తము 4-1-1969 తేదికి వాయిదా వున్నది. నీ అభ్యంతరములు తెలుపుకునేది.

—వారాది కల్యాణసుందరం,
పిటిషనర్ల ప్లీడరు.

పెద్దాస్పత్రి తొలిదాత వెంకటగిరిరాజా- బహుశా తొలిమందులదొంగ సుబ్బారెడ్డి?

(11 వ పేజీ తరువ)

1825 నాటికే ఏర్పడివున్న యీ అన్పత్రి కేవలం జైలర్లకే పరిమితమై వుండిందో లేక మామూలు పౌరులకు కూడా శాస్త్రోక్తంగా సేవచేస్తుండిందో లేదో తెలియదు.

ఈ గొడవ వదిలేసి, 1844 లో ప్రారంభమైన అనాటి మన పెద్దాసుపత్రి (అప్పటి 'నెల్లూరు సివిల్ డిస్పెన్సరీ') వ్యవహారమేమిటో కాస్త తెలుసుకుందాం:

'The Nellore civil dispensary is a well- built substantial house. A surgery with an operating theatre at the back and two pauper wards one for males and one for females containing respectively 14 and 6 iron cots with boards. The left wing is a police hospital with 12 beds...'

—ఇదీ 1870 నాటికి నెల్లూరు పెద్దాసుపత్రిపరిస్థితి. ఒక సర్జరీ (చికిత్సాలయం), వెనక ఆపరేషన్ థియేటరు, రెండు మామూలు వార్డులు—మగవాళ్ళకు ఒకటి, యిందులో 14; ఆడవాళ్ళకు యింకొకటి, యిందులో 6 పడకలూ మొత్తం 20 పడకలు; ఎడంవైపు విభాగంలో ప్రత్యేకంగా పోలీస్ ఆస్పత్రిలో 12 పడకలూ వుండేవి.


ఇట్లా 1844 లో అప్పటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని బహుశా అప్పటి ఇంగ్లీషు కలెక్టర్ల అభిమాయిషీలో ప్రారంభింపబడి, 1850 లో పునర్నిర్మింపబడిన యీ నెల్లూరు పెద్దాసుపత్రి, 1871 ప్రాంతంలో నెల్లూరు మున్సిపాల్టీ అధ్వర్యంలోకివచ్చి నిర్వహింపబడుతూ, మళ్ళీ 1920 ప్రాంతంలో ప్రభుత్వ అధ్వర్యంలోకివచ్చి, 1930 దాకా ఆ భవనవసతి సరిపోయిందనుకుంటే; మధ్యలో చాలా చేర్పులు, మార్పులు జరిగినా దాదాపు 40 ఏళ్ళపాటు ఆ నికృష్టమైన ఆవరణంలోనే అరణ్యవాసంచేసిన పెద్దాసుపత్రికి, దొడ్ల సుబ్బారెడ్డిగారిచే పుణ్యం కట్టుకోబడి యీ 1968 సంవత్సరం ఆఖరుకి అట్టహాసమైన యీ నవ్యభవ్యభవన ప్రాకట్యానికి నోచుకున్నది.

చరిత్రకారులుగా మనం ఇక్కడ ప్రత్యేకించి పరిశీలించవల్సిన కొన్ని ముఖ్యాంశాలు లేకపోలేదు. 1844 నుండి 1870 దాకా యీ అస్పత్రి ఎట్లా నిర్వహింపబడుతుండేది? ఎవరి అధ్వర్యంలో నడుపబడుతుండేది? దీని నిర్వహణకు అవుతుండిన వ్యయం ఎక్కడనుండి సమకూర్చబడుతుండేది? ఆ తొలి సంవత్సరాల్లో ఏయే డాక్టర్లు యీ అస్పత్రిలో పనిచేశారు? ఎక్కువగా ఏయేరకాల వ్యాధిపీడితులు చికిత్సకోసం వస్తుండేవారు? ఏయేరకాల మందులువాడుతూ ఏయేవిధాల చికిత్స చేస్తుండేవారు?— అనేవి పరిశీలించవల్సిన కొన్ని ముఖ్యవిషయాలు.

సత్తాకలిగిన చరిత్రకారుడు రంగంలోకి దిగి పాతవంగతులన్నీ పైకిలోదాల్చేకానీ యిందులో వాస్తవ్య విషయంమీదనే వాస్తవ్య అనక్తికరమైన వ్యాసం వ్రాయతగినంత సమాచారం వుంటుందని నా విశ్వాసం.

1844 లో ప్రారంభింపబడిన యీ ఆస్పత్రికి ద్రవ్యాదులు ఎట్లా సమకూర్చబడుతుండేవో చూస్తే—"The civil dispensary is supported by the munificient monthly subscriptions of rupees 150 given by the Rajah of Venkatagiri. The institution has also a small invested endowment, which is being annually increased by subscriptions and donations. It is proposed to devote the annual interest of this endowment to the establishment of taluq dispensaries and the education of native doctors. As the Rajah of Venkatagiri has taken the sole support of the Nellore dispensary upon himself, the funds are thus available for extending the benefits of medical Science throughout the district. The civil dispensary and hospital were built in 1850 by public subscriptions and government grant..."

—అనే వాక్యాలు 'డిస్ట్రిక్ట్ నెల్లూరు మాన్యువల్' లో కనపడ్తాయి. అంటే, యీ పెద్దాసుపత్రి ప్రారంభించిన తొలిరోజుల్లో, ఆ ఆస్పత్రి నిర్వహణకయ్యే ఖర్చుక్రింద అప్పటి వెంకటగిరి రాజాగారు నెలకు 150 రూపాయల చొప్పున విరాళరూపంలో యిస్తుండేవారట. ఇట్లా ఎన్నేళ్ల యిచ్చారో తెలియదు. బహుశా 1870 దాకా యిస్తూవచ్చారో లేదో స్పష్టంగా తెలియదు.



జన్నవాడలో 2 లక్షల రూపాయల ఖర్చుతో నిర్మింప తలపెట్టిన 20 గదుల ధర్మశాలకు శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు శంకుస్థాపన చేశారు. శ్రీ రామచంద్రారెడ్డి దంపతులు, ధర్మశాల కమిటీ అధ్యక్షులు శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డి, దేవాలయ మేనేజింగ్‌ట్రస్టీ శ్రీ గుర్రం వెంకటసుబ్బారామయ్య, దొడ్ల లక్ష్మీనరసారెడ్డి ప్రభృతులు చిత్రంలో వున్నవారిలోకలరు.

ఏమైనా ఆ రోజుల్లో నెలకు 150 రూపాయలంటే, యిప్పట్లో కనీసం ఎట్లలేదన్నా 2 వేల రూపాయలంత విలువ వుంటుంది కదా. ఇదిగాక యీ సంస్థకు ప్రత్యేకంగా వౌక 'ధర్మనిధి' కూడా వుండిందట. ఆ 'ధర్మనిధి' లో ఎంతవుండిందో తెలియదు ప్రతి సంవత్సర సంవత్సరమూ చందాలు, విరాళాలరూపంలో కొంత వసూలుచేసి యీ ధర్మనిధికి జమచేయబడుతూ వుండేదటకూడా. బహుశా 1870 దాకా వెంకటగిరి రాజా యీ నెల్లూరు అస్పత్రి నిర్వహణకు నెలనెలా 150 రూపాయల చొప్పున విరాళం యిస్తూవున్నట్లనుకుంటే- 1844 నుంచి 1870 దాకా ఆ 25 ఏళ్ళకుకల్సి నెలకు 150 రూపాయల వంతునంటే, సంవత్సరానికి 1800 రూపాయలు, 25 సంవత్సరాలకుకల్సి అప్పటి వెంకటగిరిరాజాగారిచ్చిన మొత్తం విరాళం 45 వేల రూపాయలు వుండొచ్చునని లెక్క వేసుకోవచ్చు. ఆ రోజుల్లో 45 వేలంటే, యీ రోజుల్లో 4½ లక్షలన్నమాటేకదా.

అంటే ఈ అస్పత్రికి తొలి పెద్దదాత అప్పటి వెంకటగిరిరాజాగారని తేలింది. 1850 లో ఈ అస్పత్రి భవనాలను మళ్ళీ నూతనంగా కట్టినప్పుడు సేకరించబడిన విరాళాలు, చందాలలో యింకా ఎవరెవరు ఎంతెంత యిచ్చారో, సామాన్యులనుండి కూడా ఏమైనా రాబట్టారో, ప్రభుత్వమెంత గ్రాంటిచ్చిందో వివరాలు సేకరించవల్సి వుంది.

బహుశా ఈనాటి విశాలమెంతటి అస్పత్రికి ప్రారంభంలోవుండి, దరిమిలా సంవత్సర సంవత్సరమూ చందాలరూపంలో సేకరించబడి ఎక్కువవుతూ వచ్చిన ధర్మనిధి మీదవచ్చే వడ్డీ-రాబడితో తాలూకా ఆస్పత్రులు ప్రారంభించేదానికీ, స్థానికులకు వైద్యంలో శిక్షణయిచ్చేందుకు వినియోగించాలని కొంతకాలం తర్వాత నిర్ణయం తీసుకోబడినట్లున్నది. కేవలం నిర్ణయం తీసుకోవడమేకాదు, దాని ప్రకారంగా వరసగా కొన్నేళ్ళు కొందరు స్థానికులకు వైద్యంలో శిక్షణయిచ్చి, మెడికల్ తరగతులు నడిపి, డాక్టర్లుగా తరిఫీదు చేసినట్లున్నారు. ఇట్లా యీ నెల్లూరు పెద్దాస్పత్రిలో యివ్వబడిన శిక్షణక్రింద తొలిబృందంలో డాక్టరుగా తయారైనవారిలో నేటి నెల్లూరు కురువృద్ధ డాక్టరు శ్రీ రఘునాథసింగ్‌గారి పెదనాయన కాలేలు వొకరు న్నట్లుగుర్తు.

1870 నాటికి కేవలం నెల్లూరులో యీ పెద్దాసుపత్రికాకుండా దీనికిఅనుబంధంగా మరో 'బ్రాంచి డిస్పెన్సరీ'కూడా కలెక్టర్ కచ్చేరి కాంపౌండులో ఏర్పడివున్నది. పెద్దాసుపత్రి జిల్లా సర్జన్‌గారి నిర్వహణ క్రిందనూ, యీ బ్రాంచి డిస్పెన్సరీ అసిస్టెంట్ సర్జన్ నిర్వహణ క్రిందనూ వుండినట్లు తెలుస్తున్నది.

ఇక ఆ తొలిదినాల్లో యీ అస్పత్రిలో ఎవరెవరు డాక్టర్లుగా వుంటూ వచ్చారు, వాళ్ళ జీతబత్తేలెంతంత, వాళ్ళు ఏయే మందులు రోగులకు వాడుతుండేవారు-అనే విషయాలు కుతూహలాన్ని రేకెత్తించేవిగానే వుంటాయి.

నెల్లూర్లో అప్పుడు పోలీస్ రిజర్వు ఇన్స్పెక్టరుగా పనిచేసిన సైరెల్ గారి గ్రంథంలోనుంచి సంకలనంచేసి 'జమీన్ రైతు'లో ధారావాహికగా ప్రచురిస్తుండిన "నూరేళ్లనాటి నెల్లూరు విషయాలు"లో యీ పెద్దాసుపత్రికి జిల్లా సర్జన్‌గా వుంటుండిన 'డాక్టర్ హంటర్ ఆడమ్స్' అనే ఆయనన్నుగూర్చిన ప్రస్తావనలు కొన్ని లేకపోలేదు. ఈ ఆడమ్స్‌గారు నెల్లూరు అస్పత్రికి జిల్లానర్జన్‌గా 1844 సంవత్సరం నుండీ వుండినారో లేక సైరెల్ గారు పేర్కొన్న సంఘటనలకు సమకాలికంగా 1860-66 సంవత్సరాల్లోనే వుండినారో తెలియదు.

ఈ హాస్పిటల్‌కు సంబంధించిన అడ్మినిస్ట్రేషన్‌గూర్చి, యీ హాస్పిటల్లో వుండిన మందులు దుర్వినియోగంగూర్చీ సైరెల్ పేర్కొన్న వొక చిన్న క్రిమినల్ కేసు కొంత వెలుగును ప్రసరింపచేస్తున్నది.

ఆకేసు కథనం చూడండి—

ఆ రోజుల్లో నెల్లూరు పెద్దాసుపత్రిలో ప్యూన్‌గా వుండిన సుబ్బారెడ్డి అనే అతనికి గొర్రెలకాపరిగా వుండిన వొక యువతితో రహస్య సంబంధం వుండేదట. ఆ గొర్రెల కాపరి అమ్మాయి వొక్క ఆ హాస్పిటల్ ప్యూన్ సుబ్బారెడ్డితో నే గాకుండా సుబ్బయ్యఅనే యింకో బంగారపు పనిచేసుకునే విశ్వబ్రాహ్మణ యువకుడితో కూడా రహస్య ప్రేమాయణం సాగిస్తూ వుండేదట.

మధ్యలో ఏం మనస్పర్థలొచ్చాయో ఏమోగాని, ఆ హాస్పిటల్ ప్యూను సుబ్బారెడ్డి వొకరోజు సాయంత్రం ఆ అమ్మాయి దగ్గరికెళ్ళి ప్రేమగా కొన్ని రొట్టెలిచ్చి వచ్చాడు. ఆ రొట్టెలు తినేసి ఆ అమ్మాయీ, ఆ అమ్మాయి సోదరుడూ నిలువునా చచ్చారు. ఈ కథ యింతటితోనే ముగిస్తే మనం యీ సందర్భంలో యీ ప్రస్తావన చేసుకోవల్సిన అవసరముండేదికాదు.

అప్పటి కలెక్టరు బ్రైక్స్‌గారు ఈ యువతీ యువకుల శవాలను తన స్వంతకళ్ళతో చూడడం తనే స్వయంగా పోలీస్ సూపరింటెండెంట్ ఆఫీసుకువచ్చి రిపోర్టుచేసి దర్యాప్తుచేయమని కోరడం; అందుమీదట సైరెల్ గారు పోలీస్ దర్యాప్తుచేయడం జరగ్గా వెల్లడైనసంగతులే మనమిక్కడ గమనించవల్సినవి.

విషపదార్థం కలపబడిన ఆ రొట్టెల్ని తిన్నందువల్లనే వాళ్ళిద్దరూ మరణించివుండవచ్చుననుకున్న సైరెల్, వాళ్ళు తినగా మిగిలిపోయిన ఆ రొట్టెముక్కల్ని, శవాలను జిల్లా సర్జన్‌గారి వైద్యపరీక్షకు పంపడం, పోస్టుమార్టెమ్‌లో ఆర్సెనిక్ (పాషాణం) కల్పిన ఆహారం తిన్నందువల్లనే ఆ చావులు సంభవించాయన్నాడు జిల్లా సర్జన్.

ఆ అమ్మాయి ప్రేమికుడైన హాస్పిటల్ ప్యూన్ సుబ్బారెడ్డి ఇంటిని సైరెల్ సోదా చేయగా బండారం బయటపడిపోయింది. హాస్పిటల్‌నుండి యింటికి దొంగతనంగా తెచ్చిపెట్టుకున్న కట్టలకట్టల మందులు కనపడ్డాయి. అందులో యీ ఆర్సెనిక్ కూడా కొంతవుండిందట. ఇంకేం, దొంగ దొరికిపోయాడు.

సైరెల్‌గారు సుబ్బారెడ్డిపై ఛార్జిషీటు దాఖలుచేసి కేసుపెట్టడం, తర్వాత సబ్-మాజిస్ట్రేటు లోపాయికారీతనంతో కేసు కొట్టివేయబడడం, ఆ తర్వాత ఆ సబ్ మాజిస్ట్రేటు డిస్మిస్ చేయబడడం అదంతా వేరేకథ అనుకోండి.

ఇక్కడ మనం గమనించవల్సింది- ఇప్పుడేకాకుండా ఆ రోజుల్లోనుండే హాస్పిటలు మందులు దొంగతనంగా యిళ్ళకు చేరవేసుకొని అమ్ముకోడం అనే జాడ్యం వుండిందంటే ఆశ్చర్యపడాల్సిన విషయమే!

ఈ నూరేళ్లనాటి అస్పత్రిచరిత్ర కథనం యిప్పటికే చాటభారతమంత అయింది- ఇంకా మనం పరిశీలించవల్సిన విషయాలు బోలెడన్ని వున్నాయి. అవన్నీకూడా మరువారం చర్చించుకుందాం. ఇక్కడితో నశేషం అంటున్నాను.

శ్రీ సుబ్బారెడ్డి

(7 వ పేజీతరువ)

తున్నది? ఒక్క హాస్పిటల్‌లోనైనా తగిన ప్రసూతి సౌకర్యాలు కల్గించి, ప్రజల్లో విశ్వాసం కల్గించి, అభివృద్ధి చేయవలసిన అవసరంలేదా?

అదేవిధంగా అంగవికలురైన పిల్లలకు విశాఖపట్టణంలోతప్ప ఆంధ్ర రాయలసీమలలో ఒక్క అస్పత్రిలేదు. గ్రుడ్డి-మూగ-చెవిటివారికి ప్రత్యేకంగా మనజిల్లాలో ఒక్క ఆశ్రయమూలేదు. కాబట్టి యింత పెద్ద హాస్పిటల్ భవనంవున్న నెల్లూరులో పై సౌకర్యాలనుకూడా కల్గించడముచితం.

పాత కొత్త భవనాలు

(6 వ పేజీ తరువాయి)

నేమోనని పిస్తుంది. ఆ వేళా దు మొన్న హాస్పిటల్ ప్రారంభోత్సవసభ జరిగిన 'సెమినార్' హాలు, లైబ్రరీ హాలు వంటివికూడా రోగులకు వుపయోగించుకో వచ్చు. ఈ రెండు హాలుల్లో నే యాభై పడకల న్నా పడతాయేమోననిపిస్తుంది. అసలు ఇప్పుడు వుద్దేశించిన 250 మంది రోగులకే పూర్తిగా మంచాలు లేవు. పాత ఆస్పత్రిలో అయితే, మురికి కాల్వల గట్టునకూడా రోగులు పండబెట్ట బడుతుండినారనుకోండి! వంద సంవత్స రాల కీటకంగల ఆ ఆస్పత్రిలో వెతికి చేర్చితే, క్రొత్త భవనంలోకి తీసుకరాతగిన మంచాలు 50 లేవాయట ఇంత పెద్ద భవ నానికి ప్రారంభోత్సవమంటూ ఏర్పాటు చేసి, ముఖ్యమంత్రులకు-మంత్రులకు వుత్త గదులు చూపడం వెలితిగావుంటుందని కాబోలు, భవన నిర్మాత దొడ్ల శేషారెడ్డి గారే 15 వేల రూపాయలతో 150 క్రొత్త మంచాలు చేయించి యిచ్చినట్లున్నారు. ఇక వాటికి పడకలు గిడకలు కావాలంటే ఇంకెవరినైనా ఆశ్రయించవలసి వుంటుం దేమో! పాత టెంకాయపీసు పరుపుల్లో తేళ్ళు పాములు, ఎలుకలు వంటికొక్కులు వున్నావుంటాయి! అంత అబిందరనికాదు కాని, ఆ పడకలు అంత ముదనష్టంగా వుంటాయి!

క్రొత్త ఆస్పత్రిలో జనరల్ వార్డులు క్రింద 4, పైన 4 వున్నాయి. ఇందులో మొత్తం 174 పడకలుంటాయి; అంటే రోగులుంటారు. అట్లనే ఒక్కోదానిలో మూడేసి పడకలుగల స్పెషల్ రూములు క్రింద 6, పైన 6 వున్నాయి; అంటే స్పెషల్ పడకలు 36 అన్నమాట. ఇవికాక క్రింద 8, పైన 8 స్పెషల్ సింగిల్ రూము లున్నాయి. అంటే ఒక్కొక పడకలవి అన్నమాట. మూడేసిపడకలున్న స్పెషల్ రూములుకాని, ఒక్కోపడకగల స్పెషల్ సింగిల్ రూములుకాని అద్దెకీసుకునేవి. అద్దె తీసుకున్నా పరవాలేదు; అధునాతనంగా, ఆహ్లాదకరంగా, అందంగా వున్నాయి. ఫ్యానులు, బాత్ రూములు, ఇతర సౌక ర్యాలు కలిగి ఆకర్షణీయంగా వున్నాయి. ఈ రూములు, ముఖ్యంగా సింగిల్ రూములు చూస్తే, ఆస్పత్రిలో వున్నామనే భావం కలుగదు. ఏదో విలాసవంతమైన హోటల్‌లో వున్నామనిపిస్తుంది. పాత ఆస్పత్రిలోకూడా రెండు స్పెషల్ రూము లుండినాయి-18 వ శతాబ్దంనాటివి! హాస్పి టల్‌లో నిపుణులైన డాక్టర్లుంటే, సంప న్నులు కూడా మద్రాసు గిద్యాసులకు పోవలసిన అవసరముండదు.

ఆపరేషన్ థియేటర్లు క్రిందరెండు, పైన రెండూ వున్నాయి. నాలుగూ పూర్తిగా ఎయిర్ కండిషన్ చేయబడినాయి. రెండు లేబరేటరీలున్నాయి ఒకటి జిల్లా లేబరేటరీ, ఇంకొకటి హాస్పిటల్ లేబరేటరీ. సూపరింటెండెంటుకు, డాక్టర్లకు, నర్సు లకుకూడా కూర్చోడానికి ప్రత్యేక గదు లున్నాయి. కారిడర్లు (తెలుగులో నడవ లంటారు) బ్రహ్మాండంగా వున్నాయి. ఒక్కోటి చూపు అందనంతదూరంవుంది. పై అంతస్తులో మొజాయిక్ ఫ్లోరింగ్ వేసే వరకు, మామూలు రూములేకాదు, ఈ కారిడర్లు నీడలుతేలతూ అందానికి నిలువు టద్దం పట్టినట్లుగా వున్నాయి.

గోడలన్నీ చిత్రవర్ణాల స్నోసెమ్‌లతో అలంకృతమైనాయి. తలుపులన్నీ ఫ్లష్‌డోర్లే. ఫ్లష్‌డోర్లంటే పల్లెటూరి సామాన్యులకు కొత్తగానే వుంటుందికాని, ఆధునిక గృహ వరికరాల్లో అవి వొకటి; ఒకే చదునుగా, నిగనిగమంటూ వుంటాయి. కిటికీలన్నీ వెల్డింగ్ డిజైన్లతో బిగించబడ్డాయి. పైన అవుట్ లైట్లు అమర్చబడ్డాయి.

ఇక ఒక్క విద్యుచ్ఛక్తికే 3 లక్షల 12 వేల రూపాయలైందట. దాదాపు 900 లైట్లు వున్నట్లున్నాయి ఈ లైట్లన్నీ వెలి గించబడినప్పుడు భూమికి దిగివచ్చిన వైకుంఠమే అనిపిస్తుంది. లైబ్రరీహాలులో లైట్లున్నాయి- ఒక్కో అడుగుకు ఒక్కో ట్యూబులైటు! ఆ హాలులోనే వంద వుంటాయి. ఎంత లైబ్రరీహాలైతేమాత్రం, ఎంత చూపుతక్కువవారు చదువుకోవలసి వచ్చేమాత్రం అన్ని లైట్లెందుకో మరి! ఇప్పుడు అందులో పెట్టడానికి లైబ్రరీ అంటూ ఏమీ వుండదనుకుంటాము.

మొత్తానికి ఇలాంటి హాస్పిటల్ భవనం, అందంలో- ఆకర్షణలో, రాష్ట్రంలోనే లేదంటున్నారు. స్త్రీల కళాశాలవస్తే, అదీ అపూర్వమైన భవనమే. ఇదీ ప్రత్యేకంగా చెప్పుకోదగిన దే. రెండూ నెల్లూరుకు గర్వ కారణాలు; స్వర్గీయ దొడ్ల సుబ్బారెడ్డి వదాన్యతకు, కళాభిరుచికి, కార్యసాఫల్యానికి కనపడే సాక్ష్యాలు; వారిఆత్మకు శాంతినికల్గించే చిహ్నాలు.

అంతా బాగుంది. ఇంత బ్రహ్మాండమైన భవనానికి, అంత విశాలమైన స్థలానికి ప్రహరీ గోడలేదు. అది లేకపోవడంవల్ల ఆ భవనం అందమూ పోతున్నది, హంగూ పోతున్నది, రక్షణఅనేది అసలేవుండదు. 30 లక్షలు యిచ్చిన వ్యక్తిత్వం ఆ కాస్త కూడా పూర్తిచేస్తే పుణ్యముంటుంది.

—

ఆస్పత్రి చరిత్ర

(5 వ పేజీ తరువాయి)

ఈసందర్భంలో, యీ ఆస్పత్రియొక్క ఉద్యోగులకు- అన్నితరగతులవారికి- ఒక చిన్న సలహాను అందించుట అప్రస్తుతము కానేరదని భావించుచున్నాను: ఈ భవ నము ఎంత శోభాయమానముగానున్నదో మనమందరము చూచుచున్నాము. దీనిని అన్నివేళలయందు పరిశుభ్రముగాను, అందముగాను వుంచుట మన అందరి విధి అయివున్నది. ఇట్లుచేయుట ఏ ఒక్కరి ప్రయత్నమువల్లను సాధ్యము కాదు. అందరు, అన్నితరగతుల ఉద్యోగులు (డాక్టర్లు, నర్సులు, నాలుగవశ్రేణికి చెం గిన ఉద్యోగులు, కార్యాలయోద్యోగులు) ఎవరికి చెందిన విభాగములను వారు శ్రద్ధతో ఎప్పటికప్పుడుస్వగృహముమాదిరి శుభ్రముగా నుండునట్లు చూచినయెడల- ఈభవంతిని చూడవచ్చిన పెద్ద-యొక్క మెచ్చుకహించుటకు తోడ్పడినవారగుదురు.

నెల్లూరు పౌరులుకూడా యిందులో ముఖ్యపాత్ర వహించవలసి వున్నదని చెప్పుటలో అతిశయోక్తి లేదు: రోగులను చూడవచ్చినవారు, నియమితమైన వేళల లోనే, నియమిత సంఖ్యలో వచ్చుట ఎంతో అవసరము.

ఇతర దేశములలో 12 సంవత్సరము లకు లోబడిన పిల్లలు రోగులను చూడ వచ్చుటకు అనుమతింపబడరు. ఇది వారి ఆరోగ్యభద్రతదృష్ట్యా- రోగుల ప్రశాంతత దృష్ట్యాకూడా గమనీయము.

నేను మనవిచేయదలచిన చివరి విష యము- చిన్న విషయముమాత్రముకాదు- ఏమనగా: ఇక్కడకువచ్చు రోగులందరు వారివారి రోగములు త్వరగ నిర్మూలనము కాగలవను గట్టి నమ్మకముతో వచ్చు చుందురుగదా! వారిని ఆరోగ్యవంతులుగా చేయుటలో, నా సహచరులందరు, కృషి చేసి రోగపీడిత వ్యక్తులయొక్క అదరాభిమానములను పొందుటలో మహో న్నత ప్రమాణమును సాధించగలరని ఆశించుచూ- ఆ ఆశయసాధనకు, ఈ చికిత్సాకేంద్రము అచిరకాలములోనే మహోన్నతమై వెలుగొందుటకు, తగిన సమర్థతను యిచ్చి సర్వశక్తి సమన్వితు డగు భగవానుడు ఆశీర్వదించుగాక యని ప్రార్థించుచున్నాము. —జై హింద్.

—

నూరేళ్ల నాటి నెల్లూరు సంగతులు

(6 వ పేజీతరువాయి)

బడిన 'నెల్లూరు మాన్యువల్' అనే చరిత్ర గ్రంథంలో- A Municipal Commission was established in Nellore in 1866- అనివుంది. బహుశా 1865 లో ప్రవేశ పెట్టబడిన మద్రాసు టౌన్స్‌ఇంప్రూవ్ మెంట్ ఆక్టునుబట్టి నెల్లూరులో యీ మున్సి పల్ కమిషన్ అవతరించినట్లున్నది. ఈ మున్సిపల్ కమిషన్‌లో సభ్యులెవరెవరో తెలియదుకాని,యీ కమిషన్ హయాంలో నెల్లూరులో వీధులను ఏర్పర్చడం, సైడుకాల్వలు నిర్మించడం, రోడ్లకు గులక వేయడం, మరుగుదొడ్లు కట్టించడంవంటి పనులుచేశారు. 1870-71 సంవత్సరానికి యీ నెల్లూరు మున్సిపల్ కమిషన్ ఖర్చు 19వేలా 3 వందలా 92 రూపాయలా ఒక్క అణా7పైసలనికూడా పేర్కొనబడింది.అన్ని ఇండ్లకూ నెంబర్లువేసి, అందులో షుమారు 5 వేల ఇండ్లమీద ఇంటిపన్ను విధించారని; ఇంగ్లీషులోను, తెలుగులోను వీధిపేర్లుతెల్పే 130 సైనుబోర్డులు వివిధ వీధులకు తగిల్చారనికూడా పేర్కొనబడింది.

నెల్లూరు మున్సిపాల్టీ మొట్టమొదట 1885 లో స్థాపించబడిందని ఆ అడ్మినిస్ట్రే టివ్ రిపోర్టులో పేర్కొనబడిన దాని అర్థం బహుశా, 1884 లో ప్రవేశ పెట్టబడిన మద్రాసు డిస్ట్రిక్ట్ మున్సిపాల్టీల చట్టాన్ననుసరించి, హెచ్చుఅనధికార ప్రాతినిధ్యంతో ఏర్పడిన 'తొలి' మున్సిపల్‌కౌన్సిల్ అయి వుండవచ్చు.

చూశారా పైన పేర్కొన్న తేదుల్లో ఎంతవార, ఎన్ని తేడాలు కనపడ్తు న్నాయో?

ఇక ఈ మున్సిపాల్టీ గొడవ మానేసి ఆసుపత్రి విషయానికొస్తాం. నెల్లూరు మున్సిపాల్టీ అధ్యాయాన్ని అనడం తప్పే అయినా, మొదట యింతకూ యీ ఆస్పత్రి స్థాపించబడింది 1844 సంవత్సరంలోనే అని అనవల్సివస్తున్నది. బాస్వెల్ మాన్యు వల్‌లో దీని స్థాపన విషయమై సమగ్ర వివరం లేకపోయినా కొన్ని వేర్వేరు శీర్షి కలక్రిందవున్న ప్రస్తావనలనుబట్టి యీ ఆస్పత్రి ప్రారంభమైంది ఆ సంవత్సరం లోనేనని తోస్తున్నది.

"The civil dispensary at Nellore is situated north- west of the town, standing on a piece of ground isolated as it were, being some distance from any bazaar or populated part, facing the south, being bounded on the north by the river pennar. It was rebuilt in 1850 on the site of an old building used for that purpose since 1844- అని వుంది.

దీన్నిబట్టి తొలుత 1844 లో అక్కడ వుండిన వొక పాతబిల్డింగులో ప్రారం భింపబడిన యీ ఆస్పత్రి 1850 లో పున ర్నిర్మించబడిందని వూహించవల్సివున్నది.

అయితే యిక్కడ యింకొక విరకాను లేకపోలేదు. దీనికంటే ముందు నెల్లూ రుకో 'జైలు ఆస్పత్రి' అనేది వొకటి ప్రారంభింపబడినట్లున్నది.

"The jail, together with the hospital, were added in 1825... the jail hospital is calculated to contain 27 patients. A dispensary and surgery are attached to it. The patients in hospital have iron cots, prisoners sleep on raised pyals, coated over with mud and cow dung......"-అని వుంది.

—తరువాయి 10 వ పేజీలో

భూమి అమ్మబడును

సిద్దీపురం కాంగ్రెసుప్లాటులో నాకు వున్న 5 యకరాల మాగాణిభూమి అమ్మ బడును. బాగా పండుతున్నది - నీటివి, రాకపోకలకు - అన్నిసౌకర్యములుకలవు.

గండవరపు హనుమారెడ్డి,
819, రాళ్ళపల్లి రామసుబ్బయ్యవీధి,
నెల్లూరు.

టెంపో (ఆటోరిక్షా) అమ్మబడును

1966 సంవత్సరం ఎండింగు మాడలుగల టెంపో మంచి కండిషన్‌తో అమ్మబడును. ఈ జిల్లా అంతటా తిరుగుటకు పర్మిటు గలదు - 7 సీటరు. వలయువారు:-

ఎ. హరిబాబు,
(పోస్టాఫీసువద్ద)-శింగరాయకొండ.

గూడూరు డి॥ మం॥ కోర్టులో

O. P. No. 17 of 1968.

సమయాల శేషమ్మ —పిటిషనరు.

సమయాల అంకయ్యకు రావలసిన సైకము, వర్కు మెన్సు కాంపెన్‌సేషన్ కమీషనరు, హైద్రాబాదువారి దగ్గర డిపా జిటులో యున్నది. సదరు సమయాల అంకయ్య చనిపోయినందున, సదరు పైక మును తీసికొనుటకు వార్సు సర్టిఫికేటు యిప్పించమని కోరుచూ, పిటిషనరు యీ పిటిషను దాఖలు చేసికొన్నందుకు యెవరి కైనా ఆక్షేపణలున్న యెడల 15-1-69 తేదిన పగలు 10 గంటలకు పై కోర్టుకు హాజరై తెలుపుకోవలయును. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

—వాకాటి సుబ్బరామిరెడ్డి,
అడ్వకేటు - గూడూరు.

కొవ్వూరు డి॥ మం॥ కోర్టులో

O. S. No. 358 of 1968.

నలాది సత్యనారాయణ —వాది.
రెడ్డి సుబ్బమ్మ — 3-వ ప్రతివాది.
భర్త వెంకన్న - లక్ష్మీపోలవరం,
కొత్తపేట తాలూకా.

ఈ దావాయందు పై 3-వ ప్రతివాదికి దావాసమను అసలు జరుగుటకు వాయిదా 10-1-69 తేదికి వాయిదాఅయియున్నది. ఆ రోజున 3-వ ప్రతివాది పై కోర్టువారి యెదుట హాజరుకాని యెడల అమెను యక్సుపార్టీ చేయుదురు.

—కొచ్చర్లకోట జనార్దనరావు,
" వెంకట్రాయుడు,
వాది న్యాయవాదులు.

నెల్లూరు సబ్ కోర్టులో

E. P. 55 of 65. O. S. 28 of 62.

ది స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్
—వాది-(డిక్రీహోల్డరు.)
యం. హనుమంతరావు
—ప్రతివాది-(జె డెట్టరు.)

ఈ క్రింది షెడ్యూలు దాఖలా ప్రతి వాది తాలూకు స్థిరాస్తిని పై కోర్టువారి యెదుట 6-1-69 తేదిన బహిరంగముగా యాలము వేయబడును.

షెడ్యూలు:-

నెల్లూరుజిల్లా, మాల్లూరుపేట తాలూకా, కోటపోలూరు గ్రామములో ప్రతివాదికి హక్కుఅనుభవంగల మెట్ట-మాగాణి.

నెం 416 రు పట్టా దాఖలా
సర్వే నె. 332/2 రు, య 2-44 ట్లు మెట్ట
సర్వే నెం. 17 రు, య 1-72 ట్లు మెట్ట
—కుల్లు:- య 4-16 ట్లు
డి. హో. కిమ్మతు రూ. 400/- లు.
అమీనా కిమ్మతు రూ. 4000/- లు.
సర్వే నె. 88/1 రు, య 6-23 ట్లు మెట్ట
డి. హో. కిమ్మతు రూ. 200/- లు.
అమీనా కిమ్మతు రూ. 7000/- లు.

—పి. వి రమణారెడ్డి,
గవర్నమెంటు ప్లీడరు.

జమీన్‌రైతు

సంవత్సరం చందా	రు. 15-00.
6 మాసములకు	రు. 8-00.
విడిప్రతి	0-30 పై.

కందుకూరు డి॥ మం॥ కోర్టులో

Scs. No. 379 of 1967.

E. P. No. 295 of 1968.

పెండ్యాల రామకృష్ణయ్య
—వాది - డిక్రీహోల్డరు.
(1) దర్లా అంజమ్మవగైరా—ప్రతివాదు.

ఈ నెంబరున వాది, ప్రతివాదులమీద పొందబడిన డిక్రీబాకీకిగాను ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని 20-1-69 తేది పగలు 11 గంటలు మొదలు పైకోర్టు వారి సమక్షంలో యాలము వేయబడును.

షెడ్యూలు:-

నెల్లూరు రి. డి. యిలాకా, కందుకూరు సబ్ డి. లో చేరిన, కందుకూరు తాలూకా కరేడుగ్రామంలో 1-వ ప్రతివాది స్వార్జిత మయి 1-వ ప్రతివాదికి హక్కుభుక్తములు కలిగిన నె. 640 రు పట్టా కొరుమెట్ట సర్వే నె. 930/7 రు, య 1-47 ట్లలో పడమర య 0-73 సెంట్లున్నూ. డిటో పట్టా సర్వే నె. 930/8 రు, య 3-29 ట్లలో పడమర తట్టు య 1-64 సెంట్లున్నూ. డిటో పట్టా సర్వే నెం. 930/9 రు, య 0-81 ట్లలో పడమరతట్టు య 0-40½ ట్లు. కుల్లు:- యీ మూడు సర్వేనెంబరుల విస్తీర్ణము య 2-78½ సెంట్లు (0.110 హెక్టార్సు) గల యేకప్రదేశంగల భూమికి హద్దులు:- [తూ] స్వర్ణ వెంకారెడ్డిగారిభూమి, సదరు భూమిలో ఈ భూములకు నీరుపారుదల కాల్వ [ద] అళ్ళ చెంచిరెడ్డి వగైరాలభూమి [ప] లింగారెడ్డి వెంకటసుబ్బారెడ్డిగారి తోట భూమి [ఉ] వులకకాలవ - అవల మంచి రాజు వెంకట్రామయ్య వగైరాల మాగాణి భూములు. ఈ హద్దులలో సదరు 2-78½ సెంట్లు కొరుమెట్టి భూములున్నూ, యీ భూములలో వుండుకున్న మామిడి, నారి కేళ, తాళ వగైరాల వృక్షములున్నూ యిందుకు నీరుపారుదొరువులు, గుంటివా రులు వగైరా అందుకు సంబంధించిన యావత్తుసామానులున్ను, కోలగొట్ల కొండా రెడ్డి చేసుపెంబడియున్న సర్వే నె. 930/7 లోగి దొర్వులోగి ప్రతివాది సబందొర్వు అందు నీటిహక్కులు – పారుదలవృద్ధులు వగైరా యావత్తుహక్కులు సహాయున్నూ, ఈ భూమిలో యుండుకున్న శమలపాకం పైరు వగైరా ఫలితముతోటి సహాయున్ను.

(1) 15-9-58 తేదిన రూ. 1000/- లకు నెల 1-కి 100-కి రూ. 0-8-0 లు వడ్డితో 3 నంబరు తీర్పు ప్రకారం చెల్లించు నట్లు వాది పేరటికి 1, 3 ప్రతివాదులు వ్రాయించి యిచ్చియుండు చూపుడు అడుమానమున్నూ.

(2) 7-10-1963 తేదిన వాదిపేరటికి 1, 3 ప్రతివాద్లు పేరు రు. 1780-18 లకు నెల 1-కి 100-కి రూ. 0-8-0 లు చొ॥ 3 నంబరుల ఆయకం ప్రకారం వడ్డితో చెల్లించులాగున వ్రాయించి యిచ్చిన చూపుడు అడుమానమున్నూ.

(3) 29-8-1965 తేదిన వాదిపేరటికి 1, 3 ప్రతివాదులు రు. 1000/- లకు నెల 1-కి 100-కి రు. 0-8-0 లు లెఖను వడ్డితో 3 నంబరుకు తీర్పు ప్రకారం చెల్లించునట్లు చూపుడు అడుమానం. పై మూడు అడు మానముల బాకీంలోకి ప్రతివాద్లు ఏమి చెల్లింపు యివ్వలేదు. సదరు మూడు అడు మానములకు లోబడి పై కనుపరచిన ఆస్తి క్రయము.

డి. హో. కిమ్మతు రూ. 500/- లు.
Subject to 3 mortges.
అమీనా కిమ్మతు రూ. 1000/- లు.
Subject to 3 mortges.
Amins valuation Accepted.

—కె. సత్యనారాయణ,
అడ్వకేటు - కందుకూరు.

* రైతులోకం *

(4–వ పేజీ తరువాయి)

వర్ధాడంటే సరిపోతుంది. జిల్లా వ్యవసాయాధికారులు, డిప్యూటీ డైరెక్టరు, చిత్తూరు సంబంధించిన వ్యవసాయశాఖాధికార్లు సదస్సుకు విచ్చేశారు. ఉపన్యాసకులుగా అనకాపల్లి చెరకు పరిశోధన కేంద్రానికి చెందిన శ్రీ మోదర్తి లక్ష్మీకాంతం, శ్రీ జె. వి. వి. సూర్యనారాయణ గారలు వచ్చారు. ఇందులో లక్ష్మీకాంతంగారు తన జీవితాన్నంతా చెరకు పరిశోధనకు అంకితం చేసినవారు; శ్రీ సూర్యనారాయణగారు పరిశోధన– వరి వ్యాప్తి సంస్థానంలో సిద్ధహస్తులు.

రామచంద్రారెడ్డిగారి వరి పొలాలు, చెరకుతోట, కొబ్బరితోటలు చూచివచ్చే సరికి మధ్యాహ్నం 12 అయింది. సపోటా చెట్ల చల్లని నీడలో సదస్సు ప్రారంభమైంది. సంఘ గౌరవాధ్యక్షులు శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారు అధ్యక్షత వహించారు. కాకాణి రమణారెడ్డి తుడుం మొదలు దేవతార్చనవరకు అన్న సామెతలాగా 'శుక్లాంబరధరం' మొదలు స్వాగతవచనాలవరకు చేశారు. రామచంద్రారెడ్డిగారు ఉపన్యాసకులిరువురిని, సభాధ్యక్షుణ్ణి బారెడు గుల పొడవు– రెండడుగుల చుట్టుకొలత గల మోయలేని చామంతిమాలలతో సత్కరించారు.

లక్ష్మీనరసారెడ్డిగారు మాట్లాడుతూ, మంత్రులు వచ్చినపుడు వారి కార్ల వెనుక కారుదీసి కార్లు పరుగెత్తినట్లు ఈ సదస్సుకు వచ్చిన కార్లు కూడా పరుగెత్తాయని, ఎలక్షన్ హడావిడి వున్నట్లుందని, బయట వాళ్ళు ఇదేదైనా మేళా అనుకునేరకంగా వున్నదన్నారు. ఈ సదస్సుకు కార్లవాళ్ళే చేరారా, లేక ఇతర్లు కూడా వచ్చారా అనేది పరిశీలించవలసి వున్నదన్నారు. (ఉదయగిరినుండి బస్సులోవచ్చిన ప్రతినిధులున్నారనేది ఆర్. ఎల్. రెడ్డిగారికి అప్పటికి తెలిసివుండదు). ఈ సదస్సులు మారుమూలలకూడా జరగాలని; వ్యక్తిప్రాధాన్యంతో కాకుండా రైతు బాంధవ్యంతో ఏర్పాటు చేయాలని, ఇందుకూరు పేటలో ఏ సౌకర్యాలున్నా లేకున్నా రైతులు చేరేట్లుండాలని శ్రీ లక్ష్మీనరసారెడ్డిగారన్నారు.

తర్వాత అనకాపల్లి చెరకు పరిశోధకుడు శ్రీ లక్ష్మీకాంతం, కో ఆర్డినేషన్ ఆఫీసరు శ్రీ సూర్యనారాయణ గారలు ఉపన్యసించారు. ఇందులో లక్ష్మీకాంతంగారి ఉపన్యాసం చెరకు సాగునుగూర్చి సమగ్రంగా, విషయపూర్ణంగా, ఒక్కమాట వృధాకాకుండా వుండినది. సూర్యనారాయణగారి ప్రసంగం, వారే చెప్పుకున్నట్లు 'కులాసా కబుర్లు' గా సాగింది. ఇరువురి ఉపన్యాసాలు కోడించి చెరకు సాగును గూర్చిన వివరాలు దిగువ ఇస్తున్నాము. మధ్య మధ్యలో దొడ్ల లక్ష్మీనరసారెడ్డి, అల్లూరు కోటారెడ్డి, వై. వి. రెడ్డి, ఉదయగిరి ప్రతినిధి ఒకరు తమ సందేహాలను ప్రశ్నించి, సమాధానాలు పొందారు. అవి కూడా ఇందులోనే చేరివుంటాయి.

ఆఖరు అంశంగా కార్యదర్శి శ్రీ రమణారెడ్డిగారు వందన సమర్పణంచేస్తూ అభ్యుదయ రైతుసంఘంలో ప్రతిరైతూ తనంతట తానుగా సభ్యుడుగా చేరాలని, ఇలాంటి సదస్సులకు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. రామచంద్రారెడ్డిగారి విందుతో సదస్సు కార్యక్రమం పరిసమాప్తమైంది.

సాగు వివరం

సాగు విస్తీర్ణం

ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో లక్ష ఎకరాలుమాత్రం చెరకు సాగయ్యేది. ఇప్పుడు ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే 3 లక్షల ఎకరాల సాగవుతున్నది. మనరాష్ట్రంలో మూడు నాలుగు వందల సంవత్సరాల నుండి విశాఖజిల్లా చెరకుసాగుకు ప్రాధాన్యం వహించివుంది. ఇప్పుడు విశాఖలో 48,000; గోదావరిలో 62,000; నిజామాబాదులో 60,000 ఎకరాలు చెరకు సాగవుతున్నది.

నెల్లూరుజిల్లాలో పూర్వం 7 ఎకరాలుమాత్రం చెరకు సాగుచేయబడేది. ఈనాడు 750 ఎకరాలు సాగవుతున్నది.

నీరుతగ్గినా కొంత ఫలితం యిచ్చేపంట చెరకు. వేసిన పైరు చావకుండావుండి, వర్షం వచ్చినపుడు బాగావచ్చి, ఫలితం యిచ్చేగుణం చెరకులోవుంది. అందువల్లే నమ్మకమైన నీటి వసరులులేని విశాఖ వంటి ప్రాంతాలలో రైతులు దీనిని ఎన్నుకున్నారు.

ఇది 12 నెలల పంట. 18 నెలల రకం కూడావుంది. ఈ రకం నిజామాబాదు జిల్లాలో 25 వేల ఎకరాలలో సాగుచేయబడుతున్నది.

అదను

చెరకు జనవరి 3 వ వారంనుండి ఫిబ్రవరి 2 వ వారంలోగా వేయడం శ్రేష్ఠం. మాగాణి, మెట్ట భూములనే తేడాలేదు. ఉత్తర జిల్లాలకు, నెల్లూరు జిల్లాకు బుతుపవనంలో రెండుమాసాల తేడావుందిగదా అనే ప్రశ్న వచ్చింది. అటువంటప్పుడు మార్చిలో నాటుకుంటే, అలస్యంగా కొట్టడానికి వీలవుతుంది. మే, జూన్‌లో వేస్తే పీకపురుగు ఎక్కువ, పైరు దెబ్బతింటుంది. జూన్ 10 తేదీ తర్వాత నాటితే చెరకులో పంచదార పాలు తగ్గుతుంది.

చెరకు రకాలు

చెరకులో చాల రకాలున్నాయి. కో 997, కో 975, కో 527, కో 419, కో 449, కో 787, కో 775- క్రొత్తగా వచ్చిన కో 62-175 రకాలు వున్నాయి.

వీటిలో ముఖ్యంగా 419, 527, 997 రకాలు ఎక్కువ వ్యాప్తిలో వున్నాయి.

419 రకం నీళ్ళు నిలచేనేలల్లో శ్రేష్ఠమైంది. నీళ్ళు నిలిచేట్లుంటే 997 మంచిదికాదు. 527 రకం అశ్రద్ధగా వ్యవసాయంచేసినా పరవాలేదు; ఎంత ఎరువు వేసినా తీసుకుంటుంది; విరగదు. 997 పంచదార పాలుకు, బెల్లానికి మంచిది. ఈరకంమీద ఇప్పుడు అనకాపల్లిలో పరిశోధన జరుగుతున్నది; పంచదారపాలు, పిప్పి, ఎంతకాలంలో వస్తుంది, నీటి ముంపుకు తట్టుకుంటుందా లేదా ఇవన్నీ చూచి విత్తనాన్ని విడుదలచేస్తాం. రేగడి నేలలకు కో 467 రకం మంచిది.

దుక్కి : నాటు

మెత్తనిదుక్కి అవసరం. కాల్వ 8 అంగుళాల లోతుండాలె. కాల్వకు కాల్వకుమధ్య 16 అంగుళాల దూరం వుండాలె. కాల్వ అడుగున 4 అంగుళాల లోతైనా మట్టి మెత్తగావుండాలె. పొలం అంతా దున్నకుండా, దాళ్ళనుమాత్రం కదలకొట్టుకోవచ్చు. ఇట్లాచేసినా అంతా దున్నిన ఫలితమేవుంటుంది. ఈ పద్ధతి వల్ల కొన్ని సుగుణాలున్నాయి. దాళ్ళలోమాత్రం నీరు పారించుకోవచ్చు; అందువల్ల నీటి అవసరం తగ్గుతుంది. పొలం అంతా తడవడుకాబట్టి కలుపు తగ్గిపోతుంది. ఖర్చు తగ్గుతుంది. విత్తనాన్ని లోతైన దాళ్ళలో నాటినందువల్ల, చెరకు 20 అడుగులు ఎదిగినా పడిపోకుండా వుంటుంది. చెరకు పడిపోతే, అందులో పంచదార భాగం 25 శాతమైనా తగ్గిపోతుంది. గుంటలు మరీ లోతైనందువల్ల, అడుగున సారవంతమైన మట్టి లేకుండాపోతుందనే సందేహం పనిలేదు. ఎరువులు వేస్తాముకాబట్టి ఆ లోటు వుండదు. లోతైన కాల్వలతోపాటు, నీరు పోవుటకు యింకొంచెం లోతుండేకాల్వలు కూడా అవసరం.

విత్తనంనాటే కాల్వలు దుక్కితర్వాత మూడువారాలపాటైనా ఆరితే మంచిది. చవిటినేలలు చెరకుకు పనికిరావు. అడుగున మరుంవుండేనేలలుకూడా పనికిరావు. విత్తనం వేసేటప్పుడు నేల బురదగా వుండాలికాని నీరు వుండకూడదు.

ఎకరాకు మూడుకళ్ళముచ్చెలు (కన్ను అంటే గణువు, ముచ్చెఅంటే తుంట– మూడుకళ్ల ముచ్చెఅంటే మూడు గెణువులుగల చెరకుతుంట అన్నమాట)12000 నాటాలి. విత్తనం స్వస్థవమైనదిగా చూచుకోవాలె. కళ్ళు సరిగావున్నవా లేదా అనేదికూడా గమనించాలె. వావాలో ఒకరితర్వాత ఒకరు ఈ ముచ్చెల మంచి చెడ్డలనుచూచి, మంచివాటిని ఎన్నిక చేసారు. దీనిమీదఅయ్యే ఖర్చు నష్టదాయకమేమీకాదు; విత్తనం మంచిదైతే పైరు బాగావస్తుంది. విత్తనం మరీ లోతుగా నాటకూడదు. $\frac{1}{2}$అంగుళం మొదలు $\frac{3}{4}$ అంగుళం లోతులోమాత్రం నాటాలె. ముచ్చెలమీద మట్టివుండాలె. వేసేటప్పుడు కన్నులు ప్రక్కకు వుండేటట్లు నాటాలె. నాటేటప్పుడు వెనక్కునడుస్తూ నాటాలె; లేకుంటే కన్నుతొక్కేస్తారు, కండ్లు తొక్కేస్తే మొక్కరాదు. చెరకుముచ్చెలను నాటుటకుముందు ఆగరాల్ లేక అరిటాను ద్రావకంలో ముంచితే, మొలక బాగా వస్తుంది.

నీటికట్టు

వారానికొకతడి నీరుకడితే మంచి దిగుబడి లభిస్తుంది. నీరు పెట్టుండాలేకాని, నిల్వవుండకూడదు. వ్రేళ్లు గాలిపీల్చాలి; నీరు నిల్వవుంటే అదిజరగదు; అందువల్ల మొక్క స్వస్థవంగా ఎదగదు. ఉప్పునీరు పనికిరాదు.

జడకట్టు

చెరకు సాగులో జడకట్టు అత్యంత ముఖ్యమైనపని. గడ బారు అడుగుల ఎత్తుకు వచ్చినపుడు జడకట్టాలె. నిలకట్టడం అవసరం. చెరకు పడిపోతే వ్రేళ్లు పెడ్తాయి. వ్రేళ్ళుపెడితే రెండు ఎక్కువవుతుంది.

ఎరువులు

నెల్లూరు జిల్లాలో 150 మొదలు 200 పౌన్ల వరకు నత్రజనివేయాలి. అయితే ఈ మోతాదును అనుభవంమీద నిర్ణయించుకోవలసి వుంటుంది. నత్రజని ఎరువుగా అమ్మోనియం సల్ఫేటు, అమ్మోనియం సల్ఫేట్ నైట్రేట్, కాల్షియం అమ్మోనియం నైట్రేట్, యూరియాలలో దేనినైనా వాడవచ్చును. వేయవలసిన ఎరువులో సగం మొక్కనాటిన 45 రోజుల తర్వాత, మిగతా సగం 90 రోజుల తర్వాత వేసేయాలె. ఈ ఎరువును మొక్కకు రెండు అంగుళాల ఎడంలో కన్నంవేసి అందులో వేయాలె. దానివల్ల ఎరువును మొక్క బాగా తీసుకోగలగడమేకాక, 20 శాతం ఎరువుకూడా మిగులుంది.

పాస్పేటు, పొటాష్ ఎరువులు అవసరంలేదు. వేసినా ఉపయోగం లేదు. రేగడినేలలలో పాస్పేటు కొంతవరకు ఉపయోగపడినట్లు తెలంగాణా అనుభవం తెల్పుతుంది. అంతేకాని ఇక్కడ అవసరంలేదు.

పశువుల ఎరువు, పచ్చిఆకుఎరువు మంచిదే. పచ్చిఆకుకు జనుము, సస్పీనియా పెంచవచ్చు. పచ్చిఆకు పైరును 40, 50 రోజులతర్వాత, చెరకు మొదలులో వేసి మట్టి కప్పిపెట్టాలి.

తెగుళ్ళు–మందులు

పీకపురుగు చెరకుపైరును మొదటనే ఆశిస్తుంది. ఇది మొదలు తొలుస్తుంది, దానివల్ల మొవ్వ చచ్చిపోతుంది. లోతైన దాలులో నాటితే ఈ పురుగు తక్కువ. దీని నివారణకు ఎండ్రిన్‌కాని, ఎండ్రెక్స్ కాని వాడాలె.

చెరకుకువచ్చే తెగుళ్లలో కాటుకతెగులు మరొకటి. ఇది అంతర్గతంగా వుంటుంది. మొక్క ఎదగకుండా, చివరన కొరడావలె నల్లనివదార్థంవస్తుంది. ఇందులో లక్షల కొలది రోగబీజాలుంటాయి. తెగులు తగిలినభాగాన్ని తీసిపారేసినా వ్యాప్తిఎక్కువ. గాలిలో వ్యాపిస్తుంది. దీనికి ఎండ్రిన్‌కాని, డిడిటి కాని చల్లవచ్చును. సస్యరక్షణ చర్యలు తీసుకున్న పైరుకు, లేనిదానికి ఎకరాకు $7\frac{1}{2}$ టన్నుల దిగుబడి తేడా వుంటుంది. అందువల్ల సస్యరక్షణచర్యలు అవసరం.

కార్శిపైరు

దీన్నే మమ్ము, పిలకతోట అనికూడా అంటారు. దీనికి ఎక్కువ ఎరువులు వేయడం అవసరం.

మొదటిపైరు చెరకు ఆకును తగులబెట్టవలసిన అవసరంలేదు. తగులబెట్టినా ఒకటే, లేకున్నా ఒకటే. కాలినందువల్ల నేల గుల్లబారి, మొక్క బాగా వస్తుందంటారు. అంతే.

చెరకును రెండేళ్లకుమించి వుంచకూడదని లక్ష్మీకాంతంగారు, సూర్యనారాయణగారు సలహాయిచ్చారు. అంటే ఒకసారి కొట్టేసి, మరలా పైరు ఎదిగినతర్వాత ముగింపుచేసి, మళ్లీ క్రొత్త మొక్కలు నాటుకోవాలని భావం.

మధ్య ఏపైరూ పనికిరాదు!

చెరకులో నట్టవంటిపైరు ఏవీ పెట్టకూడదు. చెరకుకు నీడపనికిరాదు. అనకాపల్లి పరిశోధనా కేంద్రంలో చెరకులో బెండ, మిరప, కొత్తిమీర, మొక్కజొన్న వేసిచూచాము. మొక్కజొన్న వేసిన తోటలో చెరకు దిగుబడి ఎకరాకు 10 టన్నులు తగ్గిపోయింది. పొట్టిపైరు పెట్టిన తోటలో ఎకరాకు 2 టన్నులు తగ్గింది.

HEARTY FELICITATIONS

To

D. S. R. HOSPITAL

NELLORE

And our Remembrances of

Late D. SUBBA REDDY, Nellore.

From:

KUTTY FLUSH DOORS &
FURNITURE CO., P. LTD.,
Poonamallee High Road,
Koyambedu,
MADRAS-49.

PHONE: 63424 Grams: FURDOOR.

లోకవృత్తం

(3 వ పేజీ తరువాయి)

రష్యాలో, ఎర్రచీనాసంఘంలో వచ్చే లిబరల్ మార్పులను తొందరపడి అమెరికన్లు కొనియాడరాదు. ఇందువలన ఆసీమలలోని కస్సర్వేటివులు బలపడతారు.

అమెరికా రాజ్యానికి వ్యతిరేకా యోగక్షేమాలనేటిగలవు. వాటిదృష్ట్యా లోకంలో న్యాయంగా అమెరికా నడుచుకుంటుంది. ఇందులో వైరుధ్యం వుండవలసినపనిలేదు.

• • •

ఈ సమయంలో చైనాలో స్థితి ఎట్లున్నదో? చీలికిడి ఏమనగా కమ్యూనిస్టు పార్టీ, రెడ్‌గార్డులు కరిగిపోయిన పిదప అనేకమండలాలలో మిలిటరీ కమాండర్లు పరిపాలకులుగా వున్నారు.

అర్మీ కమ్యూనిస్టుపార్టీ సిద్ధాంతాలను లేక మావో సిద్ధాంతాలను శిరసావహించి నడుచుకున్నది గనక మిలిటరీవారెవరూ కమ్యూనిజానికి విరుద్ధంగా నడవరు.

కాని సాంస్కృతిక విప్లవంద్వారా చైనాలో కొత్తగా సాధించిందేమిటి– అంతర్యుద్ధం తప్ప?

ఎదటిశక్తులను ధ్వంసంచేసిన తరువాత తమలోతాము విధ్వంసక చర్యలకు పూనుకోవడం ఎర్రటివారికి పరిపాటైపోయింది. రష్యాలో స్టాలిన్ ఒకవిధంగా చేస్తే, మావో ఇంకోవిధంగాచేశాడు. నిన్నటి కామ్రేడ్లు నేడు వ్యతిరేకులై, అమితక్రూరంగా ఒకరిపట్లఒకరు ప్రవర్తించుకుంటారు.

ఇది ఆ పార్టీ పద్ధతిలోనే ఇమిడి వున్నదా? ఇది నవరింపులయ్యే తీరేదా? అవుతుంది. కాని, అటువంటిచోట– ఉదా: జెకోస్లోవేకియాలో నానాగందరగోళాన్ని చేస్తున్నారుగదా!

• • •

చైనా శక్తులు బందాంతరాన వ్యాపిస్తున్నవి. అల్బేనియాతో పొత్తు కుదుర్చుకుని అక్కడ అసీమ రక్షణకై అవి ఆశ్రయాలనుపొంది, వాటిలో వుండబోతున్నవి.

అటు అమెరికా, ఇటు చైనా – రెండూ అల్బేనియాను రక్షిస్తవి!

• • •

రష్యాలో సైంటిస్టులు లిబరల్ పంథాను ప్రేమిస్తున్నారు. చదువరులంతా సఖరోవ్ ప్రకటన పరిచయమే. దానిని వీరు బలపరుస్తున్నారు. జెకోస్లోవేకియాపై దాడుడు అవమానకరమని వీరి అభిప్రాయం. దేశంలో ప్రభుత్వాన్ని ఆక్షేపించేవారిపై తీసుకున్న చర్యలు దారుణమైనవనికూడా వీరి అభిప్రాయం. సైంటిస్టులు తదితర విద్యాధికులు, సాంకేతికవిద్యలో నిపుణులు తిరగబడి రష్యాలో నిరంకుశత్వాన్ని అడ్డుకుని, ప్రజలకు ప్రస్తుతం దక్కివున్న పౌరస్వత్వాలను రక్షించగల అవకాశం లేకపోలేదు.

• • •

జాన్సన్- కోసిగిన్ సమావేశం ఈ పాటికి జరగవలసిందే. అంతర్యానికిగల కారణాలు తెలియలేదు. కోసిగిన్ స్థానే మరొకరు రావచ్చునని అంటున్నారు. ఐతే జాన్సన్ – కోసిగిన్ సరిగా కలుసుకుంటారు. ఉభయులు చర్చించుకుని, తమ తర్వాత తమ దేశాలలో గద్దెనెక్కేవారికి సందేశాలిచ్చి వెళ్ళగలరు.

• • •

బ్రిటిష్‌మంత్రి మైకేల్ స్టీవర్ట్ తో చర్చలు ముగిసిన పిదప భారతప్రభుత్వం మన దక్షిణాసియా – ఆగ్నేయాసియా రాయబారులతో ఆ ప్రాంతంలో రక్షణ, వ్యాపారం, పొత్తు వగైరాలన్నిటిగూర్చి దీర్ఘంగా చర్చిస్తున్నది. ఇది చాలఅవసరం.

ఏమండీ, మొరార్జీగారూ!

ప్రభుత్వము, నాయకులు అంగీకరించినా లేకపోయినా- ఆదరించినా, నిరాదరించినా ఒక్కటిమాత్రం నిజం-

ప్రజలకు సినిమా కావాలి!

ప్రభుత్వం, నాయకులు అంగీకరించినా లేకపోయినా, ఆదరించినా నిరాదరించినా ఒక్కటి మాత్రం నిజం. ప్రజలకు సినిమా కావాలి. ప్రజలు ఆదరిస్తున్నారు. మనదేశంలోనేకాదు. అన్నిదేశాల్లోను ఇది అక్షరసత్యమైంది. కొన్ని దేశాలలో ఫిలిం పరిశ్రమ జాతీయమై పోయింది. మన దేశంలో నాయకులూ ఎక్కువ... అభిప్రాయాలూ ఎక్కువే... ఇంకా మారని మనుషులున్నారు... మారామనుకున్న వారు చేసే ఆలోచనలు అవ్యయోజన కరంగా వుంటున్నాయి.

ఎల్. ఐ. సి. సంస్థ అప్పులిస్తుంది.... ఎవరికైనా యిస్తుంది. అది ఒక వ్యాపారం. పెద్దవడ్డీలకు అప్పులిచ్చే వడ్డీ వ్యాపారం... జూకట్టు వ్యవహారం... ఆ వ్యాపారం క్రింద, ఇళ్ళు కట్టుకోడానికి అప్పులిచ్చినట్లే, సినిమాథియేటర్లు కట్టుకోడానికి యివ్వవచ్చు. అలా యివ్వమని, కేంద్ర సమాచారశాఖ ఎల్. ఐ. సి. సంస్థను కోరింది. కానీ మన ఉపప్రధానామాత్యుడు శ్రీ మొరార్జీ దేశాయ్ బాధపత్రం బయటపెట్టారు. ఎల్. ఐ. సి. లో అంత డబ్బేవుంటే, ఇండ్లు కట్టుకోడానికి యివ్వవచ్చు గానీ, సినిమాథియేటర్లకు యివ్వడం దండగ అన్నారు. సామాజిక వికాసానికి సినిమా దోహదం చేయడంలేదని, సమాజ సంస్కరణకు సినిమా చాలా దూరంగా ఉన్నదని శ్రీ దేశాయ్ అనడం జరిగింది. డబ్బు విషయంలో ఆర్థికమంత్రి గారిమాట వేదవాక్కే. ఆ మాట అనడంతో

మా మద్రాసు సినీవిలేఖరి

దక్షిణభారత ఫిలిం ఛేంబర్ అధ్యక్షుడు సుందర్‌లాల్ నహతాకు కోపం వచ్చింది. ఆయన ఒక ప్రకటనచేశారు.

నిన్నగాక మొన్న రాష్ట్రపతి డాక్టర్ జాకీర్‌హుసేన్ ఉత్తమచిత్రాలకు బహుమతులిస్తూ అన్నమాటలు: మన భారతదేశ అభ్యున్నతికి, సమాజవికాసానికి దోహదం చేయాలంటే, వాటిని ఎదుర్కొంటున్న అడ్డంకులను తొలగించాలి... సినిమాలకు విస్తరణావకాశాలు తక్కువే అయినా, దానికున్న శక్తి గొప్పది.

ప్రధాని ఇందిరాగాంధి కాశ్మీర్‌లో జాతీయ సమైక్య సంఘ సమావేశాలలో ప్రస్తావిస్తూ యిలా చెప్పారు: జాతీయ సమైక్యతకు ఎవుడా సహాయకారి సినిమా కనుక సినిమా థియేటర్ల నిర్మాణాన్ని యితోధికంగా ప్రోత్సహించాలి.

సినిమాల వ్యవహారాలు చూస్తున్న సమాచార రేడియో మంత్రి శ్రీ కె. కె. షా ఫిలింకౌన్సిల్ ఏర్పాటు గురించి కృషి చేస్తూ పరిశ్రమ సహకారాన్ని కోరుతున్నారు. ఫిలిం ఆర్థికసంఘనుండి, ప్రభుత్వాల నుండి, థియేటర్ల నిర్మాణాలకు నిధులను యిస్తామని ఆయన హామీ యిచ్చారు. కొత్త సినిమాహాల్సు నిర్మాణానికి, మద్రాసు మహారాష్ట్ర ప్రభుత్వాలు సహకరిస్తున్నాయి. కొత్త థియేటర్ల నిర్మాణం కాకపోతే, పరిశ్రమకు భవిష్యత్తులేదు. సామాజిక, ఆర్థికరంగాలలో సినిమా ప్రభావం ఎంతోవున్నది. లేదని ఉపప్రధానులు అన్నా నమ్మడానికి వీల్లేదు. ఉన్నదానిని సక్రమంగా వినియోగించుకొనడానికి ప్రభుత్వం కృషి చేయాలి గానీ, బంగారానికి విలువలేదు, ప్రయోజనం లేదంటే ఎలా!.

ప్రశ్నోత్తరావళి

కె. నిర్మలాదేవి — చెర్లోపల్లి

ప్ర: సార్, నేను రచయితను కావాలనుకుంటున్నాను. మార్గమేమిటి?

జ: మీకునచ్చిన పెద్ద రచయితలను, రచయిత్రులను దృష్టిలోవుంచుకుని ఏకలవ్య శిష్యరికం ప్రారంభించండి.

కె. మోహనరావు — పాటూరు

ప్ర: స్త్రీలగుణం గొప్పదా? పురుషులదా?

జ: గుణం విషయంలో పురుషులనే వేలు పెట్టి చూపుతారు మరి! స్త్రీకి ప్రవర్తన, పురుషునికి గుణం కావుండాలి.

కె. చిత్రకళ — కావలి

ప్ర: ఏమండీ! నేను జ్యోతిలక్ష్మిలాగ వుంటానని కాలేజి విద్యార్థినులందరూ అంటున్నారు.

జ: వెరిగుడ్... మద్రాసు రైలెక్కండి- ఇంకా ఆలోచిస్తారేం!

సి. నసిరంహమూర్తి కురుకొండ

ప్ర: కొన్నిపత్రికలు ప్రతిసినిమాను చాలా బాగున్నదని సమీక్షలు వ్రాస్తాయి, కారణమేమిటంటారు?

జ: ఆ సినిమాలవారు ఆ పత్రికలకు ప్రకటనల రూపంలో కొన్నివేలు ముట్టచెబుతుంటారు. అలా రాయకపోతే అడ్వర్‌టైజ్‌మెంట్సు ఇవ్వరు.

సి. రాజేశ్వరరావు — కావలి

ప్ర: మా ఎదురింటి అమ్మాయి నా విషయాలన్నీ తెలుసుకుంటుంది. నేనుచూస్తే- లోపలకుపోతుంది. నన్ను ప్రేమిస్తూ వున్నట్లేనా?

జ: మా ఎదురింటి అమ్మాయి పదేళ్ళుగా అలాచేస్తోంది. ఆమె, నేను మనవలి వాళ్లం అయ్యేట్లున్నాం. కారణం ఏమిటంటారు!

కె. పాపారావు — పెద్దపవని

ప్ర: సంవత్సరానికి మీరు ఎన్ని ప్రశ్నలకు జవాబులిస్తారు? ఉత్తమ ప్రశ్నలకు బహుమతులు యివ్వకూడదూ?

జ: ఇవ్వవచ్చు, కానీ పెట్టుబడి మీరు పెడతారా. కొన్నివేలు బ్యాంకులో వేస్తే, ఆ వచ్చే వడ్డీని బహుమతిగా యిద్దాం.

ఎం. సుబ్బరామిరెడ్డి — అల్లూర్తి

ప్ర: ఆంధ్రులైన కళాకారులు, దర్శక నిర్మాతలు హైదరాబాదువస్తే బ్రహ్మానంద చిత్రపురి ఉచ్ఛస్థితికి పోతుందంటాను, మీరు ఏకీభవిస్తారా?

జ: ఏకీభవించను. మీయింట్లోవున్న డబ్బు సంపదా మాయింట్లోకివస్తే నేనులక్షాధికారిని అవుతానా, నా సంపాదనతోనే నేను ఉచ్ఛస్థితికి రావాలిగాని!

ప్రశ్నలు పంపవలసిన చిరునామా

★

Zamin Ryot - Cinema Correspondent,
12 B-Subba Reddy St.,
MADRAS-33.

కె. భీమరాజు — నెల్లూరు

ప్ర: ఎల్. విజయలక్ష్మి మరలా సినీరంగంలోకి వస్తుందని నేను...

జ: రాదని నేనూ అనుకుంటున్నాను.

ఇ. సులోచనారాణి — కావలి

ప్ర: జయశ్రీలో ఆధునిక రచయిత్రుల వాదోపవాదాలు చదువుతున్నారా? లత, ప్రభావతి వంటివారు తమ అక్కసు వెళ్ళగక్కుతున్నారు... రచయిత్రులు చేయవలసినపనేనాఇది?

జ: వాళ్ళు మామూలు స్త్రీలు అయితే, ఇరుగుపొరుగువాళ్లతో జగడాలేసుకునే వారు. కాకపోబట్టి పత్రికల్లో తిట్టుకుంటున్నారు... సాహిత్యాన్ని కిరసనాయిల్ సాహిత్యం, విస్కీసాహిత్యం అని రెండువిభాగాలుగాచేశారు పాపం!

ఎల్. శోభ — ధర్మవరం

ప్ర: మీరిచ్చే జవాబులు చాలా ఘాటుగా వుంటాయి. మీరెంతవరకు చదివారు?

జ: మిరపకాయలు, మిరియాలు ఘాటుగా వుంటాయి. అవి ఎంతవరకుచదివాయి?

ఎస్. పోలయ్య కల్లూరాజుపాళెం

ప్ర: ఒక స్త్రీ 'నిద్రరానిరాత్రి' ని తన 'శోభనరాత్రి' తో పోల్చుకుంటే తేడా ఏమికనిపిస్తుంది?

జ: పరిస్థితుల ప్రభావంవల్ల ఏకాకిఅయిన స్త్రీ అన్నావుగదా! సమయంచూచి, ఎవరైనాదొరవచేస్తే- ఆరాత్రికి శోభన కళవస్తుంది.

కె. డి. జె. ప్రసాద్ — కావలి

ప్ర: సెక్సును విమర్శించేవారు, విమర్శకోసం చిత్రాలుచూస్తారా? సెక్సుకోసం చూస్తారా?

జ: చూడడం నిర్మాతల, దర్శకుల, నటీనటుల సంతృప్తికోసం; వ్రాయడం మీతృప్తికోసం!

జి. బాలఅంకయ్య — నెల్లూరు

ప్ర: మా ప్రశ్నలకు ఇంతచక్కగా సమాధానాలిస్తారు. ఏ పెన్ వాడతారు...?

జ: ఉన్నకలం పాడైపోయింది. సరిగా రాయడంలేదు. మంచికలం కొనాలంటే డబ్బులేదు. ఒకటి మంచిది కొని పంపుతారేమిటి?

మిద్దెయిల్లు అమ్మబడును

నెల్లూరు టవున్‌హాలు ఎదురు వీధిలో ప్రస్తుతము అటర్నీ ఎ. దశరథరామిరెడ్డి అండ్ కంపెనీవారు వుంటున్న మిద్దెయిల్లు అమ్మబడును.

వివరములకు:-
Advt. Box No. 169,
Zamin Ryot - NELLORE.

బహిరంగ వేలం నోటీసు

★ ★ ★

ది గూడూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకి లిమిటెడ్, గూడూరు —డిక్రీహోల్డరు.
కమ్మిట రాగవయ్య - గూడూరు ... —జెడ్జిమెంటు డెట్టరు.

సదరు బ్యాంకివారికి రావలసిన బాకీగాను ఈదిగువ సుదహరించిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని గూడూరు పంచాయితీ సమితి సహకార విస్తరణాధికారి మరియు సేలుఆఫీసరువారిచే కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకి, గూడూరు ఆఫీసువద్ద 20-1-69 తేదిన పగలు 2 గంటకు బహిరంగముగా యాలము వేయబడును. వేలము నిబంధనలను సేలు ఆఫీసరు వారివద్దనుండి తెలుసుకొనవచ్చును.

స్థిరాస్తి షెడ్యూలు:-

నెల్లూరు జిల్లా, గూడూరు తాలూకా, గూడూరు సబ్ డిస్ట్రిక్టులో చేరిన, తూర్పు గూడూరు గ్రామంలో పడమర గమళ్ళపాళెం వీధిలో మున్సిపల్ వార్డు నెం. 12 రు, డోరు నెం. 196 రు (పాతపంచాయతీబోర్డు వార్డు నెం. 7 రు)లో షుమారు 16½ అంకణముల కాళీస్థలంలో షుమారు 10½ అంకణముల పెంకుటిల్లు, కాళీస్థలం 5 అంకణములతో సహా హద్దులు:- [తూ] రావల రమణయ్యగారి స్థలం [ద] కమ్మిట వెంకటస్వామి స్థలం [ప] మూలం రామలింగయ్య యింటిగోడ - కొంతవరకు మదటిగోడ [ఉ] రావల రాగయ్య యింటికిపోవుదారి.

—దొడ్ల భాస్కరరెడ్డి, ప్రెసిడెంటు.

యలమంచిలి ప్రిన్సిపల్ కోర్టులో

O. S. No. 215 of 1967.

E. P. No. 244 of 1968.

దానరి బుల్లివెంకట్రావువగైరా—వాదులు.
నక్కా రాములు —ప్రతివాది.

ప్రతివాది తాలూకు స్థిరాస్తి పై నెంబరు పై కోర్టులో 27-1-69 తేదిన పగలు 10 గంటల లగాయతు సా॥ 5 గంటల వరకు యాలము కాబడును. కావలసినవారు పాడుకొనవచ్చును.

షెడ్యూలు.-

విశాఖపట్నం డి॥ తుని సబురిజిస్ట్రరులో చేరిన, పాయకరావుపేట పంచాయతీలో చేరిన, నాగరాజుపేటలో కోటనందూరు వెళ్ళు రోడ్డుకు తూర్పుశ్రేణిని యున్నటువంటిన్ని, పాయకరావుపేట పంచాయితీ అసెస్మెంటు నెం. 1217 రు, డోరు నెం. 10 రు కలిగినటువంటిన్ని [తూ-ప] గ. 12 లు (10.97 మీటర్లు) [ఉ-ద] గ. 10 లు (9.14 మీటర్లు) కొలత గలిగినటువంటిన్ని 2 గదులు, 4 కొట్లు, 2 వరండాలు కలిగినటువంటి యిల్లు, అందుల మేడపై వున్న 2 గదులుగల మేడయిల్లు, అందుల ఖాళీ నివేశనంకు హద్దులు:- [తూ] మక్కి కోగమ్మ తాలూకు పెంకుటి యిల్లు [ద] నాగరాజుపేటరోడ్డు [ప] కోటనందూరురోడ్డు [ఉ] ముప్పల అప్పారావు, సూర్యారావు, రామచంద్ర చంద్రయ్యగారల యిండ్లు.

వాదులు ధర రూ. 4000/- లు.
అమీనా ధర రూ. 6000/- లు.

సదరు హద్దులు మధ్యస్థమైన యిల్లుకూ ఫలవృక్ష జలాధార గృహోపకరణంలు సహితము యాలము కావలెను.

—గుంటూరు శ్రీహరి,
వాదులు వకీలు - యలమంచిలి.



నర్సీపట్నం డి॥ ము॥ కోర్టులో

O. S. No. 69 of 1961.

E. P. No. 133 of 1968.

పోకల రామలక్ష్మమ్మ —డిక్రీహోల్డరు
షేక్ అబ్దుల్ జబారువగైరా—జె. డెట్టర్సు
జె. డి. 4 షేక్ లాల్‌బీబీలు 12 రహిమాను జె. డి. 6 షేక్ అబ్దుల్ రసూల S/o రహిమాను జె. డి. 7 అబ్దుల్ షేమ్‌బాష్ S/o రహిమాను (మైనరు) జె. డి. 6, జె. డి. ఆలీబీబీలు 12 మహ్మద్ ఖాను ఉర్ఫ్ మ... జె. డి. 9 షేకు హైనాబీబీలు 12 హిబ్రాహిం జె. డెట్టర్సు 4, 6, 7 సాకిన్-నర్సీపట్నం జె. డి. 8 సాకిన్ - విక్కవోలు జె. డి. 9 సాకిన్-యెలమంచిలి.

ఈ నెంబరు తనఖా బాకీ రాబట్టుకొను నిమిత్తం వాది అమలు దాఖలుచేసివున్నది. యీ నెంబరులో 4, 6, 7, 8, 9 జె. డెట్టర్సుకు C. 21, R. 22 నోటీసుకు గల ఆక్షేపణ నిమిత్తం 9-1-69 తేది పగలు 11 గంటలకు పై కోర్టుకు హాజరై మనవి చేసుకోవలెను. లేనియెడల ఎక్సుపార్టీచేసి ముందుచర్యకు వుత్తర్వులు యివ్వబడును.

—జమంతి నరశింహశర్మ,
వాది అడ్వకేటు.

గుంటూరు ప్రి॥డి॥ము॥ కోర్టులో

O. S. No. 406 of 1963.

E. P. No 350 of 1968.

తియ్యగూర రామిరెడ్డి —డిక్రీహోల్డరు.
తియ్యగూర వెంకటరెడ్డి వగైరాలు —జెడ్జిమెంటు డెట్టర్సు.

గుంటూరు డి॥ గుంటూరు స॥ డి॥ లో చేరిన, నల్లపాడు గ్రామం తాలూకు 3-వ జె. డి. తియ్యగూర వెంకటరెడ్డి తాలూకు జప్తుకాబడి యాలము కావలసిన స్థిరాస్తి వివరము:- డిస్ట్రిక్టు నెం. 377/A రు, య 3—58 సెంట్లు పూరా సరియగు 14285.41 Sq. మీటర్లు.

డి. హో. కిమ్మతు రూ. 2000/- లు.
అమీనా కిమ్మతు రూ. 7000/- లు.
అన్యాక్రాంతములు లేవు.

ఈ పై ఆస్తిని పై కోర్టువారు 15-1-69 తేదిన పై కోర్టువారిచేత పగలు 11 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు యాలము జరుపబడును.

—తిమ్మా రంగారెడ్డి,
డిక్రీహోల్డరు అడ్వకేటు.

వసరికలు - - కామెర్లు
...

జిమ్మిక్కైతు

సంవత్సరం చందా	రు. 15-00.
6 మాసములకు	రు. 8-00.
విడిన్యతి	0-80 పై.

బహిరంగ వేలంనోటీసు

ది గూడూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్, గూడూరు —డిక్వోల్డరు. కలవఁపూడి షేక్ ఖాదర్ మొహిద్దీన్, గూడూరు—ఋణస్థుడెట్టరు.

నరరు బ్యాంకివారికి రావలసిన బాకీ గాను యీ దిగువనుదహరించిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని, గూడూరు పంచాయతీ నమితి నహకార ఏన్తరణాధికారి మరియు సేలుఆఫీసరువారిచే కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకి గూడూరు ఆఫీసువద్ద 20-1-69 సాయంకాలం 4 గంటలకు బహిరంగంగా వేలము వేయబడును. వేల ము నిబంధనలను సేలు ఆఫీసరువారివద్దనుండి తెలుసుకొనవచ్చును.

: స్థిరాస్తి షెడ్యూలు :

నెల్లూరుజిల్లా గూడూరు కాని గూడూరు నబ్‌డిస్ట్రిక్టులో చేరిన తూర్పు గూడూరు గ్రామములో నత్రవుపిధిలో పాత వందాయతిబోర్డు వార్డు నె 10 పాత మునిసిపల్ వార్డు నె. 6 రు, డోరు నె. 266 రు ప్రస్తుతపు మునిసిపల్ వార్డు నె. 4 రు, డోరు నె 333 రు గల ఎమారు 59 అంకణముల కాలీస్థలములో 16½ అంకణములు లాదు మిద్దెయిల్లున్నూ, అందుకు సంబంధించిన 42½ అంకణముల కాలీస్థలముతో సహా. హద్దులు: [తూ] రాజవీధి [ద] మేస్త్రి షేక్ మాస్సేబ్ సాహెబు యింటి గోడ [వ] షేక్ రాఫియాబీబి యిల్లు, కాలీస్థలం [ఉ] రాజవీధి.

—దొడ్ల భాస్కర్‌రెడ్డి, ప్రెసిడెంటు.

బహిరంగ వేలంనోటీసు

ది గూడూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్-గూడూరు—ది. హో. గూడూరు కర్తవ్యపాలం - గూడూరు ... —డెట్టిమెంటు డెట్టరు.

నదరు బ్యాంకివారికి రావలసిన బాకీ గాను ఈ దిగువనుదహరించిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తి గూడూరు పంచాయతీ నమితి నహకార ఏన్తరణాధికారి మరియు సేలు ఆఫీసరువారిచే, కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకి గూడూరు ఆఫీసువద్ద 21-1-69 తేది సాయంకాలం 3 గంటలకు బహిరంగముగా వేలం వేయబడును. వేలం నిబంధనలను సేలు ఆఫీసరువారివద్దనుండి తెలుసుకొనవచ్చును.

: స్థిరాస్తి షెడ్యూలు :

1-వ అస్తిః నెల్లూరుజిల్లా తూర్పు గూడూరు గ్రామం, కరణాలపిధి, పాతపంచాయతీ బోర్డువారి ఇంటి నె 17-2-6 మునిసిపల్ వార్డు నె. 7 రు యింటి నె. 174 రు ఆసెస్మెంటు నె 2060 రు గల కరణాలపిధిలో 11 6/7 అంకణములు కాలీస్థలములో 2 అంకణములు పెంకుటిల్లు యింటికి నంబందించిన 1½ అంకణములు లాదుదిద్దె. ఒక (1) అంకణము పెంకు వసారా. పాత డోరు నె 26 రు, ఆసెస్మెంటు నె 2023 రు. హద్దులుః- [తూ] గూడూరు నారయ్య గూడూరు వెంకటకృష్ణయ్యగార్ల కాలీస్థలం [ద] గూడూరు వద్మనాభయ్య కాలీస్థలం కొంతవరకు డొంకకుపోయేదారి [వ] గూడూరు వద్మనాభయ్య పిధిలోకి నడిచేదారి. [ఉ] రాజవీధి.

2-వ అస్తిః- నెల్లూరుజిల్లా, తూర్పు గూడూరు గ్రామం కరణాలపిధిలో పాత పంచాయతీబోర్డు వార్డు నె 1 రు, మునిసిపల్ వార్డు నెం. 7 రులో నుమారు 12 అంకణములు కాలీస్థలంకు హద్దులుః- [తూ-ద] కలవద్దఁపోవుదారి [వ-ఉ] గూడూరు బోపిండరామయ్య స్థలము.

—దొడ్ల భాస్కర్‌రెడ్డి, ప్రెసిడెంటు.

శివా రెడ్డిపద్యాలు

మూగగీతి

పివిచంపుతుంది పిల్లుందివద్దిందా
మూగగీతి దీనిమక్క డెల్ల
పిళవక్రివ్రతుడ పిలాబిపాపాలు
యెరుగనోణ్ణి, మందిహెల్తుబాడి.

గోడ్డుపెంచుకోని గోకమంటుంటుంది
మంచిసెబ్బరన్న మాటలేదు
వేళపాళలేదు విడిదికూర్చుంటుంది
మునుగులాగ్రద్దులాట మూగగీత!

అర్ధరాత్రివేళ అపాపొలేపద్ది
తట్టితట్టి మునుగుపెట్టి వండు
కుంపె వూపుకోదు, యింటవంటాలేని
పాడుజబ్బు సెపితె వరువులోద్ది!

కడవలాదిసిళ్ళు కాదిసెమ్మంటుంది
తెర్లిపొయ్యినిళ్ళు తెచ్చిపో స్తె
పోసినంతసేపె, ప్రాద్దన్తమానమ్ము
పిడదెత్తుతండ్రి! వేడిసిళ్ళు.

నిండుయౌవ్వనంలొ నెత్తురున్నదినాల్లో
బీడపీడలొస్తె సెగదగండు
లెక్కలేదు, ముదిరి డొక్కైనతర్వాత
యీగగుడితె ప్రాణం యిగిసిపోద్ది!

అన్నలోడిబాధ తప్పించుకోవచ్చు,
తిండిలేనిలోటు దీర్చవచ్చు,
మూగతిటబాధ మొదలంటబోకార్య
వశముగాదు యెంతవానికైన!

నంజినొప్పిశోటి వడ్డాను యమబాధ,
కడువునొప్పితొ కొంత కాలమేగ,
వట్టుకోని కవిని ప్రాణాలుదీస్తుంది
తిరిగి యింతలోనె తిరుగబడ్డి!

ఉన్నతాధికార్ని వుండుపొమ్మంటుంది,
ధిక్కరినదిగుసుగు, లెక్కలెయదు
కన్నవిడ్డనేని, వున్నెంలాపావంల
బదకొబదుకు దీనివైసిఅర!

ఇరువదొక్కరోజు బరిగాకగడిదాక
ప్రైయ్యిపాయిడ్‌సైకం వైయ్యమొద్ది,
తిష్టవేసి మూగతిట నచ్చేదాక
వద్చితగులుకుంటె వదిలిపోదు!

బలికాలము, వృద్ధాప్యము,
బలహీనము, మూగతిట బ్రహ్మదేవుడా!
కలదింతకంటె నరకము
నలకడదికాకు? కల్ల నాకగువర్ణా!

పరమహంస తుమ్మాశౌరి

దేవదేవు క్రీస్తు దివ్యనందేశాన్ని
బోధజేసి ప్రజకు దాదిపోసి
వరమహంసఖ్యాతి వదికాలములపాటు
మనగదయ్యేశౌర! మహిమమీరి.

బ్రూదిజేసి కామక్రోధాదుల జయించి
నరకశాస్త్రములొ సారమెరిగి
వెలసినావు బ్రహ్మచేత్రవై, తుమ్మావ
యోధి చంద్ర శౌరి ఓమునీంద్ర!

వుట్టిన వండుగ మీకని
అట్టేవొక వద్దెనుల్లి అర్పించితి ని
పట్టువ దేవరవారికి
దిట్టకాన్క, నూలుప్రోగు శీకాంతనకుఁ!

జిల్లాకాంగ్రెస్ సర్వసభ్య సమావేశం

మేనకూరు! కాము మీటింగు పిర్యాటు జేసినారు, కవిని మోనపొయిన అర్థకవ్యకాపి అదియెంత గాబోద్ది! అవుకలము, క్రొత్తకావురమ్ము!

వారం.....వారం

(3 వ పేజీ కొరవ)

విశ్వానం వ్రతివక్షాలను బలవరచే ముఖ్యుల కెవరికీలేదు. ఈ శక్తులస్నీకలిసి ఒక జాతీయ వ్రతిపక్ష వేదికను నెఁకొల్పితే, దానికి నాయకుఁడై, అయూబ్‌స్థానే తాము రావచ్చునని ఈ ముఖ్యుల ఆలోచన. ముఖ్యులలో మన మొగినవారు కారాగారంలోని భుట్టో, మాజీవైమానిక శాఖాధివతి అజ్గర్ హుసేన్, మాజీ బెంగాల్ గవర్నరు (తూర్పుపాకిసిమ బెంగాలేకదా!) జనరల్ అజామ్‌ఖాన్, మరొక మాజీ సేనాధివతి. వీనుంఖ్య మరికొంత పెరగవచ్చును.

నిజంగా వ్యఖలు అయూబ్‌రాజ్యాన్ని గూర్చి వీమనుకుంటున్నారు? ధరవరలను అదువులోకితెచ్చి, పారిశ్రామికరంగాదేశాన్ని కొంతవృద్ధికితెచ్చి, రాజకీయవేత్తలనే వ్యాపారులను అణచిపెట్టినాడు. ఇదంతా ప్రజలకు నచ్చింది.

కాని ఇండియాతో యుద్ధానికి వూనుకున్నాడు. బంగాళాన్ని తృప్తిపరచలేక పోయినాడు. ఈ రెండివలన అయూబ్ హయాంపై ప్రజలకు వినుగువల వచ్చింది. వూర్తిగా రాజకీయవాదులను అణిచేనరికి యువతరం వారిలో అసంతృప్తి పెరిగింది. రాజకీయాలను నవ్యంగా నడిపేవారికిసైతం అవకాశం లేకపోయింది. అంతేగాక ఒక దశాబ్దం తర్వాత మార్పుకావాలని అందరికీ అనిపించింది.

అల్లరులు, ప్రదర్శనలు, కాల్పులు జరిగినందువలన పాకిస్తాన్‌లో విశ్వవం వస్తున్నదని మనం భావించరాదు. వరిపాలనలో మనం పాల్గొంటున్నామనేభావం ప్రజలకు రాలేదు. ఇవ్వటి అశాంతికి అదీ ముఖ్యకారణం. బేసిక్ డెమోక్రసీ అనే పార్టీ పంచాయతీ విధానం ప్రజలను రాజ్యానికి నమీపంగా తేలేకపోయింది. ఆ విధానాన్ని ఉగ్గడించిన జయప్రకాశనారాయణగారికి సైతం అశాభంగం కలిగింది.

కార్మికుల మొదలు వత్రికా రచయితల వరకు వ్యతుత్వంలో పాల్గొనే విధానం కావలెను; వ్రభుత్వాన్ని దమర్థించడానికి, దానిని ఆక్షేపించడానికి అవకాశాలుండవలెను. ఇండియాతోనఖ్యంముఖ్యం. బంగాళానికి పాకిశోంద్యానికి లో నైన విన్నత వ్యవస్థాపనిక స్వపరిపాలనా విధానం వ్యత్యేకంగా వుండవలెను. ఇవన్నీ నవ్యంగావుంటే పాకిరాజ్యానికి స్థిరత్వం, వ్యఖంలో ఆదరణ లభ్యం కాగలవు.

, , ,

రాజకీకి 90 నిండినది. వ్యఖలను తృప్తిపరచే నాయకుడు గారీయన. కొత్త మార్గాన వ్రజలను నడిపించడానికై సాహసించే నాయకుడు. అందరినీ ఎవరు తృప్తి వరచలేరు. అందువలన ఇటువంటివారి అభిప్రాయాలు, చర్యలు వివాదగ్రస్తం కాకతప్పవు. నర్వోదయాన్ని స్వీకరించిన ఏన్మిట కర్మవీరి గొప్ప లిబరల్ నాయకుడై ఈయన ఖ్యాతినిపొందినాడు. ఎదురీతలో గెల్చిన మొనగాడు. వరిశ్రమలలో కార్మికులను వాటాదార్లుగా చేనుకోవలసిందని ఈయన ఇచ్చిన నందేశం ఎన్నదగినది. వ్రజాతికంగా అది అమోదయోగ్యం.

రాజకీయాలు పాడు, పాడు అంటారు. అవి పాడుగాకుండా ఈయన చేశాడు, తనకు శక్తి వున్నంతవరకు. ఆ తర్వాత ఈయన చేబట్టిన రాజకీయాలలో సైతం పాడుగాకుండానే వర్తిల్లినాడు. ఇది గొవ్వ విషయం.

ఈయన రాజకీయజీవనంలో స్వల్పంగా రాజకీయాలను పెంపుజేయ దలచినవారికి ఒకనంశేకం వున్నదని మా భావం.

, , ,

విద్యార్థులు ఇతరులవిధ దూకుడుగాక తమలోతాము చంపుకోడానికి వూనుకుని, పోలీసుల రక్షణ లేకఁటున్నారు! ఈ యువతరం చదువరుంతో ఏంచేయువశెనో ఎవరికీ తోచడంలేదు.

, , ,

నౌగ్దల్ బారీ ఉద్యమాన్ని కేవలం నిర్బంధ విధానంతోగాక రాజకీయంగా ఎదిరింతామని చవాణ్ అన్నాడు. అదే సరియైనమార్గం.

, , ,

నద్‌పాయ్ బిల్లు ఏమైనా బీహార్‌కి వ్యామాదంలేదు. రాష్ట్రాంగ వండితులు పిన్నలు, పెద్దలు తమ ప్రాపిణ్యాన్ని వెల్లడిచేస్తున్నారు.

వేట-వినోదం

(4 వ పేజీ కొరవ)

నున్నవి, పిట్టలనుకొట్టేవి! (అంతకన్నా పెద్దజీవాల్ని ఎవ్వడు కాల్చిఎరగడు.) "ఓన్ దిరుతవులికివి దాలవా"!! వేటుకు ఎగిరివడ్తుంది. దూస్కొనాతడాలా అంటూ అయినా చేరుకున్నాడు, అక్కడకు.

ఈకెలు, జరిసెలు, గండ్రగొడ్డళ్ళు-కొదవళ్ళు – కత్తులు, కత్తవకర్రలు – అవేంటి ఇవేంటి అందినవల్లా చేత బట్టుకు బయలుదేరారు ఈరులా శూరులా ఇక్కమార్కులా– వస్తు ప్రదర్శనశాలకు వనికి వచ్చే వరికల్లా.

పిల్లికి మెడలో గంటకట్టేఎలుక వీదీ! చెరువులో వున్నది. చెడ్డజంతువు దిరుతవులి. అందులో పట్టవగలు వల్లిక్‌గావుంది. ఎగిరి వీ నిముషమ్‌లో ఎవరిమీద అయినా వడొచ్చు. ఈరులు శూరులు అందరూ అరిమైలు దూరంలో నిలబడ్డారు. రైఫిల్ అయితే తెచ్చాడు తోటాలులేవు. అందువలనా, అందరిలా లొందరగా వరుగెత్త లేనని కొంచెం వెనకబడ్డాడు రైఫిల్ హన్త దూషణంగా వుంటుకొని, రైఫిల్ రెడ్డి. దాలాదూరంలోవుంది. చూపానదు. దావుకురానీయ్ పాడిచేస్తా కాల్చేస్తానంటూ తైకక్కలాడ్తున్నాడు మహాకాయుడు కాయనెట్ రెడ్డి. ఇంతదూరంవద్ది తుపాకి పేల్చకపోతేమీసాలనుతీసేయమంటారేమో నని భయం తుపాకి రెడ్డికి.

విదిలేదు! సాహనం సాయరా డింభకా అనుకుంటూ కొంచెందూరం బురదలోవెళ్ళి తన రవ్వలతోబాను పేల్చాడు. అలసి సొలసిన దియితమీద. ఊవిలో అది నడువలేదు. తన యావత్ శక్తిని వినియోగించి రెండుమూడు అంగలతో ముందుకువచ్చి సొమ్మసిల్లి పడిపోయింది. అదక్కడ లేవగానే ఇంత వ్రజా పాలోమంటూ అరమైలు వరుగెత్తారు. బురదలోవున్న తుపాకిరెడ్డి అందరిలా వెనక్కురాలేదు. ఒంటినాళం తుపాకి. అందులో తోటా పెట్టుకోవాలి. గబగబ వెనక్కు రెండడుగులువేసి, తూటా వది బురదలో కూరుకుపోయాడు. చేతిలోని తుపాకి అల్లంతదూరంలో వడిపోయింది. ఏలానయిశేనేం, ఇద్దరు, గుండెఁబ్బరం చేనుకుని లేవనెత్తి లాక్కెళ్ళారు. వర్ణంకా బురద నగంతారిన వంచెతో. బా!! ఇటువంటి క్రూరమృగాలతోకి వెళ్ళకూడదని నిశ్చయించుకుని ఎవుడు తూటాపోయాడో, యింటికి!

అవుడే కోర్టునుండి వచ్చిన సబ్‌జన్స్ పెద్దరుకు తెలిసింది ఈ గలభా. నాలుగు రైఫిళ్ళు, మంది మార్బలంతో అయన వచ్చాడు. ధైర్యంగా దావుకు వెళ్లాడు. రైఫిల్ మోత దిరుతవులి దివుబిద నుండి రానుకుపోయింది. గుండు అయినా దిరుతవులి శేవశేకపోయింది. డాం!డాం!! వచ్చాల్లుమార్చు వలికింది రైఫిల్. వచ్చాల్లవ గుండుకు దానికి కొంచెం ఇవవల్పి నట్టుంది; మళ్ళి తన నత్తువనంతా ఉవయోగింది, అంగలంగలమీదరాసాగిందివడ్డుకు.

దూకుతూ దూకుతూ పైకి లంఘించే దియితమదూచేనరికి ఇన్ స్పెక్టర్ గార్కి అందోళన కలిగింది. అయన అదరాబాదరా వెనక్కురావటంలో 4 తోటాలు తూటి బురదలో పడిపోయాయి. వెంటవచ్చిన కానస్టేబిల్సు ఆంశకముంచే తూరుకున్నారు. బ్రతికితే బలుసాకు తినవచ్చును.

ఈలోగా దియితవులి అలానే పొక్కుతూ పోలుతూ అవుడవుడూ ఆగుతూ ఏలాబో వడ్డుకు చేరుకుని, దబ్బి పో యిం ది-నవఁబాగానే.

అనలు నంగతి– పెన్న కు దక్షిణవు గట్టున నరసింహవురం అత్మకూరుల మధ్యన దిన్న తువ్వ అడవులున్నాయి. ఇది దక్షిణంగా పొదలకూడుమీదుగా గోనవల్లి నుండి పెందలకొన అడవుల్లో కలసి పోయాయి. దిబుతవులులు దండిగావుండే రోజుల్లో (17 పిళ్ళవాటి నంగతి) అవుడవుడు పెన్న ను దాటుకుని వంగం కొండల్లో చేర్తుండే వి. అలావచ్చిన ఈ దిరుత తరుణాయి వంగల్లుగ్యామాల దావునుండి యీ చెఱువు గర్భంలోకి వచ్చింది. అవై వు మెరక అయినందున ముందే సిట్టు ఎండిపోయి దూది గట్టి వడింది. దిరుత అంతవంకు బాగానే వచ్చింది. తుగాగ్రబుద్ధి కలిగిన ఐంతువైనా పీలానో బురదలో కూరుకుపోయింది. నడువలేక అంగలంగలుగా శక్తి వంతా వినియోగింది ముందుకుగెంతటం, విశ్రాంతి తీసుకొని మళ్ళీ గెంతటం చేస్తుండింది. అలా తిండితిప్పలు సిట్టుంప్పలు లేకుండా ఎన్నిరోజులు అవస్థవడిందో కాన వూపిరితో కర్ణవడింది వవ్వే బి ప్రజకు. కాన వూపిరితోనున్న దిరుతను వేటాడేదానికి ఈ కలకలం అంతాను.

తరువాత రక్త-తోటాలు కార్చిందానికి కాకపోయినా గవర్నమెంటు తోటాలు పోగొట్టిన దానికి సబ్‌యిన్స్‌పెక్టర్‌గార్కి మాయమూలకు బదిలీ– జీతం పెచ్చు చేయటం నిలిపేశారు.

నవ్వేంచేస్తున్నావంటారేమో అనాడు నేను ఊళ్ళోలేను ఓన్! వుంటేవా!!!

మర్చిపోయా – నేనూ – రైఫిల్ రెడ్డి – కాయినెట్ రెడ్డి తుపాకిరెడ్డి నేరవరిశోధకుడు అందరం కలిసి దిరుతవులి చుట్టూ తుపాకులుపెట్టి ఫోటో తీయించుకున్నాం హీరోంపోజులతో!

——

పంచాంగం

పుష్యమాసము

1968 డిశంబరు 20 తేది మొదలు 1969 జనవరి 18 తేది వరకు పుష్య మానము.

వృష్ట్యర్ఘ్యరిష్టం

ఇందు చలి, మంచు అధికము. వ్రదేశ భేదేన సూక్ష్మ శిలాపాతవృష్టి, స్థూలావికవృష్టి, ధాన్యాదులు సలకడ. ధవధాన్య నమృద్ధి. మాసాంతమున అన్నిటికి ధర లధికము.

మూలకార్తె

15-12-68 తేది రాత్రి 7-27 గం. మొదలు 28-12-68 తేది రాత్రి 8-07 గంటంవరకు మూలకార్తె వుండును.

డిశంబరు తిథులు

21	శని	విదియ	రా. 7-19 గం. వ
22	ఆది	తదియ	సా. 5-14 గం. వ
23	సోమ	చవితి	మ. 3-18 గం. వ
24	మంగళ	వంచమి	మ. 1-54 గం. వ
25	బుధ	షష్టి	మ. 12-55 గం. వ
26	గురు	సవ్తమి	మ. 12-26 గం. వ
27	శుక్ర	అష్టమి	మ. 12-26 గం. వ

డిశంబరు తే 30 ది

నైఋంత వికారతి.

—నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి.

——

నెల్లూరు వార్తలు
విలేకరుడు

పెనుబర్తి కేసులో తీవ్రమైన శిక్షలు
ఇద్దరికి జీవిత ఖైదు: పది మందికి ఐదేసేండ్ల శిక్ష

నెల్లూరు తాలూకా పెనుబర్తిలో 3-7-68 తేది రైతులు, హరిజనుల మధ్య రైటింగుజరిగి; రేబరుపార్టీకి చెందిన వెదనవర్తి చంద్రశేఖరరెడ్డి, తమ్మలేటి నరనయ్య ఉరఫ్ వందయ్యలు మరణించిన సందర్భంలో, రైతుపార్టీకి చెందిన 33 మంది మీద మోపబడిన ఆరోపణలను జిల్లా సెషన్సుజడ్జి శ్రీ రామచంద్రరాజుగారు విచారించి; ఇద్దరికిజీవితఖైదు, పదిమందికి ఐదేసి సంవత్సరాలచొప్పున శిక్షలువిధిస్తూ, మిగిలిన 21 మందిమీద నేరారోపణలను తోసివేస్తూ 17 తేది తీర్పుచెప్పారు.

తీర్పుచెప్పినరోజు కోర్టుఆవరణం వందలాది ప్రజలతో కలకలంగా వుండినది. విచారణ జరిగినరోజుల్లోకూడా కోర్టుహాలు ప్రేక్షకులతో నిండిపోయేది; ఒకరోజు కమ్యూనిస్టులలోని ఇరువర్గీయులు కాస్త ఘర్షణపడడం, పోలీసు జోక్యంకల్గించుకోవడంకూడా జరిగింది. గ్రామకక్షల పర్యవసానంగా జరిగిన రైటింగే అయినా; వ్యక్తిగతమైన స్పర్ధలుగాక, కేవలం రైతు-కూలి వర్గసంఘర్షణగా సంభవించింది. లేబర్‌పక్షంగా అతివాద కమ్యూనిస్టులు ప్రవేశించగా, గ్రామంలోని రైతాంగమంతా - కులమతవర్గాలకు అతీతంగా- ఐక్యమైపోయింది. ఇరువర్గాలమధ్య ద్వేషాగ్ని రాజుకుంటూ రాజుకుంటూ ఆరోజు భగ్గున మండింది. ఈమధ్య ఇంత సంచలనాన్ని కల్గించిన కేసులేదు.

జీవితఖైదు విధించబడిన ఇరువురు: దాకలి నంపత్ ఉరఫ్ పేట నంపత్, గాలి వెంకురెడ్డి.

5 ఏళ్ల శిక్షలు విధించబడినవారు: తలమంచి రామచంద్రారెడ్డి, తలమంచి రామకృష్ణారెడ్డి, అవుల పెద్దపుల్లయ్య, వాయుజు వెంకటశేషారెడ్డి, అత్తివరపు వెంకురెడ్డి, వల్లంరెడ్డి వీరారెడ్డి, దాకలి చెల్లయ్య, గాలి రామమూర్తి ఉరఫ్ రామరెడ్డి గొల్ల మునెయ్య, అవుల చినపుల్లయ్య.

పెనుబర్తి కేసులో ప్రాసిక్యూషన్ తరంగా వ. ప్రా. శ్రీ కొండా రామచంద్రారెడ్డి; ముద్దయిల పక్షంగా శ్రీయుతులు రేబాల దశరథరామరెడ్డి, టి. రామమూర్తి, ఎమ్. వి. కృష్ణారెడ్డి, ఎమ్. మోహనరామరెడ్డిగారలు వాదించారు.

సర్కార్ ఎక్స్‌ప్రెస్ చోరీకి సంవత్సరం శిక్ష!

18-3-68 తేది అర్ధరాత్రి సమయంలో నాయుడుపేట- గూడూరుమధ్య, నెలబల్లి స్టేషన్‌వద్ద మద్రాసునుండి కాకినాడకు పోతుండిన సర్కార్‌ఎక్స్‌ప్రెస్‌లో ఇరువురు ప్రవేశించి కత్తి చూపి బొల్లా శివసామ్రాజ్యమ్మ అను గుంటూరుస్త్రీ మెడలోని మంగళసూత్రంవున్న బంగారు గొలుసు, గుడ్డలు గిడ్డలు వగైరాలు దొంగలించి పారిపోయిన సంఘటన పాఠకులకు జ్ఞాపకం వుండివుంటుంది. ఆ కేసును నెల్లూరు అసిస్టెంటు సెషన్సు జడ్జిగారు విచారించి షణ్ముగం అనేవాడికి ఒక సంవత్సరం శిక్షవిధిస్తూ, ఆర్. చిన్నయ్య అనే అతన్ని వదిలేశారు.

ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటరుగా శ్రీ పి. వెంకటరత్నం; ముద్దయిలపక్షంగా ప్రభుత్వ నియమిత న్యాయవాదులు బి. వెంకటరత్నం, కె. ఆదిశేషయ్యగారలు వాదించారు.

ఎన్నిక స్పర్థలతో హత్య-శిక్షలు

ఆత్మకూరు తాలూకా కచ్చేరి దేవరాయపల్లె పీర్లదావిడివద్ద 26-6-68 తేది ఇరువర్గాల ముస్లింలు కొట్టుకున్నారు. షేక్ గౌస్‌సాహెబు అనే అతను మరణించాడు. ఈ సందర్భంలో 8 మందిమీద మోపబడిన నేరాలను అడిషనల్ సెషన్సుజడ్జి శ్రీ ఎం. వి. ఆర్. శాస్త్రిగారు విచారించి; షేక్ సుల్తాన్‌సాహెబ్ అనే ఆయనకు 3 సంవత్సరాలు, షేక్ దస్తగిరి సాహెబ్ అనే ఆయనకు 25 రూపాయల జరిమానా, చెల్లించకుంటే రెండువారాల శిక్షవిధిస్తూ; మరో ఐదుమంది రూ 200 లకు స్వంత పూచీ, ఒక సంవత్సరం సత్ప్రవర్తనకు మరొకరిపూచీ ఇవ్వవలసినట్లు తీర్పుచెప్పారు. ఎనిమిదవ ముద్దాయి షేక్ సుల్తాన్‌సాహెబును మాత్రం నిర్దోషిగా విడుదల చేశారు. ఇందులో ముద్దయిలు స్వతంత్రపార్టీ వర్గానికి, ఎదటివారు కాంగ్రెస్‌వర్గానికి చెందినవారట. ఈఘర్షణకు 1967ఎన్నికల స్పర్ధలు మూలకారణమట.

ఈకేసులో ప్రాసిక్యూషన్‌కు అ. వ. ప్రా. శ్రీ సి. రామకృష్ణ; ముద్దయిల పక్షంగా శ్రీ ఎం. సుందరరామరెడ్డి, శ్రీ ఎన్. రంగస్వామిగారలు వాదించారు.

విద్యుచ్ఛక్తి సమ్మె

వేతనాల విషయంలో థర్మల్‌స్టేషన్ సిబ్బంది 16 నుండి నిరాహారదీక్ష ప్రారంభించింది. కోర్కెలు నెరవేరేవరకు ప్రశాంతంగా పుద్యమం కొనసాగిస్తారట.

ప్రమాదాలు

మన కలెక్టరు శంకరన్‌గారు రాజస్థాన్‌కుపోయి తిరిగివస్తుండగా నెల్లూరుకు చేరేముందు మద్రాసులో ఎక్కడో ప్రమాదం సంభవించి, ముఖానికి స్వల్పగాయాలు తగిలినట్లున్నాయి. పాపం అట్లనే 18 తేది మంత్రుల మేళాకు హాజరయ్యారు!

కోవూరుతాలూకా పార్లపల్లి సర్‌పంచ్, సహృదయుడైన మిత్రుడు శ్రీ వేణుగోపాలరెడ్డి 9 తేది హైదరాబాదుకు కారులో పోతూ, సూర్యాపేట సమీపంలో చిన్న ప్రమాదానికి గురియైనాడు. కుడి బొబ్బ ఎముకేదో విరిగిందట; మద్రాసులో చికిత్సపొందుతున్నాడు.

వర్షం

17, 18, 19 తేదులలో ఈదరగాలితో మొత్తం 68.2 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. అంటే షుమారు 2¾ అంగుళాలు పడిందన్నమాట. వెన్ను తీసే మొలగొలుకును నష్టపరచడానికి, 18 తేది నెల్లూరులో మంత్రులకార్యక్రమాలను రభసపట్టించడానికి వచ్చినట్లుంది! మెట్టతాలూకాలకు మాత్రం పుపయోగకరమేకాని దర్శి, పొదిలి, కనిగిరిలలో కురిసినట్టులేదు.

కస్తూరిదేవి విద్యాలయం-ముఖ్యమంత్రి సందర్శనం

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, విద్యామంత్రి శ్రీ పి. వి. నరసింహారావుగారలను శ్రీ కస్తూరిదేవి విద్యాలయకమిటీ వారు పిలిచి 19 తేది పుదయం అల్పాహారవిందుచేశారు. గాంధేయ పునాదులు, జాతీయ సాంప్రదాయము, పుష్కలమైన భవనవసతి కలిగిన ఈ స్కూలుకు జూనియర్ కాలేజిని మంజూరుచేయవలసిందిగా అధ్యక్షుడు శ్రీ తిక్కవరపు రామరెడ్డి, కార్యదర్శిని శుభప్రదమ్మగారలు విజ్ఞప్తి చేశారు. లక్ష రూపాయలు ఇవ్వమని బేరం పెట్టారు ముఖ్యమంత్రిగారు.

జిల్లాలో 7 బాలుర కళాశాలలు, ఒక్క స్త్రీల కళాశాలవుంది. బాలికలకు మరొకటైనా ఇవ్వడం న్యాయంకాదా?

సెంట్ జోసెఫ్‌వాళ్లుకూడా జూనియర్ కాలేజికి విరాళం సమర్పించుకున్నారట.

ట్రాక్టర్ల సమావేశం

ట్రాక్టరు ఓనర్ల సమావేశం 23 తేది ఉ. 10 గంటలకు ఫండ్ ఆఫీసు హాలులో జరుగుతుందని, మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు పాల్గొంటారని, ట్రాక్టరు కలిగిన ప్రతిరైతూ రావలసిందిగా శ్రీ దొడ్ల లక్ష్మీనరసారెడ్డిగారు పిలుస్తున్నారు.

నిరోధ్‌లు

కుటుంబనియంత్రణ కార్యక్రమాల విస్తృతంలో మన ప్రభుత్వమే సబ్సిడీ భరించి, చీప్‌గా 5 పైసలకే కనపడ్డ ప్రతి అంగడిలోనూ హెచ్చుగా అమ్మకానికి విడుదలచేసిన 'నిరోధ్'లు (రెంగికరబ్బరు తొడుగులు) మొన్న అక్టోబరునుండి యీ నవంబరు ఆఖరుదాకా 1200 గ్రోసులు అనగా 1 లక్ష 72 వేలా 8 వందల నిరోధ్‌లు అమ్మకమైనట్లు జిల్లా డిస్ట్రిబ్యూటరు నేషనల్ ట్రేడింగ్ కార్పొరేషన్‌వారినుండి తెలుస్తున్నది. కుటుంబనియంత్రణగాకంటే వనిపిల్లలు తమాషాకు బుడ్డలుగా వూదుకునేదానికి ఎక్కువగా వుపయోగపడుతున్నట్లున్నాయి!

సిమెంటు మోసం

సిమెంటు పుష్కలంగా దొరుకుతున్న రోజులివి. అడిగి, బ్రతిమలాడి ఇస్తున్న రోజులు. అటువంటి ఈ రోజుల్లోకూడా బస్తాల్లోని సిమెంటు తీసేసి అమ్మే మోసగాళ్లు వున్నారంటే ఆశ్చర్యం కలుగుతుంది. రెండేరెండు బస్తాలు తెస్తే, రెండూ వెలితిగా వుండినవి. మొన్నీమధ్య ఈ విమర్శకుడికే ఆ అనుభవం కలిగింది. మెదటితడవ, పేర్లుగీర్లు ఎందుకులెండి! ఇంకొకసారి జరిగితే, వీధిలోవేసి పరువుతీసుకుందాం!

థర్మల్ స్టేషన్ ఇంజనీరుకు హార్దికమైన వీడ్కోలు



నెల్లూరు థర్మల్‌స్టేషన్ డివిజనల్ ఇంజనీరు శ్రీ జి. సూర్యారావుగారు కొత్తగూడెం సూపర్‌పవర్ స్టేషన్ డిప్యూటీ ఇ. ఎం. ఇ. గా బదిలీకాబడిన సందర్భంలో, థర్మల్‌స్టేషన్ సిబ్బంది అల్పాహార విందులతో హార్దికమైన వీడ్కోలిచ్చింది. శ్రీ సూర్యారావు జపాన్‌లోని హిటాచీ కంపెనీలో (నెల్లూరు థర్మల్ స్టేషన్ నిర్మాణం చేసిన కంపెని) రెండేళ్ళు ప్రత్యేక శిక్షణకై ప్రభుత్వంచే పంపబడి, తిరిగివచ్చిన తర్వాత అసిస్టెంటు ఇంజనీరుగా థర్మల్‌స్టేషన్ నిర్మాణంలో పాల్గొని, ఇక్కడే డివిజనల్ ఇంజనీరుగా ప్రమోషన్‌పొందినవారు. గత మూడు నేలవులలో నెల్లూరుకు విద్యుచ్ఛక్తి కొరతలేకుండా, థర్మల్‌స్టేషన్ అవిచ్ఛిన్నంగా పనిచేయుటకొ అత్యంత శ్రమశ్రద్ధలు తీసుకున్నవారు శ్రీ సూర్యారావు. పై అధికార్ల అభిమానానికి, క్రింది వుద్యోగుల ప్రేమగౌరవాలకు పాత్రులైనవారు. వారు థర్మల్‌స్టేషన్ వీడిపోతుంటే అచ్చట పనిచేసే ఇంజనీర్లు తదితర సిబ్బంది ఒక ఆత్మీయునికి దూరమవుతున్నట్లు బాధపడ్డారు. నూరు నూటయాభైమంది అధికారమిత్రులు స్టేషన్‌కు వచ్చి వారిని రైలు ఎక్కించి పోయారు. తనతోటి వుద్యోగుల ప్రేమాభిమానాలను ఇంతగా చూరగొన్న శ్రీ సూర్యారావును అభినందిస్తున్నాము.

వీడ్కోలు సందర్భంలో థర్మల్ స్టేషన్ సిబ్బందితో శ్రీ సూర్యారావు (మాలాలంకృతులు) వు; వారి వుద్యోగ బాధ్యతలనుకూడా అదనంగా స్వీకరించిన మెకానికల్ డి. ఇ. శ్రీ ఎన్. చిత్తరంజన్ దానును పై చిత్రంలో చూడవచ్చు.

——

నెల్లూరు బజారు

మొలగొలుకులు 8క్వింటా(పుట్టి)		635-00
జి. బి. ఇ. 24	,,	520-00
నల్లలు	,,	730-00
రాగులు	,,	700-00
పచ్చపెసలు	,,	60-00
మినుములు	,,	60-00

——

కనిగిరి డిస్ట్రిక్టు మునసబు కోర్టులో

E. P. No. 16 of 1968. O. S. No. 111 of 1966.

అమరా సుబ్బరాయుడు .... —వాది.

మారెళ్ళ కల్యాణరావు .... —ప్రతివాది.

ప్రతివాది తాలూకు ఈ క్రింద నమోదయిన స్థిరాస్తిం 14-2-69 తేదిన యీ కోర్టువారివల్ల యేలము జరిగించబడును. కావలసినవారు వచ్చి పాటలు పెట్టుకోవచ్చును. పాటమొత్తం అప్పుడే కట్టవలయును.

కనిగిరి తాలూకా - మారెళ్ళ గ్రామములో:-

వ. నె.	పాతపట్టా నెంబరు	పాతసర్వే నెంబరు	పాత విస్తీర్ణం	కొత్తపట్టా నెంబరు	కొత్తసర్వే నెంబరు	కొత్త విస్తీర్ణం
(1)	107	224	య 6—73 ట్లు	61	224/1	య 6—73 ట్లు
(2)	107	224/2	య 1—67 ట్లు	261	224/2	య 1—67 ట్లు
(3)	107	222	య 3—40 ట్లు	60	205/2	య 3—43 ట్లు
(4)	107	223	కుంట య 1—12 ట్లు			య 1—12 ట్లు
(5)	107	221	య 5—12 ట్లు	109	205/1	య 5—34 ట్లు
(6)	107	205	య 9—37 ట్లు	109	205	య 9—37 ట్లు
		—కుల్లు:-	య 27—41ట్లు			య27—66 ట్లు

1 to 6 అయిటములు మెట్ట - 6-వ అయిటముకు నిరుపారుదలయ్యే చెరువునీటి హక్కున్నూ, కాలువలు, గట్టు వగైరాలున్నూ 1 to 6 అయిటములలో ప్రతివాది తాలూకు నమిష్టిన ½ భాగం య 6—91 సెంట్లు. సర్కారుపాట రూ. 600/- లు.

—పి. సుధాకరరావు - వాది వకీలు - కనిగిరి.

నేషనల్ సీడ్ కార్పొరేషన్‌వారి

హైబ్రిడ్ విత్తనములు

ఐ. ఆర్. 8-68; జొన్న (CSH-1)

మరియు నేషనల్ సీడ్ కార్పొరేషన్‌వారి హైబ్రిడ్ విత్తనములన్నియు దొరకును.

రసాయనికపు ఎరువులు- తెగుళ్ళ మందులు లభ్యమగును.

రైతు డిపో

బారకాసు (ఫోన్: 556) నెల్లూరు.

విజయవంతమైన విద్యార్థి కాంగ్రెస్ మహా సభలు

"మీరైనా అప్పుడప్పుడూ వూళ్ళకెళ్ళి సేవాపారిశుద్ధ్య కార్యక్రమాల్లో పాల్గొంటే అప్పుడైనా నాయకులమనుకునే మాకు బుద్ధివస్తుంది!"

-విద్యార్థులకు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి సలహా

కమ్యూనిస్టులురాజ్యం చేస్తున్న కేరళలో, డి. ఎం. కె. వాళ్ళు వరిపాలిస్తున్న మద్రాసులో వరిస్థితి ఎట్లున్నదో వీమోతెలియదుకాని- అక్కడ వీరైనా వొకవూరికి మంత్రులొచ్చినప్పుడు మాత్రమే అస్తానిక పార్టీలవారు నలుగు అరువుతున్నారోలేదో చెప్పలేముకాని; ఆంధ్రలోమాత్రం వున్న వరిస్థితియిది-ముఖ్యమంత్రులు, మంత్రులు వచ్చినవుడుమాత్రమే యిక్కడ మనవాళ్ళు నలుగు అట్టహాసంగా అరుగువుతుంటారు. మిగతానమయాల్లో అడ్డగుల్లేకుండా యీగలతోలుకుంటూ వడివుంటాయి. ఇది మన సంప్రదాయ మైపోయింది. ఏహంకార వ్యవహారవ్యాప్తంగాకూడా పార్టీలకూ, వ్యక్తుల యంత్రాంగాలకూ మధ్యవున్న తెరలతతంగం ఇట్టాంటెల్లారుతున్నదనే చెప్పవల్సివున్నది.

నెల్లూరుకు సంబంధించినంతవరకూ శ్రీ అనంతనీవరెడ్డి, చంద్రశేఖరరెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా వుండినప్పుడుకూడా యీ సంప్రదాయమే కొనసాగుతుండగా, యివ్వుడు మేనకూరు గోపాలకృష్ణారెడ్డి, జి. సి. కొండయ్యగార్ల హయాంలో యిది వొక్క దెబ్బన మారిపోతుందని అనుకోలేముగదా.

మొన్న ఐదవారం అంధ్ర-మైసూరు ముఖ్యమంత్రులు, మరో ముగ్గురు నలుగురు సీనియర్ మంత్రులు 'దొడ్డ నుబ్బారెడ్డి ప్రభుత్వ అన్నపత్రి నూతన భవనాల' ప్రారంభోత్సవానికి నెల్లూరు వచ్చినవుడు వొట్టి జిల్లా కాంగ్రెస్ అనేగాకుండా, 'జిల్లా విద్యార్థి కాంగ్రెస్‌నలుగు' అనేపేరుతోకూడా పౌరులోల్లో వేడుక యేర్పాటుచేశారు. మళ్ళీ ఎన్నాళ్ళకో, ఎన్నేళ్ళకో 'విద్యార్థికాంగ్రెస్' అనేది యీ నెల్లూరు గడ్డమీద వినబడ్డదనీ, నిలబడ్డదనీ కొందరు సంతృప్తి చెందారు.

ఈకానికి కమ్యూనిస్టులకు విద్యార్థి పెద్ద శేషన్లు, కొత్తగా జనసంమీయులకు విద్యార్థి పరిషత్తులు వెలిసివుండగా, స్థానిక కాంగ్రెస్ నాయకులెవరికీ 'విద్యార్థి కాంగ్రెస్' నిర్మిద్దామనే తలంవు రాకపోవడం, యిన్నాళ్ళకు మళ్ళీ మేనకూరు గోపాలకృష్ణారెడ్డి, కొండయ్యగార్ల హయాంలో యీ రెండూరెండు "ఎక్స్ట్రీమ్" ధోరణులు నేడు దేశంలో వ్యక్తమవుతున్నాయనీ, ఈ రెండుకూడా నరిఅయినవికావనీ విద్యామంత్రిగారు అంటుండినారు. ఇంతలోనే ముఖ్యమంత్రాదులు నభాస్థలికి వ్యవేశించారు. నరసింహారావుగారు తన వువన్యాసాన్ని ముగించారు.

కాగా కాలాతీతమైందనే విషయాన్ని గుర్తించారేమో జి. సి. కొండయ్యగారు తన స్వాగత వచనాల్ని ముక్తనరిగానే ముగించారు.

అనంతరం జిల్లాకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ మేనకూరు గోపాలకృష్ణారెడ్డి స్వాగతోవన్యానమిస్తూ నెల్లూరులో కొత్తగా ప్రారంభమైన విద్యార్థి కాంగ్రెస్‌కు ముఖ్యమంత్రిగారి ఆశీర్వాదాలను కోరారు. జిల్లా నమస్యలనుగూర్చి విన్నవిస్తూ ధాన్యపు లెవీ పెడదను తగ్గించమనీ, విద్యుత్ విస్తరణ వథకాల్లో నెల్లూరుజిల్లా దాలవెనుక బడివున్నది గనుక ప్రత్యేక ప్రాధాన్యమివ్వవల్సిందిగా అభ్యర్థించారు.

తర్వాత ముఖ్యమంత్రి వ్యసంగం మొదలైంది. ముఖ్యమంత్రి నగం తెలుగు నగం ఇంగ్లీషు, మధ్యమధ్య సుదీర్ఘ ఇంగ్లీషు వాక్యాల ముక్తాయింపులతో, హావభావ వ్యక్తకరణలనహితంగా మొక్తానికి విద్యార్థి జనరంజకంగానే మాట్లాడారు. వైళ్ళ అలన్యపురాకపోకలవల్ల కమరాక అలన్యం జరిగిందనీ, అయినా యింతమంది వేచి వుండడంతో ఫస్ట్‌పెన్షు 'పేవన్స్ పెన్షు'లో అందర్నీ ప్యానుచేశాను పొమ్మన్నాడు.

నేడు దేశంలో అన్నివర్గాల్లో ఇదమిద్ధమని చెప్పలేని అనంతృప్తి (Unidentified discontent) పేరుకుపోయిందనీ, స్టూడెంట్స్‌లోనూ అది బాగా బహిరంగమవుతున్నదనీ అన్నారు. ఈ ధోరణిమాని కాస్త నిర్మాణాత్మకంగా ఆలోచిస్తే నగం గొడవలు తీరుతాయని పేర్కొన్నారు. తను నల్గొండలో గెలిచాగానే పాదయాత్ర చేశాననీ, తద్వారా అనేకమంది సామాన్య వర్గవ్యజలతో తనకుకల్గిన సాన్నిహిత్యం వల్ల తనలో ఏదో కొత్తశక్తి వచ్చినట్లు భావిస్తున్నానని అన్నాడు.

విద్యార్థులుకూడా తమ తీరిక వేళల్లో చిన్నచిన్న జట్లుగా వూళ్ళకువెళ్ళి సేవాకార్యక్రమాల్ని, పారిశుద్ధ్య వథకాల్ని చేవట్టే ఎంతో సార్థకంగా వుంటుందనీ అన్నారు. విద్యార్థులు అట్టాంటివేవైనా చేస్తేనే తమబోటి నాయకులనే వాళ్ళకు బుద్ధొస్తుందన్నారు. అది చేసినతవంలో కనీసం వదోవంతైనా యిట్టాంటి వువన్యాసాలవల్ల జరగదనీ అన్నారు. ఆంధ్రరాష్ట్రంలో, మిగతారాష్ట్రాల్లోలాంటే విద్యార్థులు కాస్త గుట్టుగా వుంటున్నందుకు తన సంతోషాన్ని ప్రకటించి కూర్చున్నారు.

మధ్యలో మైసూరు ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్‌గారు వచ్చారు. మన ముఖ్యమంత్రి 'మాలో' అంటూ ఎగిరి గంతేసి స్వాగతం చెప్పారు. జి. సి. కొండయ్యగారు నభకు వారిని వరిచయం చేస్తూ వొకవ్యక్తు వున్నారనీ విద్యార్థి నాయకుడూ, ఇవ్వుడు యువ ముఖ్యమంత్రి అన్నారు.

శ్రీ పాటిల్ మాట్లాడుతూ నాయకత్వ లక్షణాలు తనలో అస్సే వీమిలేకపోయినా, విద్యార్థిగా బాగా పెంచివాళ్ళే అయినా, తమదేశానికి త్యాగంచేసింది వీమిలేకపోయినా; నంస్థపట్ల, ప్రజలపట్ల లాయల్టీ (భక్తి) మాత్రం దండిగా వున్నవాడినసీ; ఇప్పుడు మనలో లాయల్టీలోపం వొక నమస్యగా వరిణమించిందనీ, విద్యార్థులు దాన్ని నరిగా వరిష్కరించుకోవాలనీ సెలవిచ్చాడు. తర్వాత వి. ఆర్. కాలేజి విద్యార్థినంఘాధ్యక్షులు శ్రీ మాలకొండయ్య తన వువన్యాసాన్ని చదివారు. మరో విద్యార్థి శ్రీ రాధాకృష్ణారెడ్డి వందన నమర్పణ చేశారు.

అనంతరం విద్యార్థి ప్రతినిధులందరికీ కమ్మారిదేవి విద్యాలయంలో భోజనాలు వుండినాయి. సాయంత్రం వ్యతినిధుల నభలు, చర్చలు; అనంతరం శ్రీకాకుళం విద్యార్థుల నాటిక ప్రదర్శనకూడావుండినది.

పౌరసన్మానం

(మొదటిపేజీ కొరవ)

గారికి నమర్పించికూర్చున్నారు. చందనవు కొయ్యతోచేసిన పినుగబొమ్మ, దానికి వెండినగిషీలు, దానిమీద అంబారీ మాదిరిగా యీ స్వాగతవత్ర పేటిక వుంచబడి చిరి వొరకి బహూకరించబడినాయి. అనలు వత్రాల్లో వనలేకపోయినా యీ పినుగబొమ్మలు రెండూ 700 రూపాయలైనాయట. మున్సిపల్ సెక్రెటరీ శ్రీ జయరాం పాఠశాల నివేదికేదో చదివారు.

అనంతరం వీరేంద్రపాటిల్‌గారు మాట్లాడుతూ – నెల్లూరులో ఇంతమంది దాతలు ఇన్ని తూరి దానధర్మాలుచేసి వివిధ భవనాలు, నంస్థలు కట్టించారని తెల్సి కాను వ్యక్తిగతంగా ఆశ్చర్యవడ్డున్నానన్నారు. తనకూ అంధ్రవ్రదేశ్‌కు వున్న బాంధవ్యాన్నిగూర్చి చెప్తూ– ఒకప్పుడు హైద్రాబాదు రాష్ట్రంలో చేరిన గుల్బర్గా వానినసీ; తన విద్యార్థి జీవితమూ, రాజకీయ జీవితమూ హైద్రాబాదులోనే ప్రారంభమైందని చెప్తూ – ఇంటర్మీడియట్ నుండి లా డిగ్రీవాకా వున్మానియాలోనే చదివానసీ, తర్వాత హైద్రాబాదు పి. సి. సి. సెక్రెటరీగా రాజకీయాల్లో వ్యవేశించడం జరిగిందనీ అన్నారు.

నన్మానవత్రంలో మధ్యలో యిరికించబడిన నదీజలాల వివాదంగూర్చి వీమీ కమిట్‌గాకుండా దాటవేసి పట్టణనమస్యల్ని గూర్చి వ్రస్తావిస్తూ – నెల్లూరుకుకూడా 'మాటర్‌ప్లాన్' వొకటి వేసుకుని దూరదృష్టితో వట్టణప్రగతికృషికి తోడ్పడమని నలహాయిచ్చారు.

తర్వాత ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి న్వర్గీయ వీమగు సుందరరామరెడ్డి ధాదూదిత్యాన్ని అవిష్కరణచేసి వ్యనంగంచేస్తూ అంతర్యాష్ట్ర నంబంధాలు, మైనారిటీవర్గాల వట్ల రాష్ట్ర వ్రభుత్వాల వైఖరి వగైరా విషయాలనుగూర్చి తన అభిప్రాయాలను పేర్కొన్నాడు.

వీనుగ సుందరరామరెడ్డిగారితో తనకుండిన వరిచయంగూర్చి చెప్తూ తన రాజకీయజీవితం వొకవిధంగా వారి గురుత్వంలోనే మొదలెట్టిందన్నారు. గుంటూజిల్లా వైద్యశాలలో వారు దాదావు 20 ఏళ్ళకు వైగానే వనిచేసినందువల్ల వారితో వన్ని హిత మేర్వడిందంటూ వారి వట్టుదలమ గూర్చి శ్లాఘించారు. అయన తమ్ముడు వట్టాభిరామరెడ్డి మంచివాడు, మెత్రనివాడు అన్నారు.

స్వాగతవత్రంలో చేర్మెన్‌గారు తనను ఏమీ కోరలేదనీ, బహుశా కోరినా రాదేమోనని వారికి తెల్సేమోనని అన్నారు. నెల్లూరు మున్సిపాల్టీ అన్నప్పుడల్లా న్వర్గీయ ఎ సి. శ్లాఘకమొస్తుందాడని, వెంకటరెడ్డి వరిపాలనలోకూడా కొన్ని మంచికార్యాలు జరగాలనీ కోరారు.

వైస్‌చేర్మెన్ శ్రీ హైదర్ వందన నమర్పణంతో వభ ముగిసింది.

హైదరాబాదులేఖ

(2 వ పేజీ కొరవ)

కాంగ్రెస్ నభ్యులుగా ఎన్నికచేస్తారని తెలుస్తున్నది. శ్రీ మాణిక్యరావు డాక్టర్ చెన్నారెడ్డికి విశ్వాసపాత్రుడైన అనుచరుడు. అంతేకాక, కాండూరులో కాగా వలుకుబడికల వ్యాపారస్తుడు. త్వరలో ముఖ్యమైన పారిశ్రామికవేత్తకూడా కాగల వ్యక్తి. హైదరాబాదు జిల్లాలో డాక్టర్ చెన్నారెడ్డికి చాలా వలుకుబడివుందికాబట్టి యీ స్థానానికి నియోజకవర్గాన్ని వ్యక్తినే నిర్ణయించమని ముఖ్యమంత్రి ఆయన్ను కోరారనీ, ఆయన మాణిక్యరావు అభ్యర్థిత్వాన్ని నమర్థించారనీ తెలుస్తున్నది.

నెల్లూరు వీధుల వైభోగం!



నెల్లూరు మునిసిపల్ వీధుల్లో రోడ్లనుచూస్తే ఎవరైనా తిట్టుకుండా పోవడానికి వీలు లేదు. గతుకులు, గుంటలేకాదు; మనిషి కాలుపెట్టినా మోకాలిలోతుకు దిగబడిపోతుంది, ఇక బండ్లు లారీల సంగతి చెప్పాల్నా? 9 వేది వుదయం సాయిబాబా గుడివీధిలో వెనుక చక్రాలు పూర్తిగా దిగబడిపోయి, బయటవడలేక అల్లాడుతున్న లారీని (ఎ. పి. టి. 6127) చూడండి! నిత్యం జరిగే అనంత్యాక సంఘటనల్లో ఇది ఒకటిమాత్రమే. వ్యజల ఆరోగ్యం విషయం పోనివ్వండి, వురపాలక సంఘానికి వరువుతక్కువ వరిస్థితికాదా ఇది?

For

Abhirami

(Silk Saries)

6 Yards in Arakku Colour Border

*

RAYAVARAPU SANKARIAH & SONS,

(Cloth Merchants)

TRUNK ROAD — NELLORE.

(Tel: 138)

Edited Printed and Published by N, Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore, (A. P.)